
ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక



4 అణాలు

30-5-'5

విషయానుక్రమణిక

30 మే 1951

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా
రు. 12-0-0
విడిప్రతిక
4 అణాలు

ప్రతి బుధవారము
ప్రకటింపబడును
Founder: K. NAGESWARA RAO

సంపుటము 43
సంచిక 37
30-5-51

ఖర సంవత్సర వైశాఖ బహుళ దశమి బుధవారము

"రావు"

★ పత్రికా స్వాతంత్ర్యం ★ ★

రాజ్యాంగ సవరణ ప్రయత్నాలు దేశమంతటా వ్యాఖ్యానాలను రేపటంలో చాలా కారణాలు కలిసివచ్చాయి. ఏ కాంగ్రెసు ప్రభుత్వమైతే ఇప్పుడు రాజ్యాంగాన్ని సవరణ చేయయత్నిస్తున్నదో ఆ కాంగ్రెసు ప్రభుత్వం కిందనే ఈ రాజ్యాంగం తయారయింది. కాంగ్రెసు ప్రభుత్వం తయారుచేసిన కొన్ని చట్టాలు న్యాయశాఖ వారి చేత రాజ్యాంగ రీత్యా లోపభూయిష్ఠంగా నిర్ణయించబడ్డాయి. "కాంగ్రెసుప్రభుత్వం తాను తయారు చేసే చట్టాలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉండేలాగు చూడడానికి బదులు, ఆ చట్టాలకు రాజ్యాంగం అనుగుణంగా ఉండాలని చూస్తున్నది," అని విమర్శ బయలుదేరడానికి అవకాశం కలిగింది. ఈ విమర్శకు ఆధారం రాజ్యాంగంలోని 19 (2) క్లాజుకు ప్రతిపాదించబడిన సవరణతో అదివరకు అమలులోఉన్న పత్రికా శాసనాలన్నిటినీ సక్రమం చేయడానికి ప్రభుత్వం యత్నించడమే.

రెండో ఆరోపణ, ఈ సవరణద్వారా కాంగ్రెసుప్రభుత్వం రాబోయే ఎన్నికలలో తమకు లాభం చేకూర్చుకో యత్నిస్తున్నదని. ఎన్నికల అనంతరందాకా ఈ సవరణలు ఆగవా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ ఆరోపణకూ ఆధారం లేకపోలేదు. పత్రికాస్వాతంత్ర్యాన్ని అరికట్టడానికిగల అవసర కారణాలను భారత ప్రధాని వివరించలేదు. పైగా ఆయన పత్రికలపై ప్రతిఆరోపణలు చేస్తూ, గుత్తదార్ల చేతిలో ఉన్న పత్రికలకు స్వాతంత్ర్యం ఎక్కడిదని విమర్శించారు.

కొంచెం ఆలోచిస్తే ఈ విమర్శ ప్రభుత్వంపైకే వస్తుంది. ఏమంటే ఒక కూటానికి సంబంధించిన పత్రికలు రెండో కూటపు పత్రికలను అరికట్టలేవు. ఒక గుత్తిదారు తనకింది పత్రికలను శాసించగలడేమో గాని, తాను దాచే సత్యాన్ని బయటపెట్టినందుకు మరొక కూటానికి చెందిన పత్రికలను దండించలేడు. పైపెచ్చు, దేశంలో స్వతంత్ర పత్రికలు—తమకు తెలిసినవరకు నిజాన్ని బయటపెట్టేవి — లేకపోలేదు. గుత్తదార్ల పత్రికలు ప్రజలను మభ్యపెట్టినట్లయితే ఈ స్వతంత్ర పత్రికలు ప్రజల ఆదరణ సంపాదించగలవు. ప్రజాస్వామికం పత్రికా స్వాతంత్ర్యంపై ఆధారపడి ఉన్నదనుకొనడానికి గల కారణాలుకూడా ఇవే.

పోతే, ఏపత్రికలకూటమూ, గుత్తదారూ చేయలేని పని ప్రభుత్వం చెయ్యగలదు. ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం యత్నిస్తున్నట్టు, ప్రభుత్వం పత్రికల స్వాతంత్ర్యాన్ని రాజ్యాంగచట్టం సవరణద్వారా పరిమితం చేసినట్టయితే, ఇక దేశంలో స్వతంత్రపత్రిక అనేది ఉండే అవకాశం లేదు. ప్రభుత్వం పత్రికా స్వాతంత్ర్యాన్ని గుత్తదార్లకన్న పరిపూర్ణంగా నిర్మూలించడమే కాక, శాసనాలద్వారా తనకు ప్రతికూలంగా ఉండే పత్రికలను దండించగలదు. పత్రికల స్వాతంత్ర్యాన్ని తీవ్రంగా పరిమితంచేసే రాజ్యాంగ సవరణను సమర్థించడానికి "ఎలాగూ పత్రికాస్వాతంత్ర్యం తక్కువగా ఉన్నద"న్న సాకు చెప్పడం సమంజసం కాదు. ఈ వాదం ఎవరినీ మెప్పించలేదు.

అఖిల భారత పత్రికా సంపాదకులు ఈ రాజ్యాంగ సవరణను తమ శక్తికొద్దీ ప్రతిఘటించుతున్నారు. కాని వారి ప్రయత్నాలు ఇంకా ఫలించలేదు. పార్లమెంటులోని కాంగ్రెసు సభ్యులలోనే చాలా మందికి ఈ రాజ్యాంగ సవరణలు ఇష్టం లేనట్టు కనిపిస్తున్నది. సవరణలపై వోటు చేసేటప్పుడు యథేచ్ఛగా వోటు చేసేటందుకు అనుమతినిమ్మని చాలా మంది

సభ్యులు కోరారు. వారికా అనుమతి లభించని పక్షాన ఈ సవరణలు దేశం యొక్క మంచి కోరిగాక, అచ్చగా కాంగ్రెసుపక్షం లాభం కోరి మాత్రమే చేస్తున్నట్టు దేశం భావించే అవకాశం ఉంది. అందుచేతనైనా పార్లమెంటులోని కాంగ్రెసుసభ్యులకు యథేచ్ఛగా వోటు చేసే అనుమతి లభించవచ్చును.

సవరణ ప్రతిపాదన ఈ విధంగా ఉన్నది. దేశక్షేమమూ, విదేశాలతో స్నేహ సంబంధాలూ, భద్రతా, నీతీ రక్షించే శాసనాలు చేయడానికి గాని, ఇందు నిమిత్తమై లోగడ చేసిన శాసనాలకు గాని వాక్స్వతంత్ర్యం అడ్డుతగలరాదు. శాసనధిక్కారమూ, మానసష్టమూ, నేరప్రేరణా గురించి చేసే శాసనాలకు వాక్స్వతంత్ర్యం అవాంతరం కారాదు.

ఈ సవరణలో పత్రికా స్వాతంత్ర్యం ఇప్పుడున్న దానికన్నా హెచ్చుగా పరిమితమవుతున్నది. దీనికి పత్రికలు సమ్మతించక పోవడం కాంగ్రెసుపైనగాని, కాంగ్రెసు నాయకులపైనగాని విశ్వాసం లేకపోవడం వల్లనే ననుకోరాదు. ఎందుచేతనంటే ఈ సవరణ జరుగుతున్నది శాసనాలలో కాదు. రాజ్యాంగంలో. ఒక పత్రిక చెప్పినట్టు రాజ్యాంగానికీ చట్టాలకూ గల వ్యత్యాసాన్ని మరువరాదు. చట్టాల మంచి చెడ్డలకు కొలబద్ద రాజ్యాంగం. కాంగ్రెసు ప్రభుత్వం తాను చేసే చట్టాలను దుర్వినియోగపరచనని పార్లమెంటుకు హామీ ఇవ్వవచ్చును. కాని రాజ్యాంగంలోని సవరణలను దుర్వినియోగపరచమన్న హామీ ఇవ్వడానికి ఏ పార్టీకీ అధికారం లేదు. పార్టీలు మారినా రాజ్యాంగం అమలులో ఉంటుంది. ఏ రాజ్యాంగ సూత్రం అయినా పత్రికాస్వాతంత్ర్యాన్ని గాని, మరొక ప్రాథమిక హక్కును గాని చాలావరకు అణచే ధోరణిలో ఉండి, ప్రభుత్వంలో ఉండే పార్టీ దుర్వినియోగ పరచే అవకాశాలున్నప్పుడు దానిని ఖండించవలసిందే. రాజ్యాంగంలోని 19(2) సూత్రం సవరణ పొందినతరవాత ఎంత దుష్టంగా ఉంటుందనేది నిర్ణయించా

(48-వ పేజీచూడండి)

కాంగ్రెస్ డెమోక్రటిక్ స్టంట్

★

సరికొత్త పార్టీని స్థాపించాలని
కాంగ్రెసుకు ప్రతిపక్షం కావాలని
ఏమిటో మహా పోడిచెయ్యాలని
నిశ్చయించా రాచార్య కృపాలని.

ఆంధ్రాలో వీలైనంత వేగిరంగా
'స్వ' రాజ్యస్థాపనే తమ ఆశయంగా
ప్రకటించారు ఎంతో ఉదారంగా
రైతు జనబాంధవ ఆచార్య రంగా.

కాంగ్రెస్‌కు పటుత్వమే మాత్రం పోలేదని
పి. డి. టాండన్ పిడివాదం చేస్తున్నారు కాని,
ఆయన గారధ్యక్షులై నప్పటినుండి
కాయకల్ప చికిత్స జరుగుతోంది లెండి.

కాంగ్రెస్‌లో ఇలా చీలికలు బయలుదేర్టం
నిజంగా అందరూ హర్షించదగ్గ సింప్టం.
మురా లెక్కువౌతున్నాయీ అంటే
డెమోక్రసీ గట్టిగా ఉందన్న మాటే.

రాజకీయ పక్షాల సంఖ్యని బట్టి
డెమోక్రసీ వర్ధిల్లుతుంది కాబట్టి
దేశానికి ఐకమత్యం ప్రమాదకరం,
అది కేవలం టోటాలిటేరియనిజం.

ప్రకాశంగారి ప్రజా పక్షం
అక్షరాలా ప్రజల పక్షం.
దానికున్న ఒక్క తార్కాణం-దాని పేరే.
ఇక మీకు సందేహమేల వేరే?

రామ రాజ్యానికి నేరుగా టిక్కెట్లు
ఇస్తామని అంతా అడుగుతున్నారు వోట్లు.
మరి ఇంతమంది నలరూప ధారుల్లో
ప్రజా దమయంతి ఎవర్ని వరించాలో?

— సవ్యసాచి —

డైరీ

సోమవారం, మే 21 :

—గుంటూరులో ఏర్పాటైన నూతన ఆంధ్రమహాసభా భవనానికి ప్రారంభోత్సవం జరిగింది.

—చేనేత సత్యాగ్రహ సందర్భంలో 16 మంది పురుషులను, 26 మంది స్త్రీలను మద్రాసు పోలీసులు అరెస్టు చేశారు.

—ప్రివెంటివ్ డిటెన్షన్‌లో ఉన్నవారు వచ్చే ఎన్నికలలో వోటుచేసే అధికారం కలిగిఉండాలని పార్లమెంటు నిర్ణయించింది.

—కొరియా పశ్చిమరంగంలో బ్రిటిష్, అమెరికన్ బలాలు సేవూల్‌కు పశ్చిమోత్తరాన 7 మైళ్ళు పురోగమించాయి.

—బరోడా మహారాజును బర్తరఫ్ చెయ్యడం గురించి భారతప్రభుత్వాన్ని రిపబ్లిక్ అధ్యక్షుడు సమర్థించినట్లు తెలిసింది.

—ఏప్రిల్ నెలలో 13,828½ బేళ్ళ నూలు మద్రాసురాష్ట్రానికి అందిందనీ, అందులో 12,279½ బేళ్లు చేనేతమగ్గాలకు కేటాయించబడిందనీ మద్రాసుప్రభుత్వం ప్రకటించింది.

—230 లక్షలు ఖర్చుచేసి రక్షణకార్యాలయం నిర్మించడానికి భారతప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలిసింది.

—మద్రాసు, బీహారు, రాజస్థాన్ అన్నార్తులకొరకై 20 వేల మణుగుల బియ్యం పంపుతున్నట్టు భారతప్రధానికి కాశ్మీరు ప్రధాని తెలిపాడు.

—ఢిల్లీ పరసరగ్రామాలపై మిడతలు దాడిచేసి కూరగాయలకూ, చెరుకుపంటకూ నష్టం కలిగించాయి.

—ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గంవారు, ప్రదేశ కాంగ్రెసు సంఘ సభ్యత్వాలకు 39 మంది పంపిన రాజీనామాలలో 28 ని ఆమోదించారు...ఆంధ్రప్రదేశ కాంగ్రెసు నియమావళి రచనకు ఉపసంఘం నియమించబడింది

—అనకాపల్లిలో విశాఖజిల్లా ప్రజాపార్టీ సమావేశం జరిగి వివిధ తాలూకాలకు సమావేశ కర్తలు నియమించబడ్డారు.

—రాజ్యాంగంలోని పత్రికా స్వాతంత్ర్య సూత్రాన్ని సవరణచేయడం అనవసరమూ, అవాంఛనీయమూ అని అఖిల భారత పత్రికా సంపాదకుల స్థాయీ సంఘం తీర్మానించింది.

—కమ్యూనిస్టు దేశాలకు యుద్ధసామగ్రి సప్లయిచేసే దేశాలకు ఆర్థికసహాయం చెయ్యరాదని అమెరికా ఉభయ శాసనసభలు నిర్ణయించాయి.

—మధ్యప్రాచ్య రక్షణలో కెనడా పాల్గొనదని తెలుపబడింది.

—జర్మనీని నిస్సైనికం చెయ్యడం గురించి అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు చర్చించటం విషయమై డిప్యూటీ మంత్రులకు సమాధానం కుదరింది.

—10 లక్షల టిటో సైన్యంలో మాజీ నాజీలూ, అమెరికనులూ అధికారులుగా ఉన్నారని కోమిన్ఫాం పత్రిక ఆరోపించింది.

—నూనెపరిశ్రమ తగాదా విషయంలో అమెరికా సలహాఇవ్వడం ఆంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకోవడంగా భావిస్తూ పర్షియాప్రభుత్వం ప్రకటనచేసింది.

—హాంకాంగు ప్రధాన న్యాయమూర్తి హాంకాంగులో నిలిపిఉంచిన 40 విమానాలు కమ్యూనిస్టు చైనాకు చెందుతాయని తీర్పు చెప్పాడు.

—కొరియా యుద్ధం విషయంలో జనరల్ మకార్థర్ ప్రభుత్వంతో ఏకీభవించలేదని సెనేట్ సంఘాల విచారణలో జనరల్ బ్రాడ్లీ చెప్పాడు.

మంగళవారం, మే 22 :

—మద్రాసు జిల్లాకు తిరిగి ఎన్నికలు జరపాలని ఆంధ్రకాంగ్రెసు పంచాయతీదార్లు రాష్ట్రసంఘాన్ని కోరుతూ తీర్మానించారు.

—చేనేత సత్యాగ్రహులు 110 మంది అరెస్టయినారు. వారిలో 32 మంది స్త్రీలు.

—పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సమావేశం జరిగితే అయే ఖర్చుకింద ఫ్రెంచి శాసనసభ 48 కోట్ల ఫ్రాంకులు ఆమోదించింది.

—ఎన్నికల అనంతరం మాత్రమే హైద్రాబాద్‌లో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడుతుందని పార్లమెంటులో గోపాలస్వామి అయ్యంగారు చెప్పారు.

—ఇండియా ప్రభుత్వం గత 5 మాసాలలో 11 దేశాలనుంచి 35,93,400 టన్నుల ఆహారధాన్యాలు కొన్నట్టు కేంద్ర ఆహార మంత్రి పార్లమెంటులో తెలిపాడు.

—ఐక్యరాజ్య బలాలు కొరియాలో 38 వ అక్షాంశరేఖకు 4 మైళ్ళలోకి వచ్చాయి.

—పశ్చిమ జర్మనీనుండి కమ్యూనిస్టు దేశాలకు సరుకు రవాణా కారాదని అమెరికా నిషేధించింది.

—ఇండియాకు మరి 4 లక్షల టన్నుల ఆహారధాన్యాలు (జొన్నలు) పంపడానికి చైనా సమ్మతించినట్లు ప్రకటించబడింది.

బుధవారం, మే 23 :

—వివిధప్రాంతాల చేనేత సత్యాగ్రహులు 113 మంది అరెస్టు అయినారు.

—పత్రికా స్వాతంత్ర్యానికి చెందిన 19 (2) రాజ్యాంగసూత్రం సవరణపై భారతప్రధానికీ, అ. భా. పత్రికా సంపాదకుల మహాసభకు అధ్యక్షుడైన లాలా దేశబంధుగుప్తాకూ మధ్య నడిచిన ఉత్తరప్రత్యుత్తరాల ప్రకటన జరిగింది.

గురువారం, మే 24 :

—167 మంది చేనేత సత్యాగ్రహులు అరెస్టు చేయబడ్డారు.

—ఉప్పు తూకంప్రకారం అమ్మాలని మద్రాసుప్రభుత్వం ఉత్తరువు చేసింది.

—2,72,800 కోట్ల ఫ్రాంకుల ఖర్చుతో కూడిన ఫ్రెంచిబడ్జెటు ఆమోదించబడింది.

—తూర్పు నేపాలులోని ఇలాం జిల్లాలో అరాజకం విజృంభించినట్లు వార్తలు వచ్చాయి.

—ఢిల్లీలోని బ్రిటిషు హైకమిషనరు భారత విదేశాంగశాఖ కార్యదర్శిని కలుసుకొని, పర్షియా బ్రిటనుల నూనె తగాదాలలో మధ్యవర్తిత్వం చెయ్యమని ఇండియాను కోరాడు.

—30 వేల టన్నుల బియ్యం ఇండియాకు అందజేస్తామని వీట్నాం అధికారులు ప్రకటించారు.

—రష్యన్ దురాక్రమణ నిరోధించడానికిగాను విదేశాలకు ధనసహాయం కింద 850 కోట్ల డాలర్లు మంజూరుచేయమని అమెరికా అధ్యక్షుడు కాంగ్రెస్‌ను కోరాడు.

—ఐక్యరాజ్యబలాలు తిరిగి ఉత్తర కొరియా ప్రవేశించాయి.

—మద్రాసు హైకోర్టుకు ముగ్గురు క్రొత్త న్యాయమూర్తులు నియమించబడ్డారు.

—ఆంగ్లో - ఇరానియన్ కంపెనీ విషయమై బ్రిటన్ పర్షియాలమధ్య జోక్యం కలిగించుకోమని ఇండియా తెలియజెప్పింది.

—పర్షియా ప్రభుత్వం, ఆంగ్లో ఇరానియన్ సంస్థ తన వ్యవహారాలు ముగించుకొనటానికి ఆరురోజులు గడువిచ్చింది.

—మద్రాసు ప్రభుత్వంవారు మెట్ట, మాగాణీ భూముల శిస్తులపై ధారాళంగా రిమిషన్లు మంజూరు చేశారు.

శుక్రవారం, మే 25 :

—మధ్యప్రాచ్యంలోని బ్రిటిషు బలాలకు అండగా 116 వ పారాషూట్ బ్రిగేడును పంపుతున్నట్లు బ్రిటిషు రక్షణశాఖ ప్రకటించింది.

—115 మంది చేనేత సత్యాగ్రహులు అరెస్టు చేయబడ్డారు.

—బొంబాయి మద్యనిషేధచట్టం సక్రమమయినదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

—జపాను సంధి ఒడంబడిక తయారుచేయటంలో చైనా పాల్గొని తీరాలని చైనాప్రధాని రష్యారాయబారికి తెలిపాడు.

—త్రిపక్ష సంప్రతింపుల ఫలితం తేలేదాకా కార్మిక సంబంధాల బిల్లులను నిలిపి ఉంచాలని ప్లానింగ్ కమిషన్ భారత ప్రభుత్వానికి సలహా ఇచ్చింది.

—పెసిఫిక్ దీవులలో అణ్వాస్త్రాల పరీక్ష విజయవంతంగా జరిగిందని అమెరికా ప్రకటించింది.

—ఇండియా పాకిస్తానుల మధ్య పరిష్కారం కాకుండా దిగబడిఉన్న ఆర్థిక వ్యవహారాలు మాట్లాడడానికి ఉభయ ఆర్థిక మంత్రులు ఢిల్లీలో సమావేశమైనారు.

—ఆంగ్లో ఇరానియన్ సంస్థను జాతీయం చేసినా అది ప్రత్యేక సంస్థగా ఉండి ప్రపంచరాజ్యాలకు నూనె సప్లయి చేస్తుందని పర్షియా ప్రధాని తెలిపాడు.

—వివిధ పక్షాల ప్రతినిధులతో నేపాలు రాజు సంకీర్ణప్రభుత్వం ఏర్పాటు చేయడమే కర్తవ్యమని నేపాలు జాతీయకాంగ్రెసు అధ్యక్షుడు రెజ్మీ సూచించాడు.

—చైనాపై ఆంక్షపెడుతూ ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాన్ని రష్యా ప్రతినిధి తమ ప్రభుత్వానికి అందజేయ నిరాకరించాడు.

శనివారం, మే 26 :

—123 మంది చేనేత సత్యాగ్రహులు అరెస్టు చేయబడ్డారు.

—ఐక్యరాజ్య బలాలను కొరియాలోని కమ్యూనిస్టు బలాలు ఆకస్మికంగా ప్రతిఘటించాయి.

—ఢిల్లీ, మద్రాసు, బొంబాయి, కలకత్తాల మధ్య రాత్రి విమాన సర్వీసు నడపడానికి లోగడ హిమాలయన్ ఏర్వేస్‌కు ఇవ్వబడిన తాత్కాలిక లైసెన్సు రద్దుచేయబడి జూను 1 నుండి దక్కన్ ఏర్వేస్‌కు ఇవ్వబడేలాగు నిర్ణయించబడింది.

—నేపాలులోని రెండవ నగరమైన బీర్గంజిలో కార్మికుల ప్రదర్శనాలపై ప్రతికూలురు రాళ్లు రువ్వగా అల్లరులు జరిగి 3 గ్గురు చనిపోయారు; 70 మంది గాయపడ్డారు.

—పర్షియాలో ఏర్పడిన నూనె తగాదా పరిష్కరించమని ఆంగ్లో ఇరానియన్ నూనె సంస్థా, బ్రిటిషు ప్రభుత్వముకూడా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని కోరుతూ దరఖాస్తులు పెట్టుకొన్నాయి.

—పన్నెండు ఏళ్లుగా అ. భా. కాంగ్రెసుసంఘ శాశ్వత కార్యదర్శి పదవి నిర్వహిస్తున్న సాదిక్ ఆలీ తన కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చాడు.

—బర్మా ఇండియాకు ఇంకా 48,15,00,000 రూపాయలు బాకీ ఉన్నదనీ, 1942 నుంచి వడ్డీకూడా చెల్లించలేదనీ భారత పార్లమెంటులో ఆర్థిక మంత్రి తెలిపాడు.

ఆదివారం, 27 :

—స్వతంత్ర భారత నౌకాశాఖకు తొలిగా భారతాధ్యక్షుని పతాకం ఇవ్వబడింది.

—మద్రాసు వివిధప్రాంతాలలో 179 మంది చేనేత సత్యాగ్రహులు అరెస్టయినారు.

—పార్లమెంటు ప్రదేశసభ ఎన్నికలకై మద్రాసు రాష్ట్రాన్ని నియోజక వర్గాలుగా విభజించుతూ అధ్యక్షుడు చేసిన ఉత్తరువు వివరాలు ప్రకటన అయినాయి. ఈ స్థానాలలో మద్రాసు నగరానికి 2, అందులో ఒకటి షెడ్యూల్డు జాతులది. ఆంధ్రజిల్లాలకు 29 స్థానాలు. అందులో షెడ్యూల్డు జాతులకు 4, షెడ్యూల్డు తరగతులకు 1.

—దక్షిణకొరియా సైన్యాలు యాంగ్యాంగు పరిసరాలలో ప్రవేశించాయి.

—చైనా టిబెట్‌లమధ్య ఒప్పందం కుదిరినట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది; లాసా ప్రభుత్వాన్ని చైనా గుర్తిస్తుంది.

★

సీరియల్ నవల

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

అలెగ్జాండర్ డ్యూమా

3 A

ఫ్రాంజ్ తిరిగి హోటల్‌కి వెడుతూ నూతన వ్యక్తు లిద్దరిని గురించీ ఆలోచించడం మొదలు పెట్టాడు. అకస్మాత్తుగా తటస్థపడిన ఆ యిద్దరిలోనూ ఒకడు అతనికి అపరిచితుడు. మరొకడు మాత్రం బొత్తిగాఅపరిచితుడు కాడు. నీడలో అతని ముఖాన్ని గుర్తుపట్ట లేకపోయినప్పటికీ, అతనికంఠస్వరం మాత్రం సుపరిచితమే. ఆ కంఠాన్ని ఒక్కసారే విన్నాడు. అయినప్పటికీ అతనితో అనుభవం మరువరానిదయింది. కొంత వ్యంగ్యధోరణిలోనూ, కొంత కఠినంగానూ మాట్లాడిన అతని కంఠస్వరాన్ని ఫ్రాంజ్ ఎన్నడూ మరిచిపోలేడు. మాంట్ క్రిస్టో ద్వీపంలో మొదటిసారి ఆ గంభీరకంఠధ్వని వినపడింది. రెండవ సారి కలోసియమ్ వద్ద వినపడింది. దీనివల్లనే కలోసియమ్ గంభీర దృశ్యాన్ని ఫ్రాంజ్ చూసి ఆనందించ లేకపోయాడు. ఆలోచించినకొద్దీ ఆ వ్యక్తి మరెవరో కారనీ, సింద్‌బాద్ అనే వింత పేరు పెట్టుకున్న వ్యక్తేననీ ఫ్రాంజ్ అభిప్రాయం ధృవపడుతోంది.

ఎంత విదల్చుకున్నా ఫ్రాంజ్‌ని ఈ ఆలోచనలు విడిచిపెట్టలేదు. ఎంత యత్నించినా ఆరాత్రి నిద్రపట్టలేదు. రాత్రంతా కలవరంగా ఉంది. చివరికి తెల్లవారుజామున అతనికి నిద్రపట్టింది. ఉదయం లేచేసరికి ఆలస్యమయింది. ఫ్రెంచి జాతీయుల కనుగుణంగా ఆల్బర్ట్ ముందుగా లేచి సాయంకాలం కాలక్షేపంకోసం ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. అర్జెంటినో నాటకప్రదర్శనాలయానికి వెళ్లడానికి ఏర్పాటు చేశాడు. ఫ్రాంజ్ లేఖలు వ్రాసుకుంటూ గడిపాడు. ఆల్బర్ట్ ఆరోజంతా ఒగ్గిలో తిరుగుతూ గడిపాడు.

మరునాడే రోమ్ ఉత్సవాలు ప్రారంభమౌతాయి. అందువల్ల అప్పుడే వేవి చూడాలో, ఎక్కడెక్కడకు వెళ్లాలో ఆల్బర్ట్ ఆలోచించాడు. సాయంకాలం నాటకప్రదర్శనానికి వెళ్లడానికి గాను అతనికి అలంకరించుకోడానికి గంటసేపు పట్టింది. మరునాటి ఉత్సవాలపైనే మనస్సులగ్నమై ఉన్నందువల్ల నాటకం గురించి అంతగా శ్రద్ధేమంది పట్టించుకోలేదు. నటీనటులువచ్చారు; వెళ్లారు; కాని ఎవరూ వారి యోగ్యతల్ని గురించి అంతగా యోచించలేదు. మొదటి అంకం ముగిసింది. ఆల్బర్ట్ చుట్టూ ప్రేక్షకుల్ని చూశాడు. అంతవరకూ ఖాళీగా ఉన్న ఒక బాక్స్ తలుపు తెరుచుకుంది. ఒక స్త్రీ ప్రవేశించింది. ఆల్బర్ట్‌కి ఆమెతో పారిస్‌లో పరిచయం ఉంది. కాని ఆమె పారిస్‌లోనే ఉందనుకున్నాడు. ఫ్రాంజ్ వంకతిరిగి చూశాడు. ఫ్రాంజ్ కూడా ఆమెను చూడగానే ఉలిక్కిపడ్డం గమనించాడు. ఆల్బర్ట్ ఇలా అన్నాడు: "ఆమెను నువ్వెరుగుదువా ?"

"అవును. ఆమెనిగురించి నీఉద్దేశమేమిటి ?"

"చాల అద్భుతంగా ఉంది. చూడు ఆమెచాయ ! ఆమె శిరోజాలు ఎంత అందంగా ఉన్నాయో! ఆమె ఎవరు? ఫ్రెంచి దేశస్థురాలా ?"

"కాదు. వెనిస్‌నగరవాసి."

"ఆమెపేరు ?"

"కౌంటెస్ జి—"

"ఓ ! ఆమెపేరు విన్నాను అన్నాడు" ఆల్బర్ట్. "ఆమె సౌందర్యం ఎంత విశేషమైనదో, తెలివి, హాస్యధోరణి అంత విశేషమైన వంటారు. విల్‌ఫర్ట్ ఇంటివిందులో ఆవిడతో నాకు పరిచయం కావలసిందే, కాని."

"నేను పరిచయం చెయ్యనా ?"

"నిజంగా ? నన్ను ఆవిడ బాక్స్‌కి తీసుకెళ్లి ఎరుకపరిచేటంత పరిచయం ఆమెతో నీకుందా ?"

"ఆమెతో చనువుగా మాట్లాడే అదృష్టం నాకు నాలుగైదుసార్లు లభించింది. అయినా అది చాలు, ఆమెతో చనువుగా మాట్లాడానికి. అది నీకు తెలుసునా ?"

సరిగ్గా ఈ సమయంలోనే ఆమె ఫ్రాంజ్ వంక చూసింది. గౌరవపురస్సరంగా ఆమెకు అక్కడనుంచే అభివాదం చేశాడు. "అరె ! ఆవిడతో నీకు చాలా పరిచయం ఉన్నట్లుందే!" అన్నాడు ఆల్బర్ట్.

ఆల్బర్ట్ లేచి నిలబడ్డాడు. జేబులో దువ్వెన తీసి దువ్వుకున్నాడు. సిద్ధంగా ఉన్నట్లు ఫ్రాంజ్ వంక తిరిగి సూచించాడు. ఫ్రాంజ్ ప్రశ్నార్థకంగా కౌంటెస్ వంక చూశాడు. ఆమెముఖంలో చిరునవ్వు విరిసింది. వెంటనే ఫ్రాంజ్ అల్బర్ట్‌ను వెంటబెట్టుకుని బయలుదేరాడు. కౌంటెస్ కూర్చున్న బాక్స్‌వద్దకు వెళ్లి ఫ్రాంజ్ తలుపు తట్టాడు. వెంటనే తలుపు తెరుచుకుంది. ఇటాలియన్ల ఆచారంప్రకారం, కౌంటెస్ ప్రక్కను కూర్చున్న యువకుడు లేచి వచ్చినవారికి స్థానమిచ్చాడు. మరొకరు వస్తే వీరూ అలాగే లేచి వెళ్లిపోవడం ఆచారనియమం.

అద్భుత ప్రజ్ఞా విశేషాలుకల యువకునిగా ఆల్బర్ట్‌ని ఫ్రాంజ్ ఆమెకు పరిచయపరిచాడు. ఆమె వినయంతో ఆల్బర్ట్‌ని సత్కరించి ప్రక్కకుర్చీలో కూర్చోమని సూచించింది. ఫ్రాంజ్ ఆమె వెనుక కూర్చున్నాడు. ఆల్బర్ట్ త్వరలోనే ఆమెతో పారిస్ ఉన్నత వంశీకుల సమాజాన్ని గురించిన ప్రసంగంలో మునిగిపోయాడు. ఫ్రాంజ్ మిగతా ప్రేక్షకుల్ని చూస్తున్నాడు. దూరంలో ఎదురుగా మరొక బాక్స్‌లో అతనికి అద్భుత సౌందర్యరాశి అయిన ఒక యువతి కనపడింది. ఆమె గ్రీక్ జాతీయుల దుస్తులు ధరించింది. ఆమెవెనుక చీకటిలో ఒక పురుషుడు కూర్చుని ఉన్నాడు. అతనెవరో ఫ్రాంజ్ గుర్తుపట్టలేక పోయాడు. ఆమెమాత్రం ఆల్బేనియా దేశానికి చెందినదని అతను ఊహించాడు. ఉండబట్టలేక ఫ్రాంజ్ ఆమెను కౌంటెస్‌కు చూపి, ఎవరని ప్రశ్నించాడు.

సీతారామ్

"ఆమె ఈ ఉత్సవాలకోసం వచ్చిందని మాత్రమే నాకు తెలుసును" అని కౌంటెస్ జవాబిచ్చింది. "ఈ నాటకప్రదర్శనాలయంలో మొదటిరోజున కూడా ఆమె నక్కడే చూశాను. ఆరోజు మొదలు ఆమె ఏనాడూ ఇక్కడికి రావడం మానలేదు. తరుచు ఆ వెనక నున్న పురుషునితో కలిసి వస్తుంది. అప్పుడప్పుడు ఒక పరిచారకుని వెంటబెట్టుకుని ఒంటరిగా వస్తుంది."

"ఆమె అందాన్ని చూశారా ?"

"అద్భుతంగా ఉంది. దేవతాస్త్రీలంటే సరిగ్గా ఇలాగే ఉంటారనుకుంటూ ఉంటాను."

కౌంటెస్ ఫ్రాంజ్ చిరునవ్వులు నవ్వుకున్నారు. తరవాత మళ్ళీ ఆమె ఆల్బర్ట్‌తో ప్రసంగానికి ఉపక్రమించింది. ఫ్రాంజ్ తిరిగి ప్రేక్షకులను పరిశీలించ నారంభించాడు. ఇంతలోనే తెర లేచింది. రెండవ అంకం ప్రారంభమయింది. ఫ్రాంజ్ నాటకొన్ని శ్రద్ధగా చూశాడు. కొంతసేపైనతరవాత అతను తిరిగి ప్రేక్షకులవంక దృష్టి సారించాడు. హఠాత్తుగా అతని దృష్టి ఎదురుగా నున్న బాక్సువద్ద ఆగిపోయింది. ఆల్బేనియన్ యువతి ప్రక్క పురుషుడు నీడలోనుంచి ముందుకు జరిగాడు. ఈ మారతని ముఖం స్పష్టంగా కనపడుతోంది. మాంట్ క్రిస్టో ద్వీపంలో తన కాతిథ్యమిచ్చిన వ్యక్తిని అక్కడ చూసి ఫ్రాంజ్ నిశ్చేష్టుడైనాడు. ఈ వ్యక్తినే కలోసియమ్‌వద్ద చూసినట్లు ఫ్రాంజ్‌కి ఇప్పుడు ధృవపడింది. తన కాతిథ్యమిచ్చిన ఆ వింతవ్యక్తి రోమ్‌లో ఉన్నాడన్నమాట ! ఫ్రాంజ్ వంక చూసి కౌంటెస్ ఆశ్చర్యపడింది. తరవాత ఆమె ఫకాలుక నవ్వింది. ఏమిజరిగిందని ప్రశ్నించింది. ఆమె నవ్వుని లక్ష్యపెట్టకుండా, ఫ్రాంజ్ ఇలా అన్నాడు. "ఇప్పుడే ఆ ఆల్బేనియన్ సుందరినిగురించి మిమ్మల్ని అడిగాను. ఆమె భర్తని గురించి మీకేమైనా తెలిస్తే చెప్పండి."

"నాకు తెలియదు. అయితే ఒకటిమాత్రం చెప్పగలను. ఇప్పుడే గోరీ తవ్వి పైకి తీసిన మనిషిమాదిరిగా ఉన్నాడు. పాలిపోయిన ఆ ముఖాన్ని చూస్తే బతికివచ్చిన శవం అనుకుంటారు కాని మామూలుమనిషి అనుకోరు. అబ్బ ! ఎంత పాలిపోయింది ఆ ముఖం !"

"అతనిముఖం ఎప్పుడూ అలాగే ఉంటుంది."

"అయితే అతన్ని మీకు తెలుసునా ?" అంది కౌంటెస్. "అతనిసంగతేమిటో చెప్పండయితే. దెయ్యమనుకోవాలా ? అతను చచ్చి మళ్ళీ వచ్చాడనుకోవాలా ?"

"నే నతన్ని ఇదివరలో చూశా ననుకొంటాను. అతను నన్ను కూడా గుర్తుపట్టగలడనుకుంటాను."

కౌంటెస్ భుజా లెగరవేసింది. "అవును. అంతే పాపం. ఆమనిషిని ఒకసారి చూసినవాళ్ళెవరూ ఈజన్మలో మరిచిపోలేరు."

కౌంటెస్ అతనివంక మరోకమారు చూసింది. ఫ్రాంజ్ అడిగాడు. "అతన్ని గురించి మీ ఉద్దేశ మేమిటి ?"

"లార్డ్ బైరన్ మళ్ళీ బతికివచ్చినట్లున్నాడు." అంది. ఫ్రాంజ్ చిరునవ్వు నవ్వాడు. చచ్చిపోయినవాళ్లు బతికివస్తారని విశ్వసించాలంటే ఈ వ్యక్తిని వొక్కమారు చూస్తే చాలు ననుకొన్నాడు ఫ్రాంజ్.

"అత నెవరో, ఏమిటో ఇప్పుడు కనిపెట్టాలి" అంటూ ఫ్రాంజ్ లేచాడు.

"వొద్దు వొద్దు" అంది కౌంటెస్. "మీరు నావెంట ఉండాలి. నన్ను మీరే మాయింటివద్ద విడిచిపెట్టాలి. మీరు వెళ్లడానికి వీల్లేదు."

"ఏమి ? భయపడుతున్నారా ?" అన్నాడు ఫ్రాంజ్ మెల్లిగా.

"ఏమిటో చెప్తాను వినండి" అంది కౌంటెస్. "నిజంగా దయ్యాలుంటాయని బైరన్ నమ్మేనాడు. తను స్వయంగా చూసినట్టు నాతో అన్నాడు. దయ్యా లెలా ఉంటాయో వర్ణించికూడా చెప్పాడు. సరిగ్గా ఆ వర్ణనకి సరిపడినట్లున్నాడు ఆ వ్యక్తి. ఆ నల్లని జుట్టు, పెద్దపెద్ద కళ్లు, అందులోనూ ఏదో వింత వెలుగేదో ఉన్నట్లు ఆ కళ్లలోని తళతళ, తెల్లగా పాలిపోయిన ఆ ముఖం, బైరన్ వర్ణించిన దయ్యంపోలికలన్నీ అతనిలో ఉన్నాయి. అంతే కాదు. అతని పక్కనున్న ఆ యువతిని చూడండి. మిగతాస్త్రీల పోలిక ఆమెలో లేదు. ఆమె పరజాతిస్త్రీ. ఆమె ఎవరో, ఎక్కడనించి వచ్చిందో ఎవరికీ తెలియదు. బహుశా ఇద్దరూ ఒకే జాతివాళ్లై ఉండాలి—అదేమి ఘోరమైన జాతో కాని ! బహుశా మంత్రతంత్రాలు నేర్చినవాళ్లు కావచ్చును. మీ రతనివద్దకు వెళ్లవద్దు. కనీసం ఈరాత్రికి మానెయ్యండి. ఇంకా చూడాలని ఉంటే రేపు వెళ్లండి. ఈరాత్రికిమాత్రం వద్దు. ఇక్కడే ఉండిపోవాలి."

రేపటివరకూ ఆగలేనన్నాడు ఫ్రాంజ్. "నామాట వినండి" అన్నది కౌంటెస్. "పట్టుదలపట్టకండి. నే నింటికి వెళ్లిపోతున్నాను. ఇవాళరాత్రి మాయింట్లో విందు జరుగుతుంది. ఎలాగూ నాటకం ముగిసేవరకూ నే నుండను. నేనై అడిగినప్పుడుకూడా, ఇంటివరకూ రాకపోవడం మీకు న్యాయంకాదు."

ఫ్రాంజ్‌కి ఒప్పుకోక గత్యంతరం లేకపోయింది. మెల్లిగా టోపీ అందుకున్నాడు. కౌంటెస్‌కి చెయ్యి అందిచ్చాడు. ఆమె చెయ్యి వొణుకుతోంది. ఆమె మొదట చూపిన కలవరపాటు నటన కాదని ఫ్రాంజ్‌కి తెలిసింది. ఆమె యింటివద్దకు చేరగానే, అక్కడ విందు ఏర్పాట్లుగాని, అతిథులు గాని కనపడలేదు. ఆమె అతనితో అబద్ధం చెప్పినట్లు తేలింది. అంతేకాకుండా, ఆమె ముందే వచ్చినందుకు ఇంటిలోని వారంతా ఆశ్చర్యపడ్డారు. "నేను మిమ్మల్ని ఈ విధంగా మోసంచేసినందుకు క్షమించాలి. నిజంగా ఆఘోరమైన వ్యక్తిని చూడగానే నాకు కంపం పుట్టుకొచ్చింది. అక్కడనుంచి పారిపోయి ఒంటరిగా కొంతసేపుగడిపితేకాని నాకు మనస్సు కుదుటబడదు. అయితే మీరు నా కొక్క మాటివ్వండి."

"ఆ వ్యక్తిని గురించి కనుక్కునేవిషయం మినహా, మీ రేది చెయ్యమన్నా సిద్ధమే. ఆత నెవరో, ఎక్కడనించి వస్తూన్నాడో, ఎక్కడికి వెడుతూఉంటాడో తెలుసుకోవలసిన అగత్యం నాకుంది, కాని మీ రడగదలిచిన దేమిటి ?"

"వెంటనే మీ హోటలికి వెళ్లిపోయి అతన్ని వెంటాడించే యత్నం మానుకోండి. మనుష్యులమధ్య సాన్నిధ్యం ఒకొక్కప్పుడు చిత్రంగా పరిణమిస్తూ ఉంటుంది. కాని నా పైన దయుంచి, అతనికీ, నాకూ పరిచయం మాత్రం చెయ్యకండి. రేపైతే మీ చిత్తం వచ్చినట్లు అతన్ని వెంటాడించండి. కాని అతన్ని ఎన్నడూ నా సమీపానికి తీసుకురావద్దు. భయంతో చచ్చిపోతాను సుమా ! మీరు వెళ్లండి. రాత్రినిద్రలో ఇదంతా మరిచిపొండి. నా మాట మాత్రం మీకు చెప్పగలను. ఈ రాత్రికి నాకింక నిద్రపట్టదు." ఇలా చెప్తూ కౌంటెస్ లోపలికి వెళ్లిపోయింది. ఇదంతా హేళన కంటున్నదో, నిజంగానే ఆమె భయపడుతున్నదో ఫ్రాంజ్‌కి అర్థం కాలేదు.

ఫ్రాంజ్ తన హోటల్‌కి తిరిగి వెళ్లేసరికి ఆల్బర్ట్ అక్కడున్నాడు. ఫ్రాంజ్‌ని చూడగానే ఒక్క ఉదుటున లేచి ఆల్బర్ట్

(44-వ పేజీ చూడండి)

★ అదీ - ఇదీ ★

అప్పు, ఋప్పు రెండూనా ?

బ్రిటన్‌లో ఆర్థికదుస్థితివల్ల ప్రజలు చాలా సౌకర్యాలు త్యాగం చెయ్యవలసి వచ్చిందని ఒక బ్రిటిష్ విలేఖరి ఒక జర్మన్‌కు చెప్పాడు. జర్మన్ ఇలా సమాధానమిచ్చాడు: "మీరు యుద్ధంలో గెలిచారు, మేము ఓడిపోయాం; అవునా కాదా? యుద్ధంలో గెలుపూ రావాలి, ఆర్థికంగా బాగానూ ఉండాలంటే ఎట్లా కుదురుతుంది ?"

(న్యూస్టేట్స్మన్—ఏప్రిల్ 28)

కళాస్వాతంత్ర్యం ?

పారమౌంట్ పిక్చర్స్ వారు విడుదల చేయనున్న *'A place in the sun'* అనే చిత్రంలో అన్‌రివర్ కనిపించే సీనులన్నిటినీ కత్తిరించేసి ఆమె లేకుండా తిరిగి షూట్ చేశారు. ఇర్వింగ్ ఎలెన్ అనే ప్రొడ్యూసరు నిర్మించిన *'Slaughter trail'* అనే చిత్రంలో హోవర్డు డాసిల్వా కనిపించే సీనులనుకూడా ఇలాగే కత్తిరించేసి అతను లేకుండా మళ్ళీ షూట్ చేశారు. అన్‌రివర్, డాసిల్వాలకి కమ్యూనిస్టు బాంధవ్యాలున్నాయని అనమెరికన్ చర్యల సంఘంఎదట ఆరోపణ జరిగింది.

(న్యూస్‌వీక్—మే 7)

డలెస్-జపాన్

...ఒక (జపాను) రాజకీయవేత్త ఈ విధంగా అన్నాడు: "బర్తరఫు చేయబడిన నాడు మకార్థర్ కావడానికి బదులు డలెస్ అయిఉంటే నిజంగానే అల్లరి సాగి ప్రమాదపరిస్థితి ఏర్పడిఉండేది. తమ సంధి ఒడంబడిక డలెస్‌పై ఆధారపడిఉన్నదని జపానువారెరుగుదురు. అయన రాకవల్ల తమ భవిష్యత్తును గురించి వారికి అధికారశీత్యాగల ఆందోళనలు ఉపశమించాయి...

తాను పూర్వం కలుసుకొన్న రాజకీయవేత్తలందరితోనూ డలెస్ ప్రైవేటుగా సంభాషించాడు. ఈసారి ఆయన పూర్వం కంటె "ధాటీ"గా మాట్లాడినట్టు తెలుస్తున్నది. ఆయనకూ, సుజుకీ అనే సోషలిస్టు నాయకుడికీ జరిగిన సంభాషణగురించి ఒక విలేఖరి తెలిపాడు. (జపాను) పునరాయుధధారణకూ, అమెరికాకు జపానులో స్థావరాలివ్వడానికి (సుజుకీ) తీవ్ర వ్యతిరేకి. ఈ ఇరువురిమధ్య ఈ ధోరణిలో సంభాషణ నడిచింది:

సుజుకీ: అమెరికా సైనికులు తమ దేశం ఎప్పుడు వెళ్లిపోతారు ?

డలెస్: సమయం వచ్చినప్పుడు.

సుజుకీ: తాత్కాలికంగా అన్నమాటకు అర్థ మేమిటి ?

డలెస్: అంటే తాత్కాలికంగా అన్నమాట.

—న్యూస్ వీక్, ఏప్రిల్ 30.

ఫ్రెంచి ట్రేడ్ యూనియన్లు :

ఫ్రెంచి ట్రేడ్‌యూనియన్ల సమాఖ్యను కమ్యూనిస్టులు తమ మామూలు పద్ధతుల్లోనే వశపరుచుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్మికుల క్షేమంకోసమే పనిచేస్తున్నదనీ, కమ్యూనిస్టులు కాని కార్మిక నాయకులంతా ద్రోహులనీ విరివిగా ప్రచారం చేశారు. కమ్యూనిస్టు నాయకులు సాధారణంగా విసుగు, విరామం లేకుండా పనిచేసేవారు; కఠినమైన క్రమశిక్షణ కలిగి, ఎటువంటి అవినీతికీకూడా అతీతులైవుండేవారు. ఈ విధంగా వారు ట్రేడ్‌యూనియన్లలో ప్రధాన పదవులన్నిటినీ ఆక్రమించుకుని పార్టీకి అప్పజెప్పారు.

(రిపోర్టర్—ఏప్రిల్ 17)

చైనా దిగ్బంధం

ప్రస్తుతం కొరియాలో అమెరికా ఆశయం సాధ్యమైనంతమంది చైనావారిని చంపడమని బహిరంగంగా ప్రకటించబడింది. ఈ ధోరణిని...జనరల్ మకార్థర్ ఈ విధంగా విపులీకరించి ఉన్నాడు:-

"రైఫిల్ ఒక మనిషిని చంపుతుంది. మరతుపాకి డజన్ల లెక్కన చంపుతుంది. భారీ ఫిరంగులూ, బాంబులూ వేల సంఖ్యలో చంపుతాయి. అణువుబాంబు లక్షల సంఖ్యలో చంపవచ్చు. కాని దిగ్బంధం ఏర్పాటుచేసి ఆహారం అందకుండాచేస్తే... యావన్మంది ప్రాణాలకూ ఉచ్చు వేయవచ్చు. దిగ్బంధం కోట్ల సంఖ్యలో గల జనానికి చావు తెచ్చిపెడుతుంది."

అటువంటి దిగ్బంధం అమలు చేయాలని ఆయన సూచించాడు.

మకార్థర్ బలపరిచే "మానవయాగం" ఐక్యరాజ్య యుద్ధతంత్రంలో అంతర్భాగం కావడానికి ఎంతోకాలం పట్టలేదు. ఐక్యరాజ్య సమితి స్థాపించినవారు ఇట్టి పరిణామాన్ని ఊహించి అయినా ఉండరు. చైనాలో విస్తృతప్రాంతాల ఈ "డీ. డీ. టీ." విధానం అవలంబించడానికి ఇతర అభ్యంతరాలు లేని పరిస్థితిలో అమెరికా యుద్ధశాఖవారికి నైతిక ధార్మిక విచారం అడ్డం వస్తుందనుకోవడం వట్టి భ్రమ. "దురాక్రమణపై ఐక్యరాజ్య ప్రతిఘటన" అన్నదాన్ని గురించి మనం మాట్లాడేటప్పుడు మనం ఎవరితో, దేనితో చేరి ఉన్నామో స్పష్టంగా గుర్తుంచుకోవడం మంచిదని నా అభిప్రాయం.

—మే 19 న్యూస్టేట్స్మన్‌లో అలెక్స్ కంఫర్ట్


ఇండియాలో తిండికరువు

ఇండియాలోని క్షామం నివారించడానికి చైనానుంచి బియ్యమూ, సోవియట్ యూనియన్‌నుండి గోధుమలూ బయలుదేరాయి. అమెరికన్ సెనేట్‌వారు దీర్ఘచర్చలు జరిపిన పిదప, "తటస్థ" దేశంలోని క్షామ పీడితులకు ఆహారం అందజేయడానికి గల నైతిక అభ్యంతరాలను ఇప్పటికి దాటగలిగారు. ఈ ధాన్యం సకాలంలో ఇండియా చేరి ఆకలిచావులు ఆపగలదో లేదో నేను చెప్పలేను. ఏమైనా, బీహారు మద్రాసు రాష్ట్రాలలో పది లక్షలమంది ఆకలిచావులకు గురి అవుతారని అంచనా వేయబడింది. ఇందులో కొత్త ఏమీ లేదనవచ్చు. ఇండియా చైనాలలో ఇటువంటి క్షామాలు పరిపాటే. ఆకలియాత్రలు చేసేవారు అల్లరి చేసినపక్షాన కాల్పులు జరుగుతూ ఉంటున్నాయి. ఇది బ్రిటిషువారి హయాంలో జరిగింది; ఇప్పుడు స్వేచ్ఛాహయాంలోనూ జరిగింది. వెనుకటి కరువులకూ, ఇప్పటి కరువులకూ తేడా ఏమంటే ఇవాళ అన్ని ప్రాంతాల ప్రజలకూ ఈ కరువులను గురించి తెలుసు. ఇవి అనివార్యాలు కావని వారు నమ్ముతున్నారు. ఆహారం ఇండియాలో ఉన్నప్పటికీ మారుమూల క్షామప్రాంతాలకు అది చేరే అవకాశం లేక ఆకలిచావులు

(-47వ పేజీ చూడండి)

వస్త్రాన్వేషణ

శ్రీ గం. వెంకటరావు



ఊరంత పొంగిపోయింది. అమావాస్య నాడు గాని, పౌర్ణమినాడుగాని సముద్రం పొంగిపోయినట్లు బిన్నీక్లాతు ప్రాగ్లోకి వచ్చిందనీ. ఇంతకీ ఆ గుడ్డలు రావడం మంగళవారం సాయంత్రం. బుధవారం మా వర్తకు లందరికి సెలవుదినం. ఆ రోజు ఏం చేసినా చెయ్యొచ్చు.

సాయంత్రం యింటికిరాగానే మా అమ్మ ఎదురై, "ఒరేనాయనా! ఓ నాలుగు చీరలు, నీ అక్కకి రెండు పరికిణీగుడ్డలు తెచ్చిపెట్టవూ? వూళ్ళోకి గుడ్డలొచ్చాయిట" అంది వూళ్ళోకివచ్చిన కొత్త సంగతులు మనకన్నా అజ్ఞాతంగా వుంటాయి గాని, వీళ్ళకి తెలీకుండా ఉండవు.

లక్ష్మీవారం పొద్దున్నే బయల్దేరా బట్టలు తీయడానికి. ఎందుకన్నా పని కొస్తుందని ఆరోజు మంచి డ్రస్సు వేశా. ఓ అయిదు, ఫంట్లాం గుడ్డలకి, మరో అయిదు చాకొక్కగుడ్డలకి, ఇతరత్రా మరో అయిదు, మూడునోట్లూ మూడుజేబుల్లోకీ కుక్కాను.

గంటస్తంబం చేరాను. 8 గంటల బూరా అప్పుడే వూదేసు. నాకన్నా ముందరే ఆ షాపుముందర చాలామంది క్లాతుకోసం నుంచున్నారు. అమెరికా వైదేశికనీతి, కాంగ్రెసురీతి, ఆంధ్రులజాతి, యువతుల మూతి, చాలామంది చర్చిస్తున్నారు. హ్రస్వవిజ్ఞానంతో, తెలిసీతెలియని విషయాలు చర్చించడం, కొందరికి యిష్టం.

టైము 8-30 అయింది. షావుకారుగారు టైముకొగానే వచ్చేసేరు. ఆయన రాక తెలియగానే చుట్టుపక్కలున్న మరింతమంది ఆ షాపుదగ్గర మూగసాగారు అయస్కాంతవస్తే ఇనుపరజను దానిచేత ఆకర్షింపబడేటట్లు. అప్పుడే ఆ 'నల్లమనిషి' గారు, "యిలాగైతే లాభం లేదు, ఇందరూ క్యూసిస్టమ్‌లోనుంచోవాలి. అందరికి వున్నాయి బట్టలు" అన్నాడు.

షావుకారుగారి మాట పూర్తిగా పాటింపబడలేదు. మూడు 'క్యూ'లు ఏర్పడ్డాయి.

అక్కడికి వచ్చిన వ్యక్తుల్ని నాల్గుతెగలుగ విభజించొచ్చు.

షావుకారుగారికి బాగా తెలిసేవాళ్ళు, అంచేత ముఖంమాసీ చూడ్డంతోటే గుడ్డ లభ్యమయేవాళ్ళు.

అధికారంచేత, పలుకుబడిచేత, భయం పెట్టి, మభ్యపెట్టి, బట్టలుగుంజుకునే వారు.

భుజబలంతో, బనీన్లు విప్పేసి, బేర్ బాడీలతో జనసమూహ మధ్యస్థలంలోకి ఉరికి బట్టలు తెచ్చేవారు.

నాల్గవవారు నాలాంటివాళ్ళు. అధికారం లేక, పలుకుబడిలేక, సలంలేక, అసమర్థులై అసహాయులైనవాళ్ళు వీళ్ళకి జనంలో దూరడం నామోషీ. కొస్తచవకరకం గుడ్డ కట్టరాయె; మేలిరకం కడదామంటే డబ్బుకరువాయె, షావుకారుని బతిమాలడం, మర్యాదాభంగమాయె. అంచేత నాలాంటి మాధ్యమికులు వెర్రివెర్రి చూపులు చూసుకుంటూ, "ఓరీజనంమండ! యింత గోలేమిట్రా! వెధవ గుడ్డపోతే పోయింది! దేహాన్ని చంపుకుంటామా!" అని పైకి అంటూ, మనస్సులో మాత్రం, పోతేపోయింది, యివాళ యీ దొమ్మిలో జొరపడదాం, యీ చాకొక్కపోతే కొత్తచాకొక్క కుట్టించొచ్చు అనుకుంటూంటారు. వీరిది త్రిశంకుస్వర్గం. అధిక ధనవంతులు కారు, నిరుపేదలూ కారు.

అందరూ ఒక్కుమ్మడి షాపులోకి జొరబడ్డారు. అదృష్టం ఒక గుడ్డిదేవత. తారాపథాని కెత్తినవాణ్ణి అగాధస్రవంతిలోకి కూలదోసేస్తుంది. అలాగే యీ జనంతో పుడుగూడాను. ఎలాగో గాని జనంతోపాటు నేనూ లోపలికిపడ్డా. అప్పుడే మొదటిరకం వ్యక్తులు గుడ్డలు సంపాదించుకున్నారు. మిగిలినవారికి యివ్వడానికి యింకా ఆ నల్లమనిషికి చేతులు రాలేదు.

"అయ్యా! అందరు పైకి పదండి, అందరికీ యిస్తాను."


అందరూ, కొంత నమ్మి పైకి వచ్చేశారు.

లోపలనుంచి గడె వేసికొని, లోపల, సేవకసమేతుడై కూర్చున్నాడు. గుడిలో విగ్రహంలాగ.

ఇంచుమించు ఏభైమంది ఆ షాపుముందర గుమిగూడ్డం చూసేడు ఓ రక్షకోద్యోగి. బట్టలువచ్చాయని ఊహించాడు. జనాన్ని తోసుకుంటూ తలుపుదగ్గరకు వచ్చాడు, తలుపు తెరువబడ్డది. లోనికిపోయాడు.

జనంలో గుసగుసలు ప్రారంభం అయ్యేయి. ఎవడు లెక్కపెట్తాడీ గుసగుసలు? ఒకడు ఏడుస్తాడనీ, ఇది స్వార్థమనీ, ఉద్యోగధర్మ విరుద్ధమనీ, ఎవడు మానుకుంటాడు? జనక్షేమం ఎందుకూ?

(10-వ పేజీ చూడండి)



సలు ఆ పిల్లి ఆ యింటిలో ఎవరిని ఎక్కువగా ప్రేమిస్తున్నదీ అంటే రామయ్యకోడలిని. కాని రామయ్య కోడలికి ఆ పిల్లి అంటే తగని మంట. ఆమె రెండు నెలల క్రిందటనే మొదటిసారిగా అత్తగారింటికి వచ్చింది. వయస్సు పదునాలుగు సంవత్సరములే అయినప్పటికీ పతిప్రేమ, అత్తగారి ఔదార్యము సంపాదించి నౌకర్లను ఆజ్ఞాపిస్తూ యింటి పెత్తనమంతా తానే చెలాయిస్తున్నది. అత్తగారు పూజా పునస్కారాలతో కాలం గడుపుతున్నారు.

ఇంట్లో తలుపులు తెరిచి వున్నప్పుడు కొంచెం ఏమరుపాటున వుంటేచాలు పిల్లి సమస్తమూ తన పొట్టన పెట్టుకొనేది. రామయ్యకోడలు నేయి కళాయిలో వేసి అటు తిరిగేటప్పటికి నేయి పిల్లిపొట్టలోకి వెళ్లేది. ఆమె పాలు గుమ్మంలో పెట్టి వంట మనిషితో చెప్పటానికి వెళ్లి వచ్చేలోపుగ అవి అదృశ్య మయ్యేవి. ఒకరోజు తన భర్తకిష్టమైన పాలకోవా చేసి గదిలో దాచి వచ్చింది. భర్త రాగానే పెట్టబోయే టప్పటికి పళ్లెం నాకివేయబడి వుంది. ఈ విధంగ అందినవన్నీ పిల్లి గుటకాయస్వాహా చేస్తూ యుంటే ఆమె కాయింట్లో గడపటం దుస్సాధ్య మయిపోయింది. ప్రతిరోజూ భర్తకు తుడిచివేయబడ్డ భోజనము, అత్తగారి చివాట్లు దొరుకుతూ యుండేవి.

ఈ స్థితితో విసిగి, వేసారి ఆమె దీనిని ఏవిధంగా వదిలించగలనా అని ఒక రాత్రి అంతా ఆలోచించింది. మరునటి ఉదయం లేచి వంటింట్లోకి వస్తూండగానే గదిలో పిల్లి కూర్చుని యుంది. ఆమెను చూడగానే కుర్రుమంది. ఆమె పాలగిన్నె వంటింట్లో పెట్టి పీటకొరకు వేరేగదిలోకి వెళ్లి వచ్చేప్పటికి పిల్లి పాలుత్రాగుతూ ఉన్నది. పాపం! అది ఆమెను చూడకపోవటంవలన అలాగే త్రాగుతూఉన్నది. ఎన్నోరోజుల నుండి ఎదురుచూస్తున్న సమయం ఆమెకు నేడు లభించింది. ఇంకేముంది? కసిదీర ఆ పీటను పిల్లిపై విసిరికొట్టింది. వెంటనే అది కళ్లుమూసి ఒళ్లువిరుచుకుని పడిపోయింది.

పీటశబ్దము విని చీపురువదలి పనిమనిషి, వంటగది వదలి వంటమనిషి, పూజగది వదలి అత్తగారు అంతా ఆ స్థలం చేరుకున్నారు. కోడలు అపరాధినివలె సిగ్గుపడి తలవాల్చి నిలుచుని యుంది. పనిమనిషి అందుకుంది హారామ! ఇంటికోడలు పిల్లిని చంపింది. అమ్మగారూ! ఇది చాల చెరుపుసుమా! అంతలో వంటమనిషి అమ్మా! పిల్లిహత్య మానవహత్యతో సమానం. అందువల్ల ఆ పాపంపోయేవరకు మనం ఆహారపానీయాలు ముట్టుకోకూడదు అంది. "అవును. ఈ సమస్య పరిష్కారమయ్యేవరకు మనం ఏమీ ముట్టకూడదు." అని అత్తగారు పురోహితునికి కబురుచేసింది. ఆయన మరుక్షణానికి హాజరయ్యాడు. ఆయనను చూడగనే దాది "శాస్త్రులుగారూ! పిల్లి హత్యచేసినవారికి

ఎలాంటి నరకం ప్రాప్తిస్తుంది ?" అని అడిగింది.

శా : అమ్మా పిల్లి ఏ ముహూర్తాన చంపబడిందో తెలిపితే విపులంగ చెప్తాను.

వంటమనిషి : ఉదయం ఏడుగంటలకు. శాస్త్రులుగారు పంచాంగం తిరగవేసి, వేళ్లు లెఖ్ఖించి, నుదుట చేతులుపెట్టుకొని ఆలోచిస్తూ "ఇది చాల చెరుపు, చెడు ఘడియలలో పిల్లిహత్యజరిగింది"అన్నాడు. ఈమాట వినగానే అత్తగారు కంట్లె నీరు పెట్టుకుని "అయితే యిప్పుడేం చేయాలో తెల్పండి" అంది. శాస్త్రులు నవ్వుతూ "మీరెందుకు విచారిస్తున్నారు ! మాబోటి పురోహితులు ఎందుకున్నారనుకున్నారు? శాస్త్రాలలో ప్రాయశ్చిత్త విధాన ముంది. ప్రాయశ్చిత్తముతో సమస్తమూ సమసిపోతుంది". "అందుకే మిమ్మలను పిలిపించాము. ఇప్పుడేం కావాలో తెల్పండి."

"కావలసిందేముంది ? పిల్లికి బదులుగా ఒక బంగారు పిల్లిని చేయించి కోడలు గారితో దానం యిప్పించాలి. ఆ తరువాత 21 రోజులు పూజ జరపాలి. బంగారుపిల్లిని దానంచేసేవరకు యిల్లు అపవిత్రంగానే యుంటుంది."

"అయితే పిల్లిని చేయించటానికి ఎన్ని తులాల బంగారం కావాలి ?"

"ఎన్ని తులాలా ? అసలు శాస్త్రాలలో పిల్లిఎత్తుగల బంగారం కావాలని యుంది. కాని యిప్పుడు కలియుగం వచ్చేసింది. ధర్మకర్మలు నాశనమయిపోయినవి. శ్రద్ధ అనేది అసలు లేదు. అందువల్ల పిల్లిఎత్తుగల బంగారం ఎందుకు ? పిల్లిని చేయించటానికి 20, 21 తులాలు లేనిదే ఏం బాగుంటుంది? అందువల్ల 21 తులాలైనా పెట్టి పిల్లిని చేయించి దానం చెయ్యాలి.

ఈ మాటతో అత్తగార్కి హడలుపుట్టి కళ్లు పెద్దవిచేస్తూ "అమ్మనాయనో ! 21 తులాలే ! శాస్త్రులుగారూ, ఇది చాల ఎక్కువగా యుంది. ఏం ? ఒక తులంతో పిల్లిని చేయటానికి వీలుండదా ?"

శాస్త్రులు నవ్వి అన్నాడు "అమ్మా ! నీకు కోడలుకంటె డబ్బు ఎక్కువా ? కోడలి తలకు మహాపాపం చుట్టుకుంది. అందువల్ల లోభత్వం చూపకూడదు. ఏదో యిద్దరూ ఘర్షణపడి చివరకు 16 తులాల బంగారంతో పిల్లిని చేయించటానికి నిర్ణయించారు. తరువాత పూజాద్రవ్యముల విషయం వచ్చింది. శాస్త్రులుగారు తానే పూజలు స్వయంగ జరుపుతాననీ, కావలసిన సామగ్రి తెప్పించవలసినదనీ కోరాడు. సరే. ఏమి సామగ్రి కావాలయ్యా అంటే అరె. ఎంతో ఎందుకు ? చాల తక్కువలోనే జరుపుదాం. దానములకు 10 మణుగుల గోధుమలు, ఒకమణుగు బియ్యం, ఒక మణుగు పప్పు, 4 వీశెల నెయ్యి, ఏవో తోచినంత ఉప్పు చాలు. అంతే. మరేమీ అక్కర్లేదు.

"ఒరి బాబోయ్ ! యింత సామానే ! అయితే శాస్త్రులు గారూ దీనికే 100, 150 రూపాయలు ఖర్చుఅయ్యేటట్లు వున్నదే !

"ఇంతకంటె తక్కువతో పనికాదు. పిల్లి హత్యఅంటే మాటలా ? ఖర్చుకుముందు కోడలుచేసిన పాపకృత్యం ఆలోచించండి. ఇది ప్రాయశ్చిత్తం. అంతేగాని నవ్వులాటనుకున్నారా ? పాపానికి తగిన ఖర్చు పెట్టాలి" అని కోపం నటిస్తూ శాస్త్రులు తన గ్రంథాలు సర్దుకుని లేవబోయాడు. కాని అక్కడ అందరూ ప్రాయశ్చిత్తం బ్రాహ్మణుడు సూచించిన విధంగా జరగాలన్నారు. గతిలేక అత్తగారు ఆయన కాళ్ల మీదపడి పూజలు సాగించమని బ్రతిమిలాడింది. ఈ అదను చూచి శాస్త్రులు 21 దినములూ కూడ 21 రూపాయలు దానం చెయ్యాలి. రెండు పూటలూ అయిదు అయిదుగురి బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. నేను విడువకుండ రెండుపూట్ల వస్తూయుంటాను లెండి ! సరె. ఇప్పుడు నాకు 11 తులముల బంగారం యిప్పించండి రెండుగంటలలో పిల్లిని తయారుచేయించి తెస్తాను. వచ్చేటప్పటికి పూజసామగ్రి తెప్పించి యుంచండి. చూశారా, పూజకొరకు......అని మాట పూర్తికాకమునుపే పని మనిషి ఆయాసంగా పరిగెత్తుకువచ్చి, ఒగొర్చుకుంటూ నిలబడింది. అందరూ ఉలిక్కిపడి అటు చూచారు. అత్తగారు గాభరాగా "ఏంటి ? ఏం జరిగింది ?" అని తొందర చేసింది. పనిమనిషి అలా ఆయాసపడుతూ "అమ్మా పిల్లిలేచి పోయింది" అంది. బ్రాహ్మణుని ముఖం వెలవెలపోయింది. (హిందీనుండి)

★

వస్త్రాన్వేషణ

(8-వ పేజీ తరువాయి)

15 నిమిషాలు గడిచాయి. జనం 'క్యూ'లో నిలబడ్డారు. తలుపు తెరువబడ్డది అతను ఓచిన్నమాట ఓకుఱ్ఱవాని నెత్తిమీ నెక్కించి వచ్చేసేడు. ఏంతోమంది ఎన్నో కూతలు కూసేరు. ఎందుకూ చెవిటివ్వా చెవులో శంఖం ఊదడం !

జనంలో గాభరా హెచ్చయింది 'క్యూ' పాడయింది. మూడవ వర్గానిక చెందిన వ్యక్తులకు దొరికింది యీ మాటు గుడ్డ.

జేబుల్ని చేత్తో పట్టుకొని జొరపడ్డాను. యీమాటు కిటికీ ద్వారా అమ్ముతున్నారు వర్తకులు వ్యక్తులకు. ఆ కిటికీ ఊచలాధారం కోసం కనీసం 50 యాభైచేతులయినా ప్రయత్నిస్తున్నాయి.

ఆధారం దొరికింది. కానిఅదృష్టం లేదు వర్తకముఖుణ్ణి అయిపరికలా 'అయిపోయింది గుడ్డ' అనే నినాదాలు దిక్కులు పిక్కటిల్లుతున్నాయ్. జనం అందరూ మాయం అయిపోయారు.

వెధవగుడ్డ. అంత మంచిది కాదట.

మరి నాల్గవరకం మనుష్యులకి నాల్గవ రకం గుడ్డలయినా లేవూ ? ★

నీటిషుదగీత

శ్రీ పతివాడ సత్యనారాయణ

ఏడిస్తే నిన్నెవరు ఎత్తుకొంటారు
పవ్వళించవోయి బంగారు తండ్రీ
జో-జో-జో

అంటూ "తాయారు" ఉయ్యాలూపుతూ, పాట పాడుతూంది. సుమారు గంటనుంచి కంకపెట్టి ఒకటే ఏడుపు ఏడుస్తూ ఏపనీ చెయ్యనియ్యకుండా, తల్లిని ఏడిపించేస్తున్నాడు పిల్లాడు. తాయారు వేలం తవాడ్ని ఊరుకో బెట్టలేక కొట్టుమిట్టులాడిపోతూంది. కన్ను మూశాడు కదాని, పాట ఆపు చేసింది...... సరి-మళ్లీ కయ్యమంటూ ఎవరో కొట్టినట్లు ఏడ్వం మొదలు పెట్టాడు. "అబ్బా, పడుకోరా! నీమొహం మండ, పీకిపాకం పెట్టేస్తున్నావురా-నిద్దరోరా... యీ వేళ ఏమొచ్చి పడిందిరా నీకు" అంటూ లేచినవాడ్ని బోర్లా పడుకోబెట్టి జోకొట్టి, మళ్లీ ఉయ్యాల ఊపడం మొదలెట్టింది. పాటపాడితే గాని పవ్వళ్లించేట్టులేడు. ఆపు జేసినపాట తిరిగి మొదలుపెట్టింది. ఎక్కడాపు చేసిందో, ఎక్కడ మొదలుపెట్టిందో తనకే తెలీదు......

"నా తండ్రి నయనాలు చేరజేసి,
నా బాబు వదనం చంద్రబింబం"

ఇంకా ఊ...ఊ... అంటూనే గతుకులతో ఏడుపురాగం తీస్తూనే ఉన్నాడు. తాయారు మాత్రం పాట ఆపు చేయలే.

"మీనాన్న పప్పులు పట్టుకొస్తారు
ఏడవకు, ఏడవకు, వెర్రితండ్రి
ఏడిస్తె నిన్నెవరు ఎత్తుకుంటారు"

కుర్రాడి రాగం ఆగిపోయింది. తల్లిపాట ఆగలే. అంతలోనే, ఎవరో తలుపుమీద గట్టిగాకొట్టి గట్టిగా పిల్చినట్టు వినిపించడంతోనే "అబ్బా వీళ్ల నోళ్లు పడిపోను, వీళ్ల చేతులు విరిగిపోను. అంత గట్టిగా తలుపు కొట్టకపోతేను, పిలవకపోతేను, లోనున్న మనుషులు పలకరగామోసు" అంటూ తాయారు గొనుక్కుంటూ "ఎవరూ? వస్తున్నా అందిగట్టిగా. మళ్లీ "ఏమోవ్..." "అబ్బా! మీరా! వస్తున్నా" అంది; కున్నంగా వాలిక గొణుక్కుంటూ వెళ్లి తలుపు తీసింది. రంగదాసు లోపలికొస్తూ "ఏమిటేవ్, పిలిచిన గంటసేపటికి గాని ఊడిపడవ్"...

"అబ్బా! అదేమిటండీ ఇప్పుడేగా పిలిచింది. పిలవడమే తరువాయ్. పరుగెత్తుకొచ్చా; ఏమి చిత్రమండి మాట నోటిలోనే ఉందిగా... దానికేంగాని... అంత నోరిచ్చేదేమిటండి భగవంతుడు. ఏం? మీ అమ్మ చిన్నప్పుడు అంగుడు సరిగా ఒత్తలేదా? ఏమిటి? అంత గట్టిగా పిలుస్తారు" అంది తాయారు నవ్వుతూ. "ఏం? మీఅమ్మ చిన్నప్పుడు అంగుడు పూడ్చేసిందేమిటె... అంత కీచుగొంతుతో మాట్లాడుతావు వినబడీ వినబడనట్టు..." అంటూ అందుకున్నాడు రంగదాసు సహజధోరణిలో.

"సరేలెండి... మీ అమ్మను అంటె మా అమ్మను అట్టిపెట్టరుగా!"......

"దానికేం గాని అన్నం అయ్యిందా?"

"అవ్వ కేమవుతుంది... అన్నమయింది కాని ఇంకా వేపుడు చెయ్యాలి... మధ్యాహ్నం చారుంది వేడిచేస్తాలెండి" "ఏడ్చినట్టే వుందే వెంకమ్మా! నీవంట పెంట మీద బోసినట్టు... అన్నం అయిందా? చారు వేడి చేయాలి. ఇంకా వేపుడు చెయ్యాలి?... తెల్లవారుతుం దనుకుంటూ... యిప్పటి వరకు...' ఇంకా రంగదాసు ఏదో అనబోతూంటే తాయారందుకుంది. "ఇప్పటి వరకు కాలు చాపుకొని కూర్చున్నా ననుకున్నారేంటి?... అలానే ఉంటుంది. ఊర్తిమీదికి పోయీ వాళ్లకి... ఆ చంటివెధవ మధ్యాహ్నమనగా ఏడుపు మొదలెట్టేడు...చంక దిగేవాడు కాదు... పెద్ద పెద్ద బొబ్బలెట్టి ఎవరో కొట్టినట్టు గుక్కపెట్టి మరీ ఏడ్చేవాడు ... వాడిని ఊరుకోబెట్టే టప్పటికి నాతాతలు దిగొచ్చేరు. యీ వేళ వాడికేమొచ్చిందో!... మధ్యాహ్నం వాడు పాలు తాగుతూండగా కంసాలి సుబ్బమ్మ కంటిలో పడ్డాడు... దానికళ్లసలే దిష్టికళ్లు. ఎత్తుకోవద్దంటే మానదు ... ఎత్తుకున్నది ఎత్తుకున్నట్టే ఉందా?.... పిల్లాడు వాళ్ళతాత సీతయ్యలాగే బొద్దుగా జమానవుతాడంది...చూసిన ముండలు చూసినట్టుండరు .... అంతే ఏక కంక పెట్టాడు...అయిదు గంటల వేళప్పుడు వీరయ్యతాత దగ్గిరికెళ్లి వీభూది పట్టుకొచ్చి పెట్టిపడుకోపెట్టా, దాన్తో మీరొచ్చేముందు నిద్దరోయాడు... కూర్చున్నానా చూడండి...

"సరేలే సోద; చాలా గ్రంథం చెప్పావ్...త్వరగాఆదవం టేదోఏడు..."

"అబ్బా వంట అవ్వక ఆగిపోతుందేమిటి! మీకు తొరపుతా స్నానం కానీయండి. స్నానం అయ్యేలోపులో, వంట ఉండిపోతుందా? అదీ అయిపోతుంది."

రంగదాసు పెరటిలో స్నానానికెళ్లేడు. తాయారు వంటగదిలో చేరుకుంది. వెళ్లిన అయిదు నిమిషాలకే స్నానం చేసి, రంగదాసు తిరిగివచ్చి చావిట్లో పీట వేసుకు కూర్చున్నాడు. ఇంకా తాయారు వేపుతూనే వుంది "ఏమేవ్ యీ వేళ కవ్వదనుకుంటా? తెల్లవారేటట్టుందే."

"అబ్బ అయిపోయింది. ఇంక పది నిమిషాలేనండి" అంటూ లోనుంచి కీచుగొంతుతో సమాధాన మిచ్చింది లోపలేదో సణుక్కుంటూ.

"వేపుళ్లు, గీపుళ్లు నా మొహానికి వద్దు గాని, ఏదో కాస్త పచ్చడి తగలేద్దు...

"అబ్బ ఉపవాసమున్నట్టే మాట్లాడుతారేమండి! మధ్యాహ్నం తినెళ్లేరుగా, మధ్య మధ్య హోటల్లో కాఫీ, ఫలహారాలు కానియ్యకుండా ఉన్నారా?" అంది వేపుడు కళాయి దింపుతూ... "ఆ! తింటున్నాం, తినకేం....వెధవ కబురుచెప్పక ముందేదో చూద్దు..." అన్నాడు రంగదాసు ఉడుకుమోతులా. అంతలో చంటాడు లేచి రాగం తీయడం మొదలెట్టాడు. "ఇలా ఓసారి ఏడు; ఏడు కూడా లేచాడు..." అన్నాడు దాసు పాతకోపం ఇంకా మింగుతూ.

"ఓసారి ఎత్తుకుందురూ...నా చెయ్యి ఊరుకోలేదుగా...అన్నం వార్చాలి...అదేలా ఉందో తొందర్లో కంగారుగా వార్చాను...." అంటూ లోపలికొచ్చింది.

రంగదాసు ఉయ్యాల్లో పిల్లాడిని ఎత్తుతూ "అబ్బా ప్రాణాన్కి శాంతి లేదురా, బాబు, ప్రొద్దస్తమానం అక్కడ రెక్కలు కొట్టుకురావడం...సరిగ్గా ఏది కుదరకపోవడం...ఛీ! ఛీ!..."

"ఏమిటండీ; సతాయింపు. నేనుమాత్రం ఇంటిలో కూర్చున్నానేమిటి? చంటిపిల్లాడు ఉన్న యింట్లో సాగనూ సాగదు...అన్నీ కుదరనూ కుదరవు. సర్దుకుపోవాలి కాని... అంత యిదిగా ఉంటే, దాసీదాన్ని కుదర్చలేకపోయారా? సరిగా టైము కన్నీ అమర్చి పెట్టేది...అన్నింటికీ ఒక్కర్తె నే చావాలి... నేను మనిషినా దున్ననా చెప్పండి"

"ఏమిటే నీవెధవ ఆర్గుమెంటు ఊరుకున్న కొద్దీని నీకు తోడు దాసీది కూడా! తినిపెట్టడాన్కి, యీ యింటిలో పదిమందికి పట్టేపనున్నట్టు మాట్లాడుతావేం? దాసీది కూడా వుంటే మీ యిద్దరూ ఖాళీగా కూర్చుని పచ్చీసు బిళ్లాటలే ఆడుకోండి... సిగ్గులేకపోతే సరి కోరికలకి. అదేదో తగలడు... ఇప్పటికే అయిన ఆలస్యం చాలు..." అన్నాడు దాసు ముగిస్తూ... "మీకేమి తింటం లేదులెండి మా వాళ్లిచ్చిన ఎకరం భూమ్మీద పంటే నాకు చాలు... నాఒక్క కడుపుకు చాలదా? పైగా పిల్లాడు మువ్వలూ, కడియాలు చేయించమని మా వాళ్లిచ్చిన ముప్పయి రూపాయలు పులుసులో పడేసారు... పోయిన పండక్కి చీర కొనుక్కోమని మా వాళ్లిచ్చిన పాతిక రూపాలు మీరే మింగేశారు... అన్నీ పోయిన నెల జీతంతో కొనేస్తానన్నారు. పోయిన నెల కాదుకదా... ఈ నెలకూడా దాఖలా లేదు..." అంటూ ఏడుస్తూ కళ్లు ముక్కు చీరకొంగుతో తుడుచుకుంది తాయారు.

"అదిగో మళ్ళీ మొదలు కనిగొట్లు ఏడుపు... కళ్ల కొనల్లోనే ఉంటాయనుకుంటా నీళ్లు మాటంటే చాలు... నాకు తెలియక అడుగుతాను... ఎకరం భూమి, ఆ ఏభైరూపాయలతోనే నీకు గడిచిపోతుందనుకున్నావా?"

"ఏం! మీ చేత్తో చిల్లి యాగాని యెరుగుదునా? నాకాపరాని కొచ్చింది మొదలు ఇప్పటివరక్కు, కోకగుడ్డ కూడా మీ చేత్తో ఎరగను..." అంది సగం ఏడుపు, సగం కోపంతోను. అదే తడవుగా లోపలికెళ్లింది. తిరిగి వచ్చి అన్నం వడ్డించింది. వడ్డిస్తూండగానే తాయారు వొళ్లు వణికింది. పళ్లెంలో అన్నం ముద్దలా పడింది. దాసు కళ్లు చింతనిప్పుల్లా ఉన్నాయ్... ఒక్కసారి తీక్షణంగా తాయారుకేసి చూశాడు. అన్నంలో చెయ్యిపెట్టి అటుఇటు కెలికేశాడు జావలా వుంది. దాసుకు వళ్లు మండిపోయింది. కోపంతో "నీ మొహంమీద పెట్టుకో..." అంటూ బలంకొద్దీ అన్నం పళ్లెం విసిరేశాడు. "కళ్లు లేవ్! మహా పొగరుగా ఉందిలే. అన్నం అంతా జావచేసి నాముందు పెట్టావా? దొడ్డిలో ఉన్న దూడకు పెట్టు దరిద్రపుముండా" అంటూ మీద కెళ్లాడు....అంతటిలోనే పిల్లాడు ఇందంతా వింటున్నాన్నట్లు ఒక్కసారి "అమ్మా" అంటూ ఏడుపు మొదలెట్టాడు...తాయారు సమాధాన మీయలే. చంటాడ్ని చంకనేసుకుంది "వండినన్నం నివ్వే తిను" అంటూ అక్కడున్న వన్నీ తన్నేసి వీథిలోకి నడిచాడు. "అదేమిటండీ! ఒక్కరోజుకి- చంటాడ్ని సర్దిపుచ్చడంలో, దింపడం ఆలస్యమయి, కొంచెం చిమిడింది కామోసు-రండి పారేసుకుంటారేమిటి?" అంటూనే కూడా వెళ్లింది వీథిలోకి. "ఏడిసేవ్... లోపలకి ఏడుద్దూ..." అంటూ ముందుకు దారితీశాడు. "పోనీలెండి పాపాయమ్మత్తింటిలోంచి అన్నం తీసుకొస్తా" నంది. అదీ వినిపించుకోలే. అప్పటివరకు అంతా వింటున్న ప్రక్కపోర్షనులోని పాపాయమ్మ ఆవిడ మొగుడు తాతయ్య బయటికొచ్చి "రా, నాయనా; మా యింటిలో తిందువు గాని" అంటూ పిలిచాడు. "వద్దండీ..." అంటూ ముందుకు నడిచాడు. తాతయ్య వెళ్లి చెయ్యపట్టుకొని "పెద్దాడ్ని చెయ్యి పట్టుకొన్నా రానాయనా" అంటూ వాళ్ల యింటిలోకి తీసుకుపోయాడు.

యిద్దరు మొగుడూ పెళ్లాల బలవంతం మీద రంగదాసు రెండు ముద్దలు తిన్నాడు...తిరిగి యింటిలోకి వచ్చేశాడు...

* * *

రాత్రి తొమ్మిదిగంటలవుతోంది. గదిలో నెమ్మదిగా మాటలు, నవ్వులు వినిపిస్తున్నాయ్. పెద్దపెట్టున రంగదాసు తాయారు నవ్వారు. పక్కింటి పాపాయమ్మ "ఏమండోయ్ ఇలా ఓసారి రండి" అంటూ తాతయ్యను పిలిచింది. "ఏమిటేవ్. ఎక్కడ?" అన్నాడు ముసలాడు తడుముకుంటూ. ఇక్కడే నిమ్మళంగా రండి. చూశారా? అప్పుడే దాసు తాయారు ఒకటైపోయి, గదిలో ఎలా కేళీవిలాసంగా ఉన్నారో తెగనవ్వుకుంటున్నారు. దెబ్బలాడి నంతసేపు లేదండి."

"ఏం కాలంలో మనం లేమేమిటి! ఆరోజులు నీకు జ్ఞాపకం లేదనుకుంటా...ఒకటి చెబుతా విను. మొగుడు పెళ్లాల మధ్య వచ్చిన దెబ్బలాట "నీటిమీద గీత" ఉన్నంతసేపు ఉంటుందోయ్ పిల్లా" అంటూ ముసలాడు ముసలమ్మ చెక్కిళ్లమీద ఇలా అన్నాడు...

"అబ్బా!...మీరు మరీ పడుచుకుర్రాళ్లయిపోతున్నారంటూ..." పాపాయమ్మ మూతి తిప్పింది.


★

అబ్బాయి ఏడుస్తూ పరుగెత్తుకొచ్చాడు. "ఎందుకురా ఏడుస్తున్నా" వని అమ్మ అడిగింది.

"నూతిదగ్గర నాన్న జారిపడ్డాడే" అని ఇంకా వెక్కి వెక్కి ఏడ్చాడు అబ్బాయి.

"నాన్న జారిపడితే నువ్వేడవటమేమిట్రా? నవ్వాలిగాని."

"నవ్వానే-ఏ-ఏ-ఏ"అని జోరెక్కించాడు అబ్బాయి.



1

వ్యాపారం ద్రోహచింతనమని చాలా మంది అభిప్రాయం. దైనందిన జీవితంలో మనకు వర్తకుని అవసరం ఎంతవున్నా అతనిమీద సదభిప్రాయం లేకపోవడం విచారింపవలసిన విషయమే! వేములవాడ భీమకవి ఒకమారు 'కోమటి కొక్కటిచ్చి పదిగొన్నను దోషము లేద'ని, రెండవసారి 'కోమటి కొక్కటీక పదిగొన్నను దోసములేద'ని వర్తకులపై తనకుగల ద్వేషాన్ని చాటుకొన్నాడు.

శంకరరాజుగూడా ఒక వర్తకుడే కానీ అతని విధానమే వేరు. అతని పూర్వీకులు బొబ్బిలికోటపై నిలచి ఫ్రెంచివారి ఫిరంగి గుండ్లకు రొమ్ము చూపించిన వీరులు. కోర మీసాలతో, మిడిగ్రుడ్లతో, గంపంత తలపాగతో, కిర్రుచెప్పులతో శంకరరాజు వీథి వెంట నడుస్తున్నప్పుడు అతడు యుద్ధరంగానికి వెళ్లే సేనాధిపతివలే కనిపిస్తాడు గాని, జమా ఖర్చు పుస్తకాలు సరిచూడగల వర్తకునివలే కనిపించడు.

రమారమి నాలుగేండ్లనుంచి ఆ పసుపుపచ్చని మేడ మూడవ అంతస్తు గోడకు 'శంకరరాజు అండ్ బ్రదర్స్' అనే బోర్డు వ్రేలాడుతున్నది. శంకరరాజుకు ఇద్దరు తమ్ముళ్ళున్నారు. లింగరాజు, వెంగళరాజు అని వారి పేర్లు.

తండ్రి సంపాదించిన యావదాస్తిని విక్రయించి శంకరరాజు కుటుంబసమేతముగా విజయవాడకు తరలినప్పుడు అతని శ్రేయోభిలాషులెన్నో విధాల మందలించారు. "అబ్బాయీ! వర్తకమంటే మల్లయుద్ధం వంటిది కాదు, ఎవరికి బలంవుంటే వాళ్ళు గెలవడానికి. అంగిట బెల్లం ఆత్మలో విషం గలవాడు మట్టుకు వర్తకంలో వృద్ధికి రాగలడు. నీవల్ల ఏం చేతనౌను? తమ్ముళ్లను చేతిక్రింద పెట్టుకొని ఉన్నపొలం సాగు చేయించుకుంటే నువ్వు రాజాగా బ్రతికవచ్చు." ఇటువంటి మాటల్ని శంకరరాజు లెక్క చేయలేదు. 'నేను వెలమబిడ్డను. చో చో అని నన్ను ఎద్దుల్ని అదలించమంటారా? నేను విజయవాడ వెళ్తాను. వర్తకంచేస్తాను. ఆవర్తకంగూడా సామాన్యమైంది గాదు. వీరోచితమైన వర్తకం.' అని శంకరరాజు తన నిశ్చయం తెలియచెప్పాడు.

2

నాలుగేండ్లలో శంకరరాజు పలవై వ్యాపారాలు చేశాడు. పదులుగా, నూర్లుగా, వేలుగా వచ్చిన నష్టాలనన్నిట్నీ కిక్కురుమనకుండా సైరించాడు. యుద్ధభూమిలో నిలువెల్ల-గాయాలయినా వెనుదీయని శూరునివలే శంకరరాజు తన వర్తక్యంలో వీరోచిత విధానాన్ని చూపించాడు.

ఇంత శీఘ్రకాలంలో ఒక లక్ష రూపాయల పెట్టుబడితో ప్రారంభించబడ్డ శంకరరాజుగారి వ్యాపారం స్తంభించి పోవడానికి అతని తెలివిహీనత కారణమని చెప్పలేం. అడిగినవానికి లేదనకుండా యివ్వడం ఒకటి, యిచ్చిన తరువాత నిర్బంధంగా అడగలేకపోవడం రెండు. ఎవడైనా సరే తనకు

మోసంచేశాడని తెలిస్తే వాణ్ణి నడివీథిలో నే పట్టుకొని చావగొట్టడం ఖాయం; ఇటువంటి వీరోచిత ప్రవర్తనలవల్ల రాజుగారి వ్యాపారం నానాటికి తీసికట్టయిపోయింది.

కట్టకడపట ఒక యిరవైవేల రూపాయలు బాకీ సాకీ చేసి శంకరరాజు ఎముకల వ్యాపారం ప్రారంభించాడు. సర్కారువారు కొత్తగా కనిపెట్టిన ఎరువులను తయారుజేసేందుకు ఎముకలను సేకరింపజూచారు. రాజుగారి దూరదృష్టి భావిలో ఎముకలకు రాగల ఇన్‌ప్లేషన్‌ను గుర్తించింది. వెంటనే వాడవాడలా ఏజెంట్లు నియమింపబడ్డారు. ఎముకల సేకరణ అతి తీవ్రంగా జరిగింది. కానీ ప్రతి ఏజంటూ వందలు వందలుగా డబ్బును కాజేసి ఒకటి రెండు గంపల ఎముకలను రాజుగారి హెడ్ క్వార్టర్సుకు రవాణాచేయడంచేత వ్యాపారము నిలచిపోవడమే గాక బాకీదారుల ఎద్దడికూడా హెచ్చింది.

ఇటువంటి క్లిష్టపరిస్థితిలో శంకరరాజు మేధస్సులో ఒక అత్యద్భుతమైన ఆలోచన జన్మించింది. ఈ ఆలోచన సామాన్యమైందిగాదు, వీరోచితమైంది.

3

పసుపురంగు మేడ మూడవ అంతస్తులో 'శంకరరాజు అండ్ బ్రదర్స్' వారి అంతరంగిక సమావేశం ప్రారంభమయింది. బొబ్బిలికోట నేలమట్టమై పోయింతర్వాత నిస్సహాయుడైన పాపారాయనివలె శంకరరాజు తన అంతిమ నిర్ణయాన్ని వివరించాడు. 'ఇన్నినాళ్ళు వ్యాపారం చేశాం. పుట్టింది మొదలు మనం ఎవణ్ణీగాని దేహీ అని యాచించలేదు. ఇకమీద మన పరువు ప్రతిష్ఠలకు హానికలిగే సూచనలు కనపడుతున్నాయి. మానం పోయిన తరువాత ప్రాణాన్ని ఉంచుకోడం వెలమబిడ్డ చేసే పనికాదు. ఇప్పుడున్నది ఒకటే ఉపాయం!

"ఏమది, ఏమది అన్నట్టుగా" అన్నదమ్ములు శంకరరాజు ముఖంలోకి చూశారు.

'ఈ పరిస్థితినుండి మనం తేరుకోవడానికి ఇంచుమించు యిరవై వేల రూపాయలు అత్యవసరం. మనకు బాకీ పుట్టదు. మనం ముగ్గురమున్నూ ఒక్కొక్కరూ యిరవై వేలకు ఇన్‌ష్యూర్ చేసుకొని ఉన్నాంగదా! మనలో ఏ ఒకడు చనిపోయినా ఆ డబ్బు మిగతా యిద్దరికీ ముట్టుతుంది.'

మాట్లాడినంతవరకు మాత్రమే అర్థంచేసుకొన్న అన్నదమ్ములు శంకరరాజు మాటలను అతి జాగ్రత్తగా వినడం ప్రారంభించారు.

'కాబట్టి మనలో ఒకరు మిగత యిద్దరి కోసం చచ్చిపోవాలి.'

లింగరాజు ఖంగారుతో అడ్డువచ్చాడు 'చచ్చేది బ్రతికేది మనచేతిలో ఉందా అన్నా? పురాణాల్లోగూడా ఈ శక్తి భీష్ముని కొక్కనికి తప్ప యింకెవరికీ ఉన్నట్టు తెలియడం లేదే' అని అతను తన సందేహాన్ని, పురాణజ్ఞానాన్ని స్పష్టంగా తెలుపుకొన్నాడు.

తమ్ముని తెలివిహీనతకు చింతిస్తూ శంకరరాజు 'చనిపోయేది అంటే యముడు తనకు తానైవచ్చి మనల్ని తీసుకుపోవడం కాదు. మనకు మనమయ్యే వాణ్ణి వెదుక్కుంటూ పోవాలి'అని తన నిర్ణయాన్ని అక్షరక్షరం నొక్కి చెప్పేశాడు.

'ఆత్మహత్య జేసుకుంటే ఇన్‌ష్యూరెన్సు డబ్బు ముట్టదే' అని కడపటితమ్ముడు వెంగళరాజు అన్నగారి నోటికి తాళం వేయజూచాడు. కానీ శంకరరాజు ఆ సందేహాన్ని పటాపంచలు చేశాడు. 'జరిగేదేమో ఆత్మహత్యే! కానీ అది అనుకోని విధంగా అకస్మాత్తుగా జరిగినట్లు లోకులకు తెలియాలి!'

రెండునిమిషాలు నిశ్శబ్దంగా గడచిన తరువాత శంకరరాజు మళ్ళీప్రారంభించాడు. 'మన ఆఫీసు మూడవ అంతస్తులో ఉండడం ఈపనికి చాలా సౌకర్యం. వరాండా పిట్టగోడను ఆనుకొని రోడ్డువైపు చూస్తున్నట్టే ఉండి కాళ్లుకొంచెం యెత్తేస్తే చాలు ఇంత పైనుంచీ రోడ్డులో పడిన తరువాత ఏమాత్రం బ్రతకడానికీ అవకాశమే లేదు!' ఈ విధంగా తన ప్లానును విశదీకరించి ఇక ప్రశ్నకే చోటులేదన్నట్టుగా శంకరరాజు అన్నదమ్ముల్ని చూచాడు. వెంటనే లింగరాజు 'అంతా సరే అన్నా! ఆ చచ్చిపోయేది ఎవరు?' అన్నాడు. 'ఎవరో ఎందుకుచస్తారు? మనముగ్గురిలో ఒకరు చావాలి. నేనో, నువ్వో, వెంగళరాజో' అని శంకరరాజు చిన్నతమ్ముని వైపుచూచాడు.

'నేను చస్తానని ఎవరు ముందుకు వస్తారు' అని వెంగళరాజు గోడనుచూస్తూ ప్రశ్నించాడు.

'ఎవరూరా బనిలేదు. చీట్లుకలిపి వేస్తాం. ఎవరి పేరు వస్తే వాడు చావాల్సిందే. దీనికి మీరు అడ్డుమాట్లాడి ఏమీ లాభంలేదు. మానంపోయినా ఒకటే, ప్రాణంపోయినా ఒకటే' అని శంకరరాజు గబగబా లేచి వెళ్ళిపోయాడు.

4

అనుకొన్నదినం వచ్చేసింది.

'శంకరరాజు అండ్ బ్రదర్స్' కార్యాలయంలో ముగ్గురు అన్నదమ్ములు సంసిద్ధంగా కూర్చున్నారు. మూడుచీట్లపైమూడు పేర్లూ వ్రాసి వాటిని ఒకడబ్బాలో వేసి కదలించి శంకరరాజు దాన్ని టేబుల్ పైన పెట్టాడు. అందరికంటే చిన్నవాడు వెంగళరాజు గనుక అతడు కండ్లుమూసుకొని ఒక చీటును పైకితీశాడు. లింగరాజు ఆచీటీని పెరుక్కొని విప్పి దాన్లో ఉన్న పేరును చదివి అన్నవైపు శూన్యంగాచూచి దాన్ని అతని చేతికి అందిచ్చాడు. దాన్లోవున్న 'శంకరరాజు' అనే అగ్నివర్ణాలు అరుసూదులవలే అతనికళ్లలో గుచ్చుకొన్నాయి.

శంకరరాజు తమాయించుకొని లేచి నిలబడ్డాడు. శిలావిగ్రహాలవలే కుర్చీల్లో కూలిపోయిన తమ్ముళ్ళను ఒకసారి చూచాడు. తరువాత గడియారంవైపు చూచాడు. గంట ఆరుకు అయిదునిముషాలు తక్కువగా ఉంది. శంకరరాజు సరిగ్గా ఆరుకు అలారం పెట్టి శాంతంగా వరాండా పిట్టగోడవైపు నడచి గోడకు ఆనుకొని రోడ్డువైపు చూడ్డం ప్రారంభించాడు.

గడియారం టిక్కుటిక్కు మంటున్నది. శంకరరాజు జీవితాన్ని తనవశంచేసుకొనిగూడా గడియారం ఏమీ ఎరుగనట్టు తనపనిని తాను చేసుకొంటున్నది. పంకా తిరుగుతున్నప్పటికీ లింగరాజు గుడ్డలు చెమటలో తడిసి ముద్దైపోయాయి. వెంగళరాజు మన స్మారకంలోనే లేడు.

'రింగ్, రింగ్, రింగ్'

అలారం మ్రోగింది. తలవంచుకొని ఉన్న అన్నదమ్ములు వరాండావైపు చూచారు. అక్కడ శంకరరాజు లేడు!!

5

శంకరరాజు నేరుగా రోడ్డుమైపడివుంటే తల బ్రద్దలైఉండేది. అతడు వీరోచితంగానే మరణించి ఉండేవాడు. కానీ పైనుంచి క్రిందపడుతున్న అతనికి, రోడ్డుకు మధ్యగా ఒక రిక్షా రావడం తటస్థించింది. దీనివలన రిక్షా పైకప్పు, దాన్నుంచి క్రింద పడ్డ శంకరరాజు కాలు రెండూ విరిగిపోవడం సంభవించింది. ఇందుకు ఫలితంగా రిక్షావాలాకు నష్టపరిహారము, శంకరరాజుగారికి కఱ్ఱకాలు లభ్యమైనవి.

★

ఏకాంకిక:

ఎత్తుకుపైఎత్తు

"శశి"

మధుసూదనరావు – డిస్ట్రిక్ట్ బోర్డు యింజనీర్. వయస్సు 35సం॥ కొంచెం కొంచెం నెరసిన జుట్టు. దృఢమైన స్థూలకాయం. శరీరచ్ఛాయ కారు నలుపు. ఫ్రెంచి కట్ మీసాలు. చిన్న లుంగీ పంచె, దానిపై బనీను. పైన ఉత్తరీయం. కాలము. వర్తమానము. ఉదయం 8-30 గంటలు, స్థలం – మధుసూదనరావు గారింట్లో ఆఫీసుగది, గదిలో ఒక టేబులు, కుర్చీ. ఇటూ అటూ రెండు పేముకుర్చీలు, ఒక మూల యీజీచైర్]

(తెర లేవగానే మధుసూదనరావు ఫైల్సు తిరగ వేస్తుంటాడు గబగబా. కొంచెం చిరాకుగా వున్నట్లు ముఖం చెప్పకుండానే చెపుతున్నది. కళ్ళజోడు క్రిందకు జారి యుంటుంది. చేతిలో నల్లని సిరా పెన్ను, టేబిలుమీద ఎర్ర సిరాపెన్నుంది)

మధు:- ఏమేవ్! ఎక్కడున్నావ్ కాస్త కాఫీచుక్క యిమ్మని యెంత సేపటినుంచి అరుస్తున్నాను. అరిచి, అరచి నా నోరు గొంతుక ఎండిపోయి గద్దలైంది కాని, ఉలుకూ, లేదు, పలుకూ లేదు దర్శనం మాట ఎలాగ యేడ్చినా... అక్కడ ఏమిటి అఘోరిస్తున్నావ్?

(లోపల్నించి సుందరమ్మ 'ఒచ్చే ఒచ్చే' అని కేక వేస్తూ ప్రవేశిస్తుంది. కొంచెం కోపంగా తీవ్రమైన అడుగులు వేసుకొంటూ ఒయ్యారంగా)

సుంద:- ఏమండీ, ఒస్తున్నానని లోపల్నుంచి అరిచి అరచి చచ్చాను గదా ఎందుకండీ, యింకా అలా చెవి కోసిన మేకలా అరుస్తారు? మాయదారి గోల. నాకసలు ఒంట్లో బాగుండి చావలేదు. నాకేమీ పదిచేతులూ, పదిహేను కాళ్ళూ లేవు బాబూ. పిల్ల లక్కడ యిప్పుడు లేచి కాఫీ కోసం గోలాయిరి, మీ కప్పుడే రెండోసారి కాఫీకి వేళ. నేను వేగలేను బాబూ. వెధవ బంట్రోతుగాడుకూడా యివాళ యెగనామం పెట్టాడు. ఇదేగాబోలు నాపాలిట అగ్ని పరీక్ష. దీక్షగానే నీ సంసారం చెయ్యలేను బాబూ ఇక మా పుట్టింటికి పోతాను గాని...

మధు: (జాలిగా మొహంపెట్టి లాలనగా చూస్తూ సుందూ, ఇంతకీ నేనేమన్నానని చెప్పూ నీకంతకోపం? వెధవది మానవతివి నువ్వే చెయ్యాలీ కాఫీకూడా. అగు, రేపే వంటమనిషిని ఏర్పాటు చేస్తాను.

సుంద:- ఆఁ! వచ్చే నూటపదహారూ పాయలకి వంటమనిషి ఒక్కటే తక్కువొచ్చింది మనకి. ఆ వెధవ నరిసింలుగాడు కూడా రాలేదేమో ఆపని, యీ పని చెయ్యలేకుండా అఘోరిస్తున్నానిగాని... యీ వంట ఒక లెక్కా?

మధు:- ఇవాళ యింకా రాలేదేం? వెధవని మూడు ఏమిచేస్తానో T. A. బిల్లు పేసు చేయను. నెలాఖరున జీతంలో సగం విరక్కోస్తాను. వెధవని టపాకి గుంటూరు పంపించి, ఆగు వెధవకి, కూలి డబ్బులైనా యివ్వకుండా అరతా మొయ్యమంటాను ఎండలో. ఎద్చుకు చస్తాడని ఊరుకొంటు న్నాను గాని ...అంతెందుకు వెధవని గురజాల ట్రాన్స్‌ఫర్ చెయ్యనూ? గురజాల బాగా దోమలకి ప్రసిద్ధిలే.

సుంద:- ఈ హిరణ్యాక్ష వరాలన్నీ నేను కోరినట్లె, మీరుచేసినట్టే, నేను చూసినట్టే. ఏమైనా అంటే... యిది అంటారుగాని... మొన్నటికి మొన్న ఆ రాజుగారు వస్తే పిల్లలేడుస్తారు కదా పూతరేకులు పంపించమని చెప్పమని చెప్తే కిమన్నాస్తి. అంతెందుకూ? ఆ కనకయ్యగాడిని పంపించి, నెయ్యి తెప్పించమంటే తెప్పించారూ? అయినా నామాట మీరెప్పుడు విన్నారు లెద్దురూ యిప్పుడనుకోడానికి. మీకంటే ఆనరసింలుగాడే నయం. కొన్నేపోతే యెలాగూ వస్తాడు. ఏవూరు వెళ్ళాడో అక్కడ నుంచి పిల్లలకేదైనా తెచ్చి పెడతాడు.

మధు:- పోనీ లెద్దూ, రేపు మూడు నాల్గు వీశల నెయ్యీ ఫస్టుక్లాసుది, నాలుగు వందల పూతరేకులూ హాజరు చేయించనూ?

సుంద:- ఆఁ! వచ్చాయి నేను చూశాను ఆరునెలైంది నెక్లెసు చేయించమని. పోనీ రవ్వల దుద్దు లెలాగూ లేవు. కుర్రాడి సైకిలు కోసం గోల. పోనీ యింట్లో ముచ్చటగా రేడియో యేనా కొన కూడదుటండీ. ఆఁ, నా పిచ్చిగాని, మాయదారిది ఫానైనా లేదుగాని వేసంకాలం. పిల్ల ముచ్చట పడతుంది చంద్రహారం చేయించరాదటండి? ఆ ఎందుకు, నామాట సాగాలా? ఏడవాలా?

మధు:- అలాగే సుందూ, నువ్వంతగా చెప్పాలా, నీ మాటకెప్పుడైనా యెదురు చెప్పానా? సరే రేపు సాయంకాలానికి నెక్లెసు తెప్పించనూ? అంతెందుకు చంద్రహారం కూడా నీకే చేయిస్తాను. దానికెందుకు? కుర్రిది ఎక్కడైనా పారేస్తుంది. ఆశగా చూసి కాఫీ అందిస్తూన్న ఆమె బుగ్గమీద చిన్న చిటికె వేశాడు.)

సుంద:- దానికేంలెండి (సిగ్గునభినయిస్తూ) నిజంగా తెస్తారుగదూ? నామీద బట్టేనా? అన్నట్లు చెప్పడం మరచా. మా పింతండ్రికొడుకు సుందరం వచ్చారు పొద్దుట. వాడి కేఉద్యోగం అయిదటండీ యిక్కడ. ఏదో పేరు చెప్పాడబ్బా, మాయదారిది, గుర్తుకి రావడంలేదు. అసలే నేను మతిమరుపు దాన్ని. యేదో ... ఆఁ బ్లాకు మార్కెటుదార్లనూ, లంచగొండులనూ, పట్టుకొనే యినస్పెక్టరో, చట్టుబండలో, యేదో చెప్పాడు. మిమ్మల్నిట...మిమ్మల్నిట (అని చెవిలో ఏదో రహస్యం చెబుతుంది).

మధు:- ఆఁ! ఏమి సుందూ,... మనకేది దారి...?

సుంద:- అయ్యో! ఎంత బుద్ధిమంతులండీ. (అని మళ్ళా ఏదో చెవిలో గొణిగింది).

మధు:- ఆఁ అలావుండాలి బుద్ధంటే. 'కార్యేషు మంత్రీ' అన్నాడు అందుకనే. సరేగానీ...ఏదీ...ఒక్క.

(ఇంతలో వీధిలో ఎవరో మధుసూదన రావుగారూ, మధుసూదనరావు గారున్నారా అని కేక.)

మధు:- ఎవరు వారూ? ఎవరూ? ఒరే వెంకడూ, కాస్త యెవరో కనుక్కోని రారా (సుందరమ్మతో) వెధవది క్షణం కులాసాగా గడుపుదామంటే తీరదు. వెధవ ఉద్యోగం. ఏమే, అప్పుడే ఎవరో తగలడ్డట్టున్నారు, కాస్త నువ్వు లోపలికెళ్లూ (కొంచెంసేపాగి) ఎవరా వచ్చేది. ఓహోహో సీతయ్యనాయుడుగారా? బహుకాలదర్శనం. రండి బాబూ. రండి. దయ చేయండి.

సీత:- దండాలండి, దండాలండి పంతులుగారూ.

మధు:- (సలాముకొట్టి) దయచేయండి దయచేయండి. 'ఊరకరారు' మహాత్ములు. ఏమిటి విశేషం, యివాళ యిలా దయ చేశారు ?

సీత:- సిత్తం! సిత్తం! తమబోట్లోరికి తెలియని యిసయాలేటుంటాయండి. ఏదో (నసుగుతాడు).

మధు:- అదేమిటండోయ్. ఇవాళ చాలా విచిత్రంగా మాట్లాడుతున్నారు. మీ మనస్సులో విషయాలు నాకెట్లా తెలుస్తయ్యండి?

సీత:- ఆఁ! అద్దగేనండి. ఆయిసయం గూర్చే తమతో మనవిసేస్కుందామని దరిసనాని కొచ్చేనండి.

మధు:- (కలిగిన విసుగుదల తమాయించుకుంటూ) విషయం గూర్చైనా నాతో చెప్పకుండా, అసెమిటో తెలియక నేను సతమతమవుతోంటే, అద్దదే అంటే నాకెట్లా తెలిసేదుస్తందండీ, గోజాకంటే మరీ లౌక్యంగా పోతుంద మీధోరణి యివ్వాళ.

సీత:- ఆ. అదేనండీ, ఆయిసయంగూర్చేనండి. మీకొనాడు సెప్తినిగదండీ, మీయిట్ట ప్రకారమే, సెలవిచ్చిన పెకారంగనే సెలానుగట్రా కట్టాంగదండీ.

మధు:- దేనికండీ ? ఏవిషయం గురించి ? నా కసలేమీ అంతుచిక్కడం లేదను కోండి? అసలు గుర్తుకురాందే ?

సీత:- ఆఁ, దానికేంలెగండి. తమ కెన్ని నియిసయాలు...య్నె యిసయాలు గెప్తి కుండాలా ? ఎంత యిగినానం గాపక ముండాల ? యెన్ని వాగదానాలు గట్రా కల్లలో మెసుల్తాండాలి. అబ్బబ్బ ఒకటా, రెండా...నాబోట్లోళ్ళ నోకంటితో సూడాల. అంతా తమకే సెల్లిందిగానండి, మీతో బుద్ధికా బురస్పతి సాటిరాడేమో ?


మధు:- ఏమిటో మీ అపార అనురాగం ఆదరణా అపారంగాని నేను చెయ్యగల్గిందీ, చేసేదీ, చేసిందీ యేముందండి...అన్నట్లు తమరు వచ్చిన విశేషం సెలవిచ్చారుకారు?

సీత:- సిత్తం, సిత్తం, దాన్నిగురించే తమతో యిన్నయించుకుందుకే వచ్చానండి. ఏదో...మీరీమధ్య కొత్తపాలెం-గోకారం రోడ్డుకు సీలుడు టెండర్లెట్టుకోమని రాయిపించారు గదండీ.

మధు:-అయితే...

సీత:-అదేనండి. ఆ యిసయమే సెప్తున్నానండీ. మీరు సెలవిచ్చిన పెకారంగా ఆదినము టెండరెట్టుకొన్నాం గదండీ ?

మధు:-ఆఁ! అయితే మీరా విషయం మాట్లాడుదామనా వచ్చారు ? మీ పిచ్చిగాని పైవాళ్లు టెండర్లకి రాయమన్నారు, రాసేము. ఆవిషయం మీతో ఏం మాట్లాడతానండీ ?



సీత:-అహహ! నేను చెప్పడానికేముందండి. మీరు ప్రభువులు. ధర్మదాతలు. ఏమీ లేదు. మమ్మల్నొక కంట కనిపెట్టమని మనవి చేద్దామని వచ్చానండీ.

మధు:- గతుక్కుమని:-అయినా చెయ్యడానికి మా చేతుల్లో యేముటుందండీ అందులో సీల్డు టెండర్లయ్యె.అందుచేత ఆవిషయంలో చెయ్యగలదంత వుండదేమోనని చూస్తున్నాను. అయినా సాయశక్తులా, శక్తివంచన లేకుండా ప్రయత్నించి చూస్తామనుకోండి. అయినామనం దేవుళ్లమా ఏమిటి చెప్పండి. మీకే వచ్చేలా చూస్తాను. మీ చేదస్తంగాని మిగతావాళ్లైనా, నాకక్కరలేనివాళ్లంటరా? పైన మీ అదృష్టం మా ప్రాప్తం.

సీత:- ఏదో లెండి, బాబ్బాబు. పుణ్యముంటుంది. ఈ ఉపకారం కాస్త చేసిపెట్టండి బాబూ పిల్లలుగలవాణ్ణి. కాస్త కనికరించాలండీ.

మధు:- అదేమిటండీ అలా అంటారు. మీకు తెలియందేముందందులో. మనకు చెయ్యడానికి చెయ్యి సాగద్దూ? అంతా పెద్దవాళ్ల చేతిల్లో వుంటుంది. అందులోనూ మన పెద్దయింజినీరు చూశారూ? ఆయనా బాగా చేతినాకుడుగాడు. చూడండి యీ కాలంలో పెద్దవాళ్లకే ఆశ జాస్తి. అయినా తమకు తెలిసిందే. ఏమైనా ముట్టకపోతే పని జరగదని నేను వేరుగా చెప్పాలా?

సీత:- అహ! ఎంతమాట సెలవిచ్చారు. నేను మాత్రం ఉపకారం వుంచుకోనే మరోలాంటి మనిషినా అండి. నా సంగతి తమకు తెలియదూ? ఇప్పుడు కొంచెం చిక్కుల్లో వుండబట్టిగాని లేకపోతేనా... ఎందుకేనా మంచిది. ఏదో యీ కాస్తా (ప్రచ్ఛన్నంగా కాగితాలు లెక్కపెట్టి) వుంచండి. ఎట్లాగైనా మమ్మల్ని రక్షించే భారం మీది.

మధు:- (నసుగుతూ పుచ్చుకొని గబగబ డ్రాయర్లో పడేసి) ఆ, మీరు యివ్వాల్టిగాని పెద్దవది ఏమిటోనండి. ఏమి చెయ్యడానికి చెయ్యి పూర్తిగా సాగదు. అన్నట్లు మరచా. మీ వేపు మంచి వెన్నకాచిన నెయ్యి దొరుకుతుందటగా. ఒరేయి వెంకడూ, వంకడూ, సాయంకాలం సీతయ్యనాయుడుగారి యింటికెళ్లి ఆయన నిస్తారటగాని ఓ నాల్గువీశల నెయ్యి పట్రా. ఏం వింటున్నావా?

సీత:- (తెల్లబోతూ, నోటమాటరాక) అలాగేలెండి అతనెందుకు పాపం మాయింట్లో లేదుగాని, ఎక్కడో ఎలాగో నేను సర్ది పంపుతానులెండి రేపు సాయంకాలానికి. మరి నాకు సెలవా?



మధు:- ఎంత మాట. అప్పుడే వెళ్తారా. మంచిది పోనీ పోయిరండి. ఏదో ఒక్కసారి కూడా మీకు కాఫీయైనా యివ్వలేకుండా పోతున్నాను. చూడండి వెధవ కాలం. ఇవాళ పైమనకు వంటమనిషి కూడా రాలేదు.

సీత:- ఎంతమాటండి. వెళ్తాను బాబ్బాబు. నా సంగతి మాత్రం ఒకంట చూస్తుండాల. మరి మళ్ళీ దరిసెనం సేసుకో మంటారా?

మధు:- అయ్యొయ్యొ, మీ రింతగా చెప్పాలా, తప్పక మీపని నాపనిలా చేసిపెట్టనూ? మీకు తప్పక యింకో కళ్ళ కాంతోడైలా యిస్తాను? నాకు మాత్రం తెలియదూ? తమ రెంత పెద్ద మనుషులో? తమ ముందా మరొకలాగ.

2వ రంగము

మధుసూదనరావు గారి ఆఫీసులో ఆయన రూం. ఫుల్ సూట్‌లో వుంటాడు పైన ఫాను తిరుగుతూన్నా ఆయన వొళ్లంతా చెమటవల్ల స్నానం చేసినట్లుంది. (కాలము, 12-30 గంటలు)

మధు:-(బూటు టేబిలుకు తాటిస్తూ, కళ్ళజోడు ముక్కు చివర పెట్టుకొని కోపంగా చుర చుర చూస్తూ, పళ్లు పటపట కొరుకుతూ) ఏమయ్యోయ్, ప్రభాకర్రావూ, ప్రభాకర్రావూ, అబ్బబ్బా, ఎన్నిసార్లయ్యా నిన్ను గొంతు చించుకొని, కంఠం బ్రద్దలయ్యేటట్లు పిల్చేది. వెధవ గొడవ క్షణం కామ్‌గా వర్కు చేసికో నివ్వరు గదా, నేను ఆఫీసులో వున్న టైంలోనే అన్ని బిల్లులూ *Initials* కి తీసికు రావయ్యా అంటే ఎప్పుడైనా విన్న కర్మాన పోతేనా! దరిద్రుడు ఏమయ్యోయ్ నిన్నే పిల్చేది.

[ప్రభాకర్రావు. గుమాస్తా. 50 ఏళ్ళ వయస్సు. బాగా నెరసిన జుత్తు. పంచ, దానిలో షర్టు, పైన అతుకుల కోటు. చింకి జోడూ. జారిపోతూన్న కళ్లజోడూ రాస్తూ రాస్తూ తెరిచివుంచి తెచ్చిన కలం చేత్తో పట్టుకొని, ఊడిపోతూన్న గోచీ ఎగదోపుకొంటూ, కోటుపై అంగవస్త్రం దిగలాగుకుంటూ, వొణుకుతుంటూ ప్రవేశం]

మధు:- ఏమయ్యా గోలపెట్టగా గోలపెట్టగా యిప్పటికా యేడిశావ్. ఇది యేమైనా ఆఫీసు కరస్పాండెన్సనుకొన్నావా లేకపోతే యేమైనా బ్లాక్ మార్కెట్ చిరాలెక్క లనుకొన్నావా? ఏమిటయ్యా కోడి బక్కిరిశట్టే యీ రాత యేడిసినట్టే వుంది. ఏళ్లు పైబడుతున్న కొద్దీ తెలివి తగలబడి సన్నగిల్లిపోతోందేమయ్యా?

ప్రభా:- చిత్తం! చిత్తం!

మధు:- ఏమి చిత్తమయ్యా నీ బొంద. ఏడిసినట్టే వుంది వెధవరాతా నువ్వూను. కూడికల్లోనూ, తీసివేతల్లోనూ, పొరపాట్లైతే ఎట్లాగయ్యా నీశరీరానికి బుర్ర *inversely proportionate* యేమిటయ్యా. మట్టిగడ్డి సలా తిని కూర్చుంటుంటే యిలాట్టి రాతలే వస్తాయి గాబోలు. దున్నపోతులా యిదేం అశ్రద్ధోయ్. జాగ్రత్త. వారంరోజుల్లో యిన్స్పెక్షన్‌కి వస్తారుగదా యిలాంటి రాతలు చూస్తే వాళ్లేమనుకుంటారయ్యా? నీకూ, నీవల్ల నాకూ చీవాట్లైనా మరేమైనా వుందా? అప్పుడు నీపని బర్తరఫ్ యేనా?

ప్రభా (చేతులు నలుపుకుంటూ, ముక్కు నులుపుకుంటూ) చిత్తం! చిత్తం!

మధు:- ఏమి చిత్తం! నీ శ్రాద్ధం. నా ప్రాణాలు కొరుక్కుతింటున్నావు. ఏమిటయ్యా యీ స్పెల్లింగు చిన్నప్పుడెప్పుడైనా డిక్షనరీ చూచినకర్మాన పోయావటయ్యా? దీన్నిండా ఏమిటే గాడిదకూతలు. ఏమయ్యా నిన్నేనయ్యా! మనిషివా? కాదా?

ప్రభా:- చిత్తం! చిత్తం! (ఒక్కొక్క తిట్టుతిట్టొంటే పై నున్న అంగవస్త్రం కొంగొక్కొక్క ముడివేస్తుంటాడు)

మధు:- ఇవాళ బిల్లులన్నీ కాష్ చెయ్యాలి. *Economic year ending* ఎస్టిమేట్ రేట్ల ప్రకారం అన్ని బిల్లులూ సిద్ధం చేశావా? లేకపోతే యిప్పుడైనా పోయి తగలడూ త్వాష్టం.

ప్రభా:- ఆఁ! అన్నీ అయినట్టేనండీ... అన్నీను. బహుకొద్దికో రవవుందండి.

మధు:- కొరవే యింకొనా... అన్నట్టు ఏడీ ఆ గరళకంఠుడు, కారాకిళ్ళీపారాయణుడు, మేనేజరుగదిలో వున్నాడా? అప్పుడే వుడాయించాడా కాఫీకి? మొన్నటికి మొన్న చూసేను. ఏదో ఏమద్దామని గాబోలు *Rack*లో వున్నవన్నీ కుంపటెత్తినట్లు క్రింద పడేసి, కాఫీకి వేళయిందని కేకరాగానే. అవన్నీ గబాగబా కుక్కేసి పోయాడు. రోజూ యిదే తంతా యిరి. అబ్బబ్బా! ఈస్టాఫ్‌తో వేగలేను బాబూ.

(జవాను ప్రవేశించి) బాబూ *M. L.A.* పెద్దరాజు గారట దయచేశారండి.

మధు:-(గబగబ కుర్చీలోంచి లేచితొట్రుపడుతూ):- ఆ, ఏమిటేమిటి, ఎవరూ, పెద్దరాజు గారే, పెద్దరాజు గారే, యింకేముంది. కొంప మునిగింది. (ఫ్యూను వేపు తిరిగి) ఏమిరా త్వాష్టం. మొద్దూ, యింకా అల్లా చూస్తున్నావేం దెయ్యం పట్టినవాడిలాగ. ఇంకా నిలుచునే వున్నావ్? (చిందులు తొక్కుతూ) గబాగబా పోరా, యింకా చూస్తావేంరా పో, హోరి వెధవా? యింకా కదలవేంరా, పోయి తొందరగా తీసుకురా...... మేనేజరుతో చెప్పి అతని ఎకౌంటులో రాయించి హోటల్లో ఓ స్వీటూ, హాటూ, టీ డ్రింక్సు పట్రా వేంరా? పోరా మొద్దు, ఊఁ! వేగం (గుమస్తావేపు తిరిగి) ఏమోయి ప్రభాకరం మంచివాడివి, నువ్వుకూడా అలానిలుచున్నావ్, చేతపడిచేసినవాడిలాగ. నువ్వు ముందర త్వరగా పోయి ఆయనబిల్లులన్నీ రాసిపట్టుకురా, అర్జంటు. ఏమనుకొన్నావో, ఆయన అసాధ్యుడోయ్. పెద్దమినిస్టర్లకి ఏదో దగ్గర బంధువుకూడాను. త్వరగా పోయి ఆ పని యేడు. ఏమనోయ్, మిగతవాళ్లవాటికోస మేమైనా కక్కుర్తిపడ్తావేమో. *anti-corruption Inspector* తిరుగుతున్నాడట యీ ప్రాంతంలో; జాగ్రత్త.

ప్రభా:- చిత్తం! చిత్తం. (పోతూ పోతూ ఉత్తరీయం కొసనున్న ఒక్కొక్క ముడీ విప్పి ఆయనమీద ఝాడిస్తాడు. ఆ తిట్లన్నీ తిరిగి ఆయనకు అప్పచెప్పుతున్నట్లు)

[*M. L. A.* పెద్దరాజు ప్రవేశం. భారీ మనిషి. చామనచాయశరీరం. ఖద్దరు లాల్చీ ఖద్దరుపంచి. కోరమీసాలు. ఉంగరాల జుత్తు. వెనుక గిరిజాలు]

పెద్దరాజు:- (ఠీవిగా, హుందాతనంతో నడుస్తూ) నమస్కారం, యింజినీరు గారూ!

మధు:-(గబగబ కుర్చీనుంచి లేచి ముందుకువచ్చి చేతులు జోడించి.) నమస్కారం, నమస్కారం. ఇవాళ చాల సుదినం తమరిలా దయచేశారు. దయచేయండి దయచే

యండి. ఒరే వెంకడూ, వెంకడూ, టీకి వెళ్లాడురా నరసింహులు.

పెద్ద :- అహహ, ఎందుకండి యిప్పుడివన్నీను మీ‌పిచ్చి గాకపోతే. మనకీ మనకీ స్నేహం కావాలిగాని యెందుకండి మనకు యీ తతంగాలన్నీ.

మధు :- ఏదో. పెద్దలు దయ చేశారు. కొండంత దేవుడికి కొండంత పత్రి యివ్వగలమా ? చంద్రుడికో నూలు పోగన్నట్లు యేదో.... చిన్న... అంతా మనస్నేహ పూర్వకంగా యిస్తున్నా ననుకోండి. అయినా యీమధ్య తమ దర్శనమే అరుదైపోయింది. అసలగుపించడమే మానేశారు పూర్తిగా.

పెద్ద:-(టీ త్రాగి కప్పు క్రిందపెడుతూ. మీసాలు తుడుచుకొని) ఏదోనండి క్షణం కూడా తీరిక వుండడంలేదు. ఈమధ్య ఊళ్ళో లేనులెండి. అలా మద్రాసుపోయి వచ్చాను. అక్కడ ప్రకాశంగార్ని, రంగాగార్ని మిగతా మనవాళ్లందరినీ మీటయిన తరువాత అక్కడినుంచి ఢిల్లీ వెళ్దామనుకున్నాను కాని, మా బావమరిది వున్నాడు చూసేరూ. వాడు 'ఎందుకుబావా, మీపని నేనుచేసి పెట్టనూ? దానికోసం మీరు స్వయంగా వెళ్లాలా ? అంతా నేను చూస్తానగా' అని హామీ యిచ్చిన తరువాత 'అది కాదురా నాయనా, నీకు చాలమందితో వ్యవహారాలు అవీను, నాపని జ్ఞాపకం వుంటుందా ?' అని అనలేకపోయాను. ఎంచేతంటే వాడికి నేనంటే కొండంత అభిమానం లెండి. ఈమధ్య చూడండి. ప్రెసిడెంటు ఎలక్షను హడావిడి అంతా అయిపోయిందీ అంటే కాంగ్రెసా, ప్రజాపార్టీయా యేది నిలుస్తుందని విషమ సమస్య. ఇంకా జనరల్ యెలక్షన్లు రాబోతున్నయ్యల్లే వుంది. మనపని యెటూ తేలకుండా వుంది చూడండి. ఊపిరి సలుపనంతపని. చివరకు కాస్త చుట్టముక్క కాలుద్దామన్నా వీల్లేకుండా వుందంటే నమ్మండి. ఏదో అలా "ఆంధ్ర" అంతా పర్యటన చేసివద్దా మనుకొంటున్నాను.

మధు :- ఆ మీ సంశయంగాని, మీరు కూడా పర్యటన చేయాలటండీ. మీ శక్తిసామర్థ్యాలు, ధీశక్తి, త్యాగబుద్ధి, దేశభక్తిగట్రా అన్నీ ప్రపంచానికంతకూ తెలుసు. చేతి కెముకలేని పెద్దరాజుగారంటే తెలియనివా రెవరు చెప్పండి యీ విశాలాంధ్రలో ? జగమెరిగిన బాపడికి జందె మేల ? అని మీకెందుకండి యీబాదరబందీ అంటాను.

పెద్ద :- ఎంతమాటండీ ! కుండలుచేసే వాడి దగ్గరనుంచి, కొండలు పిండిచేసే వాడిదాకా ప్రచారమే కావలసింది యీరోజుల్లో. ఎవడో అన్నట్లు "పబ్లిసిటీయే ప్రస్తుత ప్రపంచాధారం." మీరు చూళ్లేదూ ? ఇప్పుడు మనవాళ్లంతా పల్లెలికెళ్లి "బమ్మిని తిమ్మిని, తిమ్మిని బమ్మిని" చేస్తున్నారు. చూసేరు ? మీబోటి తెలిసినవాళ్లుండబట్టే నేను, నేనేమిటి ప్రపంచకమే యిలా కాలుమీద కాలువేసుకొని కూచుంది. కాని లేకపోతే యీ పవిత్రభారత దేశం, యీపాటికి '48 *famine* లో బెంగాలు అయిపోదుటండీ.

మధు : అహహ ! కాదులెండి. ఏదో అంతా తమ దయ తప్ప. ఏదో పెద్దలు కించిత్ జ్ఞుడ్ని. నాలో ఏమి విశేష ముంది కాని తమ పేరెరుగని చవట యెవడండి యీ విశాల విశ్వంలో ?

పెద్ద : అహ ! మీ రలా సెలవిస్తున్నారా ? ఈమధ్య బయల్దేరినై చూడండి చచ్చుపత్రికలు. వాట్లో కారుకూతలు మాని కూడా మనవాళ్లు వెంటనే వాట్ని *ban* చెయ్యకపోవడం చాలా శోచనీయం సుమండీ అహ ! ఎందుకంటున్నానంటే, నాగురించి కాదులెండి. మొన్న నొకపత్రికలో వ్యంగ్యం ఏశుస్తున్నాడండి వ్యంగ్యం ఈపత్రిక *Editor* వున్నారు చూచారూ ? వీళ్లకి ఓఅంటే ఢం రాదుగాని యిప్పుడు యే మేగజైన్ చూసినా కాంగ్రెసును తిట్టడం, ఏ మినిష్టర్లకో బ్లాకుమార్కెట్టో, కరప్షనో అంటగట్టడం వీళ్ల *motot* అయిందండి. ఇదంతా ప్రచారంకోసం పాట్లుగాని, అయినా ఏమండీ, నాకు తెలియక అడుగుతాను గాని, ఎవడు ఎలా ఏడిస్తే వీళ్లకెందుకు చెప్పండి. ఈపత్రిక వీడికి తిట్టినందుకు మీరుగాని *subscriber* గా చేరండి. వెంటనే మిమ్మల్ని పొగడి, తిడుతున్న మరో పత్రిక వాడిమీద లాయరునోటీసు గూడా యిప్పిస్తాడంటే నమ్మండి.

అసలు యింతకూ మనం వచ్చినపని మర్చిపోయి అనవసర ప్రసంగాలలోకి దిగాము.

మధు :- ఔనౌను. తమరు వచ్చినపని సెలవిచ్చారు కారు.

పెద్ద :- అహ ! దానికేముంది. మీకు చాటు వ్యవహారం ఏముంది మనదగ్గర ? నాతో వ్యవహారం అంతా చకాచకీని జరిగిపోవలసిందే. అసలు విషయం... మన బిల్లులసంగతి అవి అన్నీ *Orders* పడినట్లేనా ? *Bill* ఎప్పుడు శేషు అవుతయ్యంటారు ? చాల రొఖ్ఖటంగా వుంది లెండి.

మధు :- ఎప్పుడో నా అండి. తమ అనుగ్రహం కావాలిగాని రెండునిమిషాలలో శేషు చేయించనూ ? సాయంకాలం యెవర్నైనా పంపించండి. అంతా సిద్ధంగానే వున్నాయి. తమ దయమాత్రం మామీద వుండాలి గాని.

పెద్ద :- అహహ ! ఎంతమాట. సరిసరి, మీరు పనిలో ఆంజనేయులల్లే వున్నారే అంతా సరిచేసి పెట్టారన్నమాటేనా ? నేను కూడా అంతే అనుకొన్నాను మీ రన్నిటిలోనూ సిద్ధహస్తులే.

మధు : చిత్తం, చిత్తం, అంతా తమ కృపారస విశేషమేనండి.

పెద్ద:-(దగ్గర గాపిల్చి మెల్లిదిగా చెవిలో చెపుతున్నట్లు) చూసేరూ, మా మేనల్లుడున్నాడు చూసేరూ, గోపరాజు పనీ పాటా లేక బడుద్దాయిలా తిరుగుతున్నాడండి. ఏదో ఓ కంట్రాక్టరని పిర్దామని నానాతంటాలూ పడుతున్నాను. మీరు కాస్త చూసి ఆ క్రొత్తపాలెం - గోకవరం రోడ్డు తప్పక మావాడి కిప్పించాలి. టెండర్లుకూడా పెట్టాడు.

మధు :- చిత్తం ! చిత్తం (నసుగుతూ, నీళ్లు నములుతాడు)

పెద్ద:-ఏదో సందేహిస్తున్నారల్లేవుందే. ?

మధు :- ఆఁ ! ఏమీ లేదండీ. కాని... కాని...

పెద్ద : ఏమిటండీ కానీ, అర్థ కాను.

మధు :- ఏంలేదండే. అది నాఒక్కడివల్లే సాధ్యమౌతుందా అని ఆలోచిస్తున్నాను. (ఒక్కొక్క మాటా సాగదీస్తూ, *Pause* యిస్తూ అంటాడు)

పెద్ద: - (పగలబడి పెద్దగా నవ్వుతూ) ఓయి, నీ....., గూలా! ఇదా నీసందేహం ఇప్పుడే పైఏర్పాటంతా నేను చేస్తానన్నానుగదూ ?

మధు:-(కొంచెం సందేహం తీరినట్లు):- అలాగా అండీ... అయితే... అయితే...

పెద్ద:- (కంఠం కుంచించుకొని) ఏమిటే, అయితే, గియితేనూ, నేను యిప్పుడే, మావాడికి మెడ్రాస్ వైరు యిస్తాను. సాయంకాలం ఫోనులో మాట్లాడుతానని. ఇంకా వ్యవహారం కొంచెం నసుగుడుగా వుందంటే రాత్రి మెయిలుకే మెడ్రాసు ప్రయాణం కట్టనూ ?'

మధు:- (సందేహం యింకా పూర్తిగా తీరనట్లు) అలాగ సెలవివ్వండి. నాకుమాత్రం తెలియదూ తమసంగతి ? తమ రెంతకైనా తగుదురు. అయినా వాళ్లుమాత్రం యింకో లా యెలా చేస్తారు లెండి తమసంగతి తెలియనివారు గనుకనా ? అందులో మీవాడే అయ్యే. హనుమంతుని ముందా కుప్పిగంతులు ?

పెద్ద:- ఆ! బాగా సెలవిచ్చారులెండి అయినా మీకేం ఫర్వాలేదు లెండి అన్నింటికీ నేను వున్నానుగా? ఎందుకైనా మంచిది. కొస్త యీ నాలుగూ దగ్గరుంచండి (అని నాలుగు పెద్దనోట్లు బలవంతాన అతని చేతిలో పెడుతాడు)

మధు:- ఆ! దానికేంలెండి...దానికేం... నాకెందుకండి......నాకెందుకు లెండి... ఏదో తమ దయ కావాలి గాని... (అని నసుగుతూ) వద్దు... వద్దు (అంటూనే పుచ్చుకొంటాడు. గబుక్కున పుచ్చుకొని, గబుక్కున కంగారుగా, ఆత్రుతతో జేబులో కూరుకుంటాడు)

పెద్ద: మరి నాకు సెలవా? (పోతూ దారిలో) ఊ...! డబ్బంటే ఎంతాశ...? పాపం... పిచ్చిముండా వాడు. దానిచివర anticorruption iuspector సంతకం వున్నట్లు తెలియదు... సాయంత్రం చూపిస్తా... నామజా... పాపం, బిల్లు... బిల్లు సాయంకాలానికే కేషు చేయిస్తాడుట...వెర్రివాడు (అంటూ పోతాడు)

మధు: పోయాడు.శని విరగడైంది అరిపిడి దుంపతెగ ఎన్నడూ లేనిది. కొసరి కొసరి యిచ్చేవాడు. ఇవాళ అడక్కుండా... లాక్కుండా....అంతెందుకు అక్షరాలా సుందు చెప్పింది నిజం. దాని సలహాయే శరణ్యం. వెంటనే యీ నాలుగూ జనరల్ కేషులో కలిపేయించి, అందులో నాల్గుతీసి యింపీరియల్ బాంకుకు పంపించి, చిల్లర తెప్పించుకుంటాను.... వెర్రివెధవ శరీరం పెద్దదే... ఎందుకూ బుర్ర స్వల్పం... ఒకే యి వెంకడూ, వెంకడూ (అంటూ బయటకు పోతాడు.)

3వ రంగము

[స్థలం:- పెద్దరాజు యింట్లో వీధిసావిడి అందులో రెండు సోఫాలు, నాలుగు కుర్చీలు, రెండుపుస్తకాల బీరువాలు రెండు టేబిలుమీద న్యూస్ పేపర్లు, మేగజైన్లు, ఆంధ్రఖాదీ ప్రచార పత్రిక...యిత్యాది. హాలులో కుడిమూల చిన్న బల్లమీద ఫోను. గోడకి గాంధీ, నెహ్రూ, పటేలు, మొదలైన దేశనాయకుల ఫోటోలు, రవివర్మ లక్ష్మీపటం. కాలం:- 5-50 గంటలు సూర్యాస్తమయం కాలేదు. ఎండతీవ్రత చాలవరకు చల్లారింది]

పెద్ద:- ఇదేమిటి చెప్మా! ఈయినస్పెక్టరుగాడు యింకా రాలేదు? నన్ను గాని మోసం చెయ్యలేదుగదా వీడు. ఒకవేళ మోసం చేస్తే... ఒకవేళ చేస్తాడేమో ...... ఎందుకు చెయ్యకూడదూ...అప్పుడేం చెయ్యాలీ అన్నదే ఒక పెద్ద ప్రశ్న. ఆహారసమస్య కంటే పెద్ద కొశ్చెన్ మార్క్. వీడు బహుశా వాడిదగ్గరకూడా ఏమైనా...... చేశాడేమో? ఎంతైనా యినస్పెక్టరు కదా, అయినా రెండువైపులా ......చేస్తాడా? అంత ఎందుకు... అయినా వీడూ వాడూ ఒకటే కులంగదా, బహుశా వాడితో షరీకు అవుతాడే... అయేడేమో అప్పుడే... ఆఁ! ఎందుకు అవుతాడూ? ఇదంతా వాడు వేసిన ప్లానేగదూ, అయినా యీ కాలంలో యెవళ్లనీ నమ్మలేం. అతనివరకూ ఎందుకు, చివరకు మొన్నటికి మొన్న ఎవరో యెందుకు,మావాడు,దగ్గర వాడే...మాబావమరది గాడు అయినకాడికి 5 వేలు కాజేసి, పని చేసిపెడతానని చెప్పి ఎగనామం పెట్టాడే, మొండిచెయ్యి చూపించాడే, యిక యింకొణ్ణి అనుకోడ మెందుకూ అంట. అయినా అన్నిటికీ మన యేడుకొండలవాడు లేడూ, అంతా అతగాడిదయే... దీనితో యీ......గాడి శనివిరగడై పోతే (పూర్తిగా)... అలాగే అయితే ఎల్లుండే ఆయేడు కొండలాడి దర్శనం చెయ్యనూ? లేకపోతే మాయపీడ ప్రతీసారీ... ఎన్నిసార్లైనా కుక్కల్లే... చేతికూడు కానిస్తేయెల్లా? (ఇంతలో యినస్పెక్టరు సుందరావు ప్రవేశం. తెల్లగా పొడుగ్గావుంటాడు అంతా నవనాగరికుల లక్షణాలు. స్ఫురద్రూపి. సివిల్ డ్రెస్‌లో హాఫ్‌సూట్‌లో వుంటాడు.)

పెద్ద (రాగానే లేచి నుంచుని) వచ్చారూ...వచ్చారూ... రండి, రండి, మీ మాటే యిందాకట్నుంచి అనుకొంటున్నాను. అయినా మరీ యింతాలస్యం చేశారేమండీ.

సుంద:- ఆఁ! ఏవోనండి. అలా కొంపవెళ్లి, ఎండలో వచ్చానేమో, కాస్సేపు విశ్రమించి, మీ మాట జ్ఞాపకమొచ్చి, కాఫీయేనా తాగకుండా యిలా కొట్టుకొచ్చాను.

పెద్ద:- (హడావిడిగా లేచి నుంచుని) హుూ! మీరేవో అంటారుగాని నా ఆత్రుత కంగారు మీకెట్లా తెలుస్తుంది. నిక్షేపంలాంటి నాలుగు నోట్లూ వాడి యెదాన్ని కొట్టామాయిరి......అయితే యింక వెళ్లామంటారా? సరాసరి వాడి యింటికే పోతే నయమేమో నేరుగా? సరిగ్గా యీ సమయానికింటికి జేరుకొనేవుంటాడు లెండి మనోడు. ఎందుకైనా మంచిది. మన సబ్‌యినస్పెక్టరు గోపాలాన్ని వకసైంటీ త్రీనీకూడా తీసుకురాలేకపోయారూ, సర్వం పూర్తి చేద్దుము. అప్పుడైనా వాళ్లకి ఫోను చేస్తాను లెండి.


సుందు:- అలాగేనండి, నేనూ అదే అనుకొంటున్నాను. ఇప్పుడేకదూ కొంపనుంచివచ్చాను. కొస్త rest తీసికొని మరీ వెళ్దాం ఏదీ యింకా ఫైవుఫర్టీయే కదూ అయింది. ఇంకా చాల టైం వుంది. ఆయన క్లబ్‌కిగట్రా వెళ్లినా,యీపాటికితిరిగి వస్తాంటాడు... కాస్త తాళివెళ్దాం... ఏదీ కొస్త మంచి తీర్థమైనా యిప్పించండి.

పెద్ద:- (ఇలావదలేట్టు లేడురా భగవంతుడా అనుకొని) ఆఁ! దానికేం లెండి! భాగ్యమా, బంగారమా, ఒరే వరాలూ, కొంచెం అయ్యగార్కి కావాలంట, ఏదో కాస్త ఫలహారం, టీ తెచ్చి పెట్టరా.

(వరాలు తెచ్చి యివ్వగా, మనఇనిస్పెక్టరు ఫలహారం చేస్తుంటాడు,

గోపరాజు:-(హడావిడిగా ప్రవేశించి) మావా, మావా, యీ వెవ్వారంయేటో మన కొంప మునిగేట్టుంది. మన రాజయ్యగాడు పోయి, బిల్లులు కేషు చేయించుకొచ్చాడట. ఇప్పుడవి లెక్క పెట్టిసూస్తావుంటే, మనోడు యీ నాలుగునోట్ల చివర సీ రా గీత లున్నాయన్నాడు. మావా, మావా యివి పంతకాదు గందా? కాస్త సూడండి. పొద్దున్న కాడ మీరిద్దరూ మాట్లాడుకొన్న విన్నకాడినుంచి నాకు దడగానే వుండది గుండెల్లో అందులో చివర యీ గీతలూ చూస్తుంటే మరీ హడలేస్తుంది. కొంచెం సూడెండి మావా. ఇయ్యి కూడా అట్టాంటివో, ఏం కర్మమో?

పెద్ద (ఆత్రుతగా...కింద పడిపోబోతూ లేచి పంచిగోచీ ఊడిపోగా చూసుకోకుండా) ఏరా నారాయనా, ఏదీ అవి మనవి కావు గందా. మనవి కాదుగందా (ఆదుర్దాగా గబాగబా నోట్లు అందిపుచ్చుకొని... జాగ్రత్తగా చూసి నిలువునా కూలబడి) అయ్యో ఇంకేముంది కొంప మునిగింది. ఇదేం కర్మరా భగవాన్లూ! ఆ యింజనీరుగాడు జగజ్జంత్రీ. వాడిని ప్రొద్దుటనే నేడవలేదటయ్యా, నామా టిన్నావ్? మనము యిచ్చిన నాలుగూ యిందులో



ఆశాజీవులు

"మసూనా"

1

జగతి దీపం వెలిగించింది. దీపం అట్టే కాంతివంతంగా లేకపోయినా చీకట్లోంచి కొంత విముక్తి నిచ్చి వెలుగు చూపిస్తోంది. ఆ చిన్న వెలుగులో జగతి వంటింట్లోంచి గదిలోకీ, గదిలోంచి వీధిగడపలోకీ తిరుగుతున్నాది పిల్లవాడ్ని నిద్రపుచ్చుతూ. ఆమె మనసు మనసులో లేదు. గుబులుగా వుంది. భుజంమీద నిద్రపోయిన పాపను చాపమీద చదరపర్చి పడుకోబెట్టి కొంతతడవు జోకొట్టింది.

ఇంతట్లో ఈశ్వర్రావు గుమ్మంలో అడుగు పెట్టేడు. యిల్లంతా నిరాశావాయువుల్లో మునిగివున్నట్టుంది. గాలి వీచటం లేదు. వూపిరి బరువుగా వున్నట్టనిపించింది.

అలికిడికి జగతి ముఖం తిప్పింది. ఈశ్వర్రావు కనపడ్డాడు. లేచి ఎదురైంది. 'ఏఁవండీ ఒచ్చేరా!' ఆమె కంఠం దైన్యపూరితమైన అనురాగం స్పష్టంగా విన్పిస్తోంది ఆ మాటలో.

'ఆఁ – పాప పడుండిపోయాడూ' ఈశ్వర్రావు ఏదో యిదిగా వున్నాడు. అనాలని ఆమాట అన్నాడు. అంతే అతని మనసులో అంతులేని వూహాలు కాంతి వేగంతో ప్రవహిస్తున్నాయి.

'నిద్రపోయేడు. కాళ్లు కడుక్కోండి' దగ్గరగా వచ్చి అంది జగతి.

'ఆకలిగా లేదు జగతీ' గత్యంతరంలేక పలికిన శబ్దాలవని తెలుసు జగతికి.

'అహఁ. పట్టెడు మెతుకులు తిని చల్లబడుదురుగాని లెండి.' నిజంగా పట్టెడు మెతుకులు. చల్లబడాలి. లేకుంటే తెల్లవారిన తర్వాత జీవనయాత్రకోసం తిరిగే బలం ఆరోగ్యం వుండొద్దా?

ఈశ్వర్రావు లాల్చీ విప్పి మేకుకు తగిల్చేడు.

జగతి దీపం గదికీ, వంటింటికీ మధ్య ద్వారంవద్ద పెట్టింది. కంచంవేసి అన్నం పెట్టింది. అందులో రెండుపట్టెడ్ల అన్నమే వుంది. అది కంచంలో పడవేసింది. ఈశ్వర్రావు వచ్చేడు. అన్నం అంతా తన కంచంలో పెట్టేసినట్టు తనకు తెలుసు. ప్రక్కనున్న కంచం తీసి దగ్గరగా వేసి 'యిందులోనూ పెట్టు యిద్దరం తిందాం. నువ్వు మరోమారా' అన్నాడు.

జగతి అన్నం దేవింది. ఆవిడ చేతికి మెతుకులు విడిగా వస్తున్నాయి.

ఈశ్వర్రావు దీనవదనంలోంచి చవిలేని చిరునవ్వు జగతి అభిమాన హృదయపు ఛాయలు ప్రస్ఫుటించే నిరాశాదృక్కులతో కలిసింది.

తల వంచుకొని అచలన అయింది జగతి.

ఈశ్వర్రావు తన కంచంలో అన్నం సమభాగం చేసి జగతికంచంలో వుంచేడు. కుండలోని ధవళశీత జీవరసాయనం యింత వేసుకున్నారు. జగతి నంజు వేసింది. సతీపతు లిద్దరూ భోంచేసేరు.

ఈశ్వర్రావు చెయ్యి కడుక్కొని గదిలోకి వచ్చి పచార్లుచేస్తున్నాడు. అతని మెదడు ఆలోచనలతో మహాసముద్ర గంభీ

పడేసి, మంచివి నాలుగూ తీసికొన్నాడండి. మన కలకత్తానోట్లు నాలుగూ మనకే అంటగట్టాడండీ(రాగాలు తీస్తూ) హారిభగవంతుడా! అవి వాడి కంలుగట్టబోతే యెదురొడ్డిచదరంగం ఆడినట్లు అవిమనకే తిరిగి అంటగట్టాలా? హారి నీదుంప తెగ నామాట విని, నిక్షేపంలాటి నాలుగూ...నీయెదాన్ని గొట్టాను అనవసరంగా. నీ సలహా మండిపోనూ? (ఇలా అనుకొంటూండగా ముందు చల్లగా నడిచి తరువాత గబాగబాను యినస్పెక్టరు ఉడాయిస్తాడు) వాడి బుద్ధికాలా? తెలివి తగలడా,...అనవసరంగా వాడినడుకొని యేం ప్రయోజనం అనవసరంగా చేతులారా నేనేచేసుకొన్నాను యిదంతా. అనుభవించక తప్పుతుందీ!

(తెర) ★

రంగా వుంది. లెక్కలేనన్ని ఆశా నిరాశా తరంగాలు ఆ గంభీర జలధిలోంచి వుత్పన్నమయి చెలియలకట్టవద్దకు వచ్చి గట్టిగాబాది తిరోముఖమయి కడలిజలంతో కలిసిపోతున్నాయి. జగతి పక్క సరిదింది.

'రండి-పక్క వేసేను. పడుకోండి' పిల్చింది.

'ఆఁ' ఈశ్వర్రావు వక్కపొడి నములూ పక్కమీద కూర్చున్నాడు. రవంత జగతి నోటి కందించేడు. వక్క నమలింది జగతి.

'రేపు ఉగాది' ఒక్కసారిగా అంది.

'అవును. మన పాపకేనా కడుపు నిండుతుందా' బాధతో ప్రశ్నించేడు. జగతి కళ్లనిండా నీరు క్రమ్మింది. శిరసు భారంగా కిందకు వాలిపోయింది. ఆమె అతికష్టంతో దుఃఖభారాన్ని దిగమ్రింగి తలఎత్తింది.

'మీరు కష్టపడిపోతున్నారు. మేమిద్దరం మిమ్మల్ని పీల్చితింటున్నాము' సహజ కరుణాస్వరంతో అంది.

'ఇందుకు నీ తప్పేం వుంది? శక్తిలేని నేను నిన్ను పొందగోరటం పొరపాటు' తాపీగా ఒకొక్క పదమే అన్నాడు.

"ఛా! అదేం మాటలు - మీరు అలా అంటే బాలా బాధగా వుంటుంది. బెంగవుతున్నాది. మనుష్యులు నౌఖరీ లేకుంటే చచ్చిపోతారా? నెల్లాళ్ళు రెణ్ణెల్లు దొరకదు. తర్వాత ఏ వుద్యోగమో దొరక్కపోతుందా కాస్త చదువుకున్న వారికి. అప్పుడు మన కష్టాలు గట్టెక్కవా"? జగతి ఎంతో ఆశగా కబుర్లాడి భర్తను శాంతపరుస్తోంది. కానీ ఈశ్వర్రావుకు ఆ మాటల వల్ల సముదాయింపు కాలేదు.

పిల్లవాడు మేల్కొన్నాడు. జగతి పాప పక్కకు వెళ్లింది.

ఈశ్వర్రావు దిగులుగా పక్కమీద ఒరిగిపోయేడు. ఆ నిశ్శబ్దనిశలో, చీకట్లు దట్టంగా ఆవరించిన ప్రపంచంలో, దుఃఖమయమయిన తన కుటుంబవలయంలో, ఎన్నెన్నో తీవ్రగతస్మృతుల్ని సింహావలోకనం చేస్తున్నాడు.

తను ఉద్యోగిగా వున్నాడు. రెండు వుగాదులు గడిచేయి. నౌకరీ దొరకగానే పెళ్లి సంబంధం చెప్పవచ్చేరు. అమాయకమైన జగతి ముఖపరిచయమైనా లేని తనతో జీవితాంతమూ గడపటానికి అంకితమై వచ్చింది. ఆమె తన యింటికివచ్చిన తొలి క్షణాలు అనిర్వచనీయమైన క్రొందళుకుల్నీనుతూ నునుసిగ్గులతో, ఆకాంక్షలతో ప్రారంభమయి క్రమంగా రాగమయమైన మధురజీవనమయి విరిసి, పరిమళించి ఉన్నతోన్నతమైన ప్రేమశిఖరి నందుకుంది తమ దాంపత్యం. అయితే వసంతం అంతమయి గ్రీష్మము, శిశిరము వస్తూపోతూండేటప్పటి తమ జీవితంలో బాధాకరమైన కాలమానపరిస్థితులు అలజడి తెచ్చేయ్. వుద్యోగం పోయింది. తగిన విద్యార్హతలు లేవు. జీవనయాత్ర దుర్భరమయింది. దినదినగండంగా సాగిస్తున్నారు జీవితం............

పిల్లవాడ్ని నిద్రపుచ్చి జగతి ఈశ్వర్రావు దగ్గరగా వచ్చింది. తన కుడిచేత్తో భర్త ముఖమండలమంతా నిమిరింది. చిందరవందరగా వున్న క్రాపింగు సరుదుతూ ఎంతో అనునయపూర్వకంగా అంది.

'ఏంటండీ అలా ఆలోచిస్తారు?'

'ఏమీ ఆలోచించడం లేదు-'

'మీ రాలోచిస్తున్నారు. రేపటి వుగాది గురించేకదూ?"

'కాదు.'

'గడచిన వుగాదుల గురించయుంటుంది' సందేహంగా అంది.

'ఆహ్!' దీర్ఘవిశ్వాసం వదిలి ఈశ్వర్రావు జగతిగుండెల చేరువుగా జరిగి పడుకున్నాడు.

జగతి దుఃఖం కట్టలు తెగి కన్నీరు కార్చింది. ఈశ్వర్రావు తన ఆలోచనలతో పరితపిస్తున్నాడు.

జగతికి గతమంతా జ్ఞాపకం రాగానే గుండె చెరువైంది.

ఒకనాడు ఈశ్వర్రావును నాన్న తీసుకువచ్చేరు యింటికి. అమ్మ తనకు జడవేసి మల్లెలు తురిమింది. సన్నగా కాటిక పెట్టింది. పరికిణీ జాకట్టువేసి వల్లెవాటు వేసుకుంది. అమ్మ తన ఒంటిపేటగొలుసు తన మెళ్ళో వేసింది. తలుకు కుంకంబొట్టు పెట్టుకుంది. అద్దంలో తన ముస్తాబు చూసుకొని ఏదో లోకంలోకి గంతులు వేసింది. మళ్లా అంతలోనే సిగ్గుతో కుంగిపోయింది.

నాన్నగారు అమ్మను పిల్చేరు. అమ్మ తనను తీసుకువెళ్లింది. పెండ్లి చూపులయిన మరో యిరవై రోజుల్లో యీశ్వర్రావుతో కాపరం చేయటానికి పట్నం వచ్చేసింది. ఆ వుగాది మొదటి వుగాదిపండగ ఎంత సంతోషంగా, కలివిడిగా జరిగింది? ఆ యేటి పండుగలన్నీ బాగానే జరిగేయ్. మరుసటేడు వుగాది రోజుల్లో పాప కలిగేడు. పాప చిరునవ్వుల్లో, తెలియని తీయని భాషల కబుర్లలో ఎంతో వుత్సాహంగా, సుఖంగా గడిచింది సంసారం.

కానీ రేపటి వుగాది పాపకేనా బాగుంటుందా? సంతోష మిస్తుందా?...జగతి ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరయి యీశ్వర్రావుతో కలిసిపోయింది శరణ్యంగా.

తెలతెలవారుతూంది. కాకులు అరుస్తున్నాయి. కోడికూత వినవస్తోంది. జగతి విన్నాది. అవన్నీ పాతవే. నిన్నటి జీవిత రీతుల ఛాయలే అనుకుంది.

సూర్యుని వెలుగులు ప్రపంచంలోకి కమ్ముకువస్తున్నాయి. ప్రాగ్దిశనుంచి. మందమారుతం వీస్తోంది. జగతి అధ్యాత్మరామాయణ కీర్తనలు, గజేంద్రమోక్షం, పాటలు, కుచేలుని దీనచరిత్రగీతాలు జ్ఞప్తికి వస్తున్నాయి ఈశ్వర్రావుకు. కానీ అవన్నీ నిన్నటి జీవితాన్నే అనుకరిస్తున్నాయి. రెండు నెలలనుంచీ జరుగుతున్న దుఃఖభాజనమైన జీవితయాత్రను అనుసరించేవిగనే రూపిస్తున్నాయ్. అయినా యీ ప్రభాతం కొత్త జీవితాన్నందించకూడదూ? యీ వెలుగు నూత్న జీవితంలో సుఖప్రదపూతుందేమో అనుకున్నారిద్దరూ. పాప మేల్కొన్నాడు. జగతి గుండెమీదకు తీసుకొని పాలు కుడిపింది. ఈశ్వర్రావు పాపను ముద్దాడేడు.

*   *   *   *

2

పది గంటలూ - పదకొండు గంటలూ కొట్టింది పొరిగింటి గడియారం. భర్త యింటికి వచ్చేజాడ లేదు. పిల్లవాడు ఆకలికి చుట్టుకుపోతున్నాడు. గతరాత్రికూడా సరైన తిండి లేదు - ఏడవటం సాగించేడు.

పన్నెండుగంటలు వినిపించేయి.

'పాపకయినా పండుగవుతుందా.....'

జగతికి మనసంతా అల్లకల్లోలమయింది. పెనిమిటి ఎక్కడ తిరుగుతున్నారో? ఎవర్ని యాచిస్తున్నారో? ఏ విధానంతో యీ రోజు తిండి ఆర్జిస్తారో!!

ఈశ్వర్రావు ఉదయానే యింటినుంచి వెళ్లిపోయేడు జీవనోపాధిని అన్వేషించడానికి. అతనికున్న కొద్దిమంది స్నేహవర్గం అతన్ని చీదరించుకున్న స్థితికి వచ్చేరు. అయిదురోజులై గడ్డం చేసుకోలేదు. స్వయంచాకలత్వంలో నెల్లాళ్ళయి వుంటూన్న బట్టలు కళాకాంతి లేక మాసికూడా వున్నాయి. ఈశ్వర్రావు ఆకారంకితోడు మనసుకూడ మసిబారిపోయింది. అతడు ఏ క్షణంలో సర్వత్రా మసి అయే స్థితికి వస్తాడో అన్నట్టు రూపిస్తోంది.

అయినా ఈశ్వర్రావు బ్రతికివుండాలనే కోరతాడు. తన భార్య, బిడ్డ, లోకంలో ఎన్నో అనుభవించవలసివుందనే విషయం అత డెన్నడూ మర్చిపోడు. జీవితంలో ఏదోనాడు ఒక ఆకస్మిక సంఘటనతో తన

(26-వ పేజీ చూడండి)

★ సినిమా కథలు ★

విడుదలఅయ్యే ప్రతిచిత్రాన్నీ పోనివ్వకుండా చూసేవారికీ విమర్శనాదృష్టి కొంత తక్కువగా కలవారికి "చూసిన కథే మళ్ళీ చూస్తున్నట్టుంటుంది" అనిపిస్తుంది. కొంత విచక్షణ కలవారికి ప్రతి చిత్రనిర్మాతా ఇతర చిత్రాలలోనుంచి పాటలతోబాటు పాత్రలూ, సన్నివేశాలూ కూడా కాజేస్తున్నారా అనిపిస్తుంది. మొత్తంమీద సినిమాప్రేక్షకుల కందరికీ కలిగే భావం ఏమంటే సినిమాచిత్రాలకు పనికివచ్చే పాత్రలూ, సన్నివేశాలూ చాలా పరిమితంగా ఉన్నాయనీ, ఎవరు ఏ చిత్రం తీసినా వాటినే చీట్లపేక కలిపినట్టు కలిపి పంచాలనీనూ.

నిజానికి ఈ తప్పు సినిమాకళది కాదు. గడచిన 20 ఏళ్లలో సినిమాకథలలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఎన్నో కొత్తరకాల సన్నివేశాలూ, పాత్రలూ తెరఎక్కాయి. అయినప్పటికీ ఎప్పటికప్పుడీ భావం—సినిమా చిత్రనిర్మాతలు కథలకోసం తడుముకుంటున్నారన్న భావం—ప్రేక్షకులకు కలుగుతూనే వస్తున్నది. కొత్త తారలను సృష్టించడానికీ, కొత్తకథలు తీసుకోవడానికీ, కొత్తపంథా తొక్కడానికి సాహసం చాలిన నిర్మాతలు కొద్దిమందే ఉండడమూ, మిగిలినవారు ఆ సాహసవంతులను అనుసరించడమూ దీనికి కారణం.

అయినప్పటికీ—

ప్రొడ్యూసర్లంతా సాహసవంతులే అనుకున్నా, సినిమాచిత్రాలకు ఏ కథఅయినా పనికివస్తుందని ఎవరూ అనలేరు. ఎట్టి సంఘటనలూ లేకుండా కేవల మానసిక సంఘర్షణతోగాని, సంభావణలతోగాని కథలు రాయవచ్చు. అటువంటి కథలు సినిమాకు పనికిరావు. సంకుచిత వాతావరణంలో కలిగే ప్రత్యేక సన్నివేశాలతో కూడిన కథలు సినిమాకు పనికిరావు. అచ్చగా పిల్లలకేగాని, ఆడవాళ్ళకేగాని, మగవాళ్లకేగాని సంబంధించిన కథలు కూడా పనికిరావు.

అయితే సినిమాచిత్రాలకు పనికివచ్చే కథలకుగల అర్హత లేవి?" ఈ కథ సినిమా చిత్రం తీయడానికి పనికివస్తుంది," అని చిత్రనిర్మాతలుగాని, పైవాళ్లుగాని తెలుసుకోవడం ఎలాగు?

సినిమాకథయొక్క మంచిచెడ్డలను రెండు భిన్నదృక్పథాలనుంచి అంచనా కట్టవచ్చు. ఒకటి చిత్రనిర్మాతయొక్క దృక్పథం, రెండవది సినిమాప్రేక్షకుల దృక్పథం. ఈ రెండు దృక్పథాలూ కొంతవరకు ఒకదానితో ఒకటి కలవడానికి అవకాశం ఉంది. కాని పూర్తిగా కలవడం సాధ్యంకాదు. అయితే ఈ రెండు దృక్పథాలూ సమన్వయం అయి తీరాలి. లేకపోతే చాలా చిక్కున్నది.

ముందు చిత్రనిర్మాతదృక్పథం తీసుకుందాం. చిత్రనిర్మాతకు ప్రధానంగా ఉండే ఆశయం వ్యాపారం; సంఘసేవా, కళాసేవా మొదలైనవి అప్రధానంగాఉంటే ఉండవచ్చు. ప్రధానఆశయానికీ, అప్రధాన ఆశయాలకూ సమన్వయం కుదిరితే మంచిదే. కుదరకపోతే ప్రధానాశయాన్ని పాటించి అప్రధాన ఆశయాలు వదులుకోవలసి వస్తుంది, అందుచేత మనం వాటిని పాటించ నవసరంలేదు.

సినిమాకథను కేవలం వ్యాపార వస్తువుగా చూసినట్లయితే దానిలో ఉండవలసిన ముఖ్యమైన లక్షణం విరివిగా అమ్ముడుపోవడం. అమ్ముడుపోయే కథ అన్న గ్యారంటీ ఉన్నప్పుడు చిత్రనిర్మాతకథను స్తనశల్యపరీక్ష చేయనవసరంలేదు.

కాని చిత్రనిర్మాణంలో రెండు వ్యాపారఘట్టాలున్నాయి. ఇది మామూలు వర్తకంలోలాగా కొన్నసరుకులు కొన్నట్టే విక్రయించి మధ్యలాభం పొందడంకాదు. చిత్రనిర్మాత తాను విక్రయించే సరుకు తానే అమ్ముకోవాలి. చిత్రాన్ని విక్రయించిపెట్టే డిస్ట్రిబ్యూటరుంటాడుగాని అతగాడు కేవలం కమిషను ఏజెంటు, దాని మీద లాభనష్టాలకు పూచీపడడు.

ఇది జ్ఞాపకం ఉంచుకుంటే చిత్రనిర్మాడి సినిమా కథను ఉత్పత్తికి పనికివచ్చే ముతపదార్థంగా భావించి దాని బాగోగులు పరిశీలించాలి. ఏమిటి బాగోగులు?

చిత్రం తయారుచెయ్యడానికయే ఖర్చు ఋణనిర్మాతదృష్టిలో ప్రధాన విషయం. ఏ మూడు లక్షలతోనో ఖర్చు సంక్షేపించుకుందామనే నిర్మాత ఏరుకొనే కథలకూ, ఏడెనిమిది లక్షలు పెట్టి ఇతర చిత్రాలతో పోటీ చేద్దామనే నిర్మాత ఏరుకొనే కథలకూ వ్యత్యాసం ఉంటుంది. డబ్బు హెచ్చుగా ఖర్చుచేయదలచిన చిత్రనిర్మాత, పేరుపడ్డ నటీనటులను బుక్‌చేసి వారికి పనికివచ్చే పాత్రలుగల కథను తీసుకొంటాడు. కథలో మంచి మంచి సెటింగులకూ, పాటలకూ, నృత్యాలకూ, దుస్తులకూ అవకాశాలుండేలాగు చూసుకుంటాడు. ఖర్చు సాధ్యమైనంత తేలికలో పోనివ్వదలచినవాడు ఎన్నుకొనే కథలోని వాతావరణంలో పెద్ద సెటింగులుగాని, దుస్తులుగాని, పెద్ద ఎత్తున పాటలుగాని అవసరంలేకుండా చూసుకుంటాడు. కథలోని పాత్రలు వస్తుతహా ఆకర్షణ కలవై ఉండి, ఒకమాదిరి నటులు నటించినా సన్నివేశాలు సులభంగా రక్తికట్టేలాగు ఉండేటట్టు చూసుకుంటాడు.

చిత్రనిర్మాత, సహజంగా, ప్రేక్షకుల అభిరుచులను పాటించకుండా ఉండలేడు. ఇంతకుముందు చెప్పిన విషయాలు అచ్చగా చిత్రనిర్మాణానికి సంబంధించినవి. ఇది చిత్రంయొక్క విజయానికి–అమ్మకానికి–సంబంధించినది; అయినా చిత్రనిర్మాణాన్ని నిర్ణయించేది. ఉదాహరణకు: ఒక చిత్రనిర్మాత కేవలం స్త్రీలను ఆకర్షించే చిత్రంతీసి తద్వారా డబ్బు సంపాదించ యత్నించవచ్చు; మరొక చిత్రనిర్మాత ఆబాలగోపాలన్నీ ఆకర్షించే జానపద గాథ తీయవచ్చు! ఇంకొక చిత్రనిర్మాత పల్లెటూళ్లవారిని ఆకర్షించే చిత్రంతీసి "డేరా"లలో కూడా చాలా డబ్బుచేసుకుందామని ఆశించవచ్చు. "అందరు చిత్రనిర్మాతలూ అన్నిరకాల సినిమాప్రేక్షకులనూ ఆకర్షించడానికి ప్రయత్నించరా?" అని అడగవచ్చు. అటువంటి ప్రయత్నం ఎప్పుడో తప్ప సఫలం కాదు. "గుణసుందరి"లాగా స్త్రీలకొరకే ఉద్దేశించిన చిత్రమూ, "పాతాళభైరవి"లాగా చిన్నపిల్లలకొరకు ఉద్దేశించిన చిత్రమూ, "పల్లెటూరిపిల్ల" లాగా పల్లెటూళ్లప్రజలనే అకర్షించడానికి తీసిన చిత్రమూ కూడా విజయం సాధించగలవని మనం చూశాం. ఇవిగాక ఇంకొకనాలుగో పద్ధతి కూడా ఉన్నది. చిత్రనిర్మాణం చాకలో తేలిపోతే కేవలం మంచి అభిరుచులుగల ప్రేక్షకులకొరకు కూడా చిత్రం తీయవచ్చు. ఇటువంటి చిత్రం పెద్ద లాభాలు గడించకపోయినా చిత్రనిర్మాతకు కీర్తితెచ్చిపెట్టడంతోబాటు ప్రేక్షకుల అభిరుచులను ముందుకు తీసుకుపోతుంది. "షావుకారు" ఇటువంటి చిత్రం. ఇది గల్లాపెట్టెలు పగలగొట్టిన చిత్రం కాదు. కాని అనేకచోట్ల ఈచిత్రం నడిచినప్పుడు పై తరగతులు నిండి, కింది తరగతులు ఖాళీగా ఉండడం జరిగింది. అందుచేత ఈచిత్రం తన డబ్బు తాను ఎట్టి ఆర్భాటమూ లేకుండాతెచ్చుకొని, 1950 ఉత్తమచిత్రం అనికూడా అనిపించుకుంది. అయితే ఈచిత్రం తీసినవారు సొంత

డియోగలవారు. అందరికీ ఇటువంటి తాలు తీసే అవకాశం లేదు.

ఒక్క విషయం స్పష్టమవుతున్నది. "ఫలానికథ మనకు పనికివస్తుందా, లేదా?" అన్న విషయాన్ని చిత్రనిర్మాత "సినాప్సిస్" దశలోనే తేల్చుకోగలడు. సినాప్సిస్ అంటే కథాసంగ్రహం. సినిమా కథకు ఇది అంకురదశ. ఈ దశలోనే ఫిల్మ్ తీయడానికి ఎంత ఖర్చయేదీ, దీనికి ఎటువంటి సెట్టింగులూ, హంగులూ, అట్టహాసమూ కావలసివచ్చేదీ, అది ఏ రకం ప్రేక్షకులను ఆకర్షించేదీ, అందులో ఎటువంటి నటీనటులు కావలసివచ్చేదీ మొదలైన విషయాలు సులువుగా తేలిపోతాయి. ఆ తరవాత కథలో జరిగే పరిణామాలు తత్సంబంధమైన నిపుణులకు వదిలివేసి చిత్రనిర్మాత తనపని తాను చూసుకోవచ్చును.


అనుభవమూ, ఆలోచనా లేని చిత్రనిర్మాతలు ఈవిషయం గ్రహించక ఒకేసారి నాలుగైదు కథలకు పూర్తిగా ట్రీట్మెంటు తయారుచేయించి ఏది తీయాల్లో తెలియక తికమకపడతారు. ఒక్కొక్కదాన్లో ఒక్కొక్క ఆకర్షణ కనపడితే తామే ఆ ఆకర్షణలలో చిక్కుకుపోయి వ్యాపార దృష్టి కోల్పోయి నష్టపడతారు. కొందరు కొందరు అన్ని రకాల ఆకర్షణలనూ ఒకే కథలో చేర్చడానికి ప్రయత్నించి-అంటే తాము చూసే ప్రతి చిత్రం నుంచీ ఏదో ఒక 'ఐడియా' తెచ్చి చిత్రంలో చేర్చి-ఎందుకూ పనికిరాని, ఏ నిపుణుడూ ఆమోదించలేని 'చెత్త' తయారుచేసి ప్రేక్షకులముందు పెడతారు. ఇటువంటి 'చెత్త' సరుకు చాలా చూసిఉన్నాంగనక ఉదాహరణలు అనవసరం.

ఇక ప్రేక్షకుడి దృష్టి నుంచి మంచి సినిమాకథ ఇట్లా ఉండాలన్న సమస్య మిగిలి ఉంది. "ఇటువంటి కథ మాకు కావాలి" అని సినిమా ప్రేక్షకులు ఎప్పుడూ అడగరు. "ప్రేక్షకులు ఇటువంటి కథలే గాని చూడరు" అన్న భావం చిత్రనిర్మాతల ఊహలో మాత్రమే జనిస్తుంది. నిర్మాతల ఊహాలు తమ సన్నిహితానుభవంలో ఏర్పడి, ఆ అనుభవాన్నిబట్టే మారుతూంటాయి. నాలుగు పురాణచిత్రాలు వరుసగా విజయం సంపాదించి, ఒకటి రెండు సాంఘికచిత్రాలు దెబ్బతిన్నరోజుల్లో, ప్రేక్షకులు పురాణచిత్రాలు తప్ప చూడరన్న ఊహ అములులోకి వచ్చింది. ఇది జరిగి ఎంతో కాలం కానప్పటికీ ఇటీవల పురాణచిత్రం తీసినవాడే లేడు. జానపద చిత్రాలు వరసగా లాభాలు గడించేసరికి నిర్మాతలు, ప్రేక్షకులకు జానపదచిత్రాలే కావాలని ఊహించారు. మళ్లీ జానపద చిత్రాలు నాలుగైదు దెబ్బతిని "జీవితం", "సంసారం" విజయం సాధించేసరికి, గబగబా నాలుగు సాంఘికచిత్రాలకు ప్రారంభోత్సవాలు జరిగాయి. ఇంతలో "పాతాళభైరవి" వచ్చి బాగా నడిచేసరికి చిత్రనిర్మాతలు సంకటంలో పడ్డారు.

ఈ ఊహాగానాలు వదిలివేస్తే సినిమా ప్రేక్షకుడు తనను ఆకర్షించి ఆనంద మిచ్చే ఏ చిత్రాన్నయినా చూస్తాడు. అంటే దశలో-సినాప్సిస్ దశలో-సినిమాకథ ఉండే స్వరూపంతో సినిమాప్రేక్షకుడికి ఎట్టి సంబంధమూ లేదన్నది స్పష్టంగా గుర్తించాలి. సినిమాప్రేక్షకుణ్ణి ఆకర్షించి ఆనందపరిచే లక్షణాలన్నీ సినిమాకథకు పరిణామ దశలలోనే ఏర్పడతాయి. ఈ లక్షణా లేమిటి?

సినిమా-చిత్రంతాలూకుకథ తన జీవితానికి విలక్షణమైనదైతే ప్రేక్షకుడు ఆ చిత్రంలో వినోదమూ, వింత అనుభవాలూ, కృత్రిమానందమూ ఆశిస్తాడు. అటువంటి చిత్రంలో పాత్రలుగాని, సన్నివేశాలుగాని స్వాభావికంగా ఉండనవసరం లేదు. అయినప్పటికీ ఆ కథ తనకు ఒక అనుభూతిగా ఉండాలి. ఆ అనుభూతి తనలో ఉన్న చైతన్యాన్ని స్పందించాలి. ఆ స్పందనం ఎంత దూరంగానైనా తన నిత్య జీవితానికి అంతో ఇంతో వికాసం కలగచేయాలి.

అట్లాకాక సినిమాకథ తన వాస్తవజీవితానికి ప్రతిబింబమైనట్లయితే అది తన అనుభవాన్ని ఖండించరాదు, అవమానించరాదు, తన ఆశయాలను గౌరవించి వాటి విజయాన్నీ, దానితోబాటు తన జీవితాన్నీ ఒక అడుగు ముందుకుతీసుకుపోయే ఆశ రేకెత్తించి తనలో వాస్తవమైన ఆనందం చేకూర్చాలి. ఈ సినిమాకథ తన ఆశలను రేపి, తన నిత్యజీవిత పోరాటాన్ని బలపరిచి తాను కోరే సాంఘిక న్యాయాన్ని పూర్తిగా సమర్థించి, తనచైతన్యాన్ని



'దీక్ష'లో శేషమాంబ, సుధ.



[illegible]

★ కె. వి. రావు ★

ఆశాజీవులు

(22-వ పేజీ తరువాయి)


జీవనం పసిడిపూలతో పరిమళిస్తుందని ఊహిస్తాడు.

తనూ స్వతంత్ర భారత పౌరునిగా, వ్యక్తిత్వం కలవానిగా ప్రపంచంలో గౌరవింపబడగలనని ఆశిస్తాడు.

ఆ ఆశాజీవి ధనవంతు లిళ్లల్లో కలకల్లాడే పుగాది తనింటికి కొంతైనా తెచ్చుకొని ఆనందించా లనుకున్నాడు. కానీ లక్ష్మీ కటాక్షం కల్గలేదు. ఉదయం అరుమండీ పన్నెండింటివరకూ తిరిగేడు - తనపక్షం ఎవరూ లేరు. చావ సిద్ధంగా వున్నవార్ని బ్రతికించాలని బహువిధాల బేజారయే యీ మనుష్యులు బ్రతికివుండి చచ్చిపోవలసే పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు కొద్దిగా చేయూత యివ్వండంటే పలకరే! అనుకున్నాడు -

ఊరంతా పర్యటించేసేడు. ఎక్కడైనా ఒక్క పరిచయ కంఠం వినిపించదా అని ఏదో ఒక పరిచయముఖం కనపడదా అని ఆశించేడు. ఈవల దక్షిణపు చివర 'పెర్రీ' నుంచి వుత్తరపు చివర దొంపపర్తివరకు కాళ్లరిగినట్లు నల్వంకల దృష్టిపారిస్తూ ప్రయాణించేడు. కానీ అతని ఆశలన్నీ అలాగే వుండిపోయేయి. ముఖం పాలిపోయింది. శరీరం వాడిపోయింది. చైతన్యం కుంటుపడింది.

పొరుగావిడ బిడ్డకు భోజనం పెడ్తానంటే జగతి సంకోచించింది. బిడియపడింది. ఆత్మగౌరవానికి భంగం కలుగుతుందేమో అని సంకోచించింది. పొరుగామె మాటాడలేక యింట్లోకి పోయింది.



పాప ఆకలి అంతకంతకు ఎక్కువయింది. పాప ఏడుపు పొరుగు గృహిణి వింటూ సహించలేకపోయింది. కిటికీలోంచి తొంగి చూసింది. జగతి పెరటివసారాలోంచి భర్త జాడకై ప్రక్కరోడ్డంతా కలియచూస్తోంది. పాపను ఎత్తుకు వెళ్లింది. పరిచయమున్న పాప పొరుగమ్మ యింటి నుంచి అయిదు నిముషాల్లో తిరిగివచ్చేసి యింట్లో దూరేడు.

జగతి మాతృహృదయం పదేపదే తపన పడుతున్నది బిడ్డ ఆకలికోసం. 'పోనీ పొరుగావిడతోనే చెప్పి...'మన సొప్పలేదు - యింతలో పాప జగతి దగ్గరగావచ్చి కొంగు పట్టుకొని నిశ్శబ్దంగా నిల్చున్నాడు. పాప యింత అచనంగా నిలుచోడం సంభ్రమం కొల్పింది జగతికి. పాపను ఎత్తుకొని పాప నిండుగా వుండడం చూసి గ్రహించేసింది.

ఆమె ఒక్క వూపున యింట్లోకివచ్చి ప్రక్కమీద చేరబడి బోరున ఏడ్వసాగింది. జగతిఏడుపు పాప కేమీ అర్థంకాలేదు. జగతిపాపను కౌగలించుకొని క్రుంగిక్రుంగి ఏడ్చింది.

పాపకోసం బతుకుతుంది. తనను అమాయకంగా మనసారా ప్రేమించే తన ప్రియునికోసం జీవిస్తుంది.

తను పండుగనాడు సమస్త ధనిక సంతతులు, గృహిణులు అలంకరించుకొన్నట్లు, అనుభవించినట్లు కోరుకోలేదు; కనకాంబ్రాలు, మల్లెలు, సన్నజాజులు తలలో తురుముకొని కులుకుదామనుకోలేదు; అందమయిన కొత్తచీరలు కట్టి ఒయ్యారపు నడకలతో విహరిద్దామనుకోలేదు; పంచదార పాయసాలతో, జిలేబీ లాడూలతో, వివిధ భక్ష్యాలతో కుత్తుకబంటా తిని నిద్రపోదామనుకోలేదు.

తనపాపకు కావలసిన భోజనం, భర్తకు, తనకూ నిరాడంబరమనని భుక్తి-అంతే. పండుగనాడు తన యీ కనీసపు అవుసర కోరికలైనా కోరడం అనుచితం కాదు -

జగతి విచారించి విచారించి అలా ఆకలితో పాపను పక్కలో పరుండబెట్టకొని నిద్రపోయింది.

సాయంకాల మయింది. మరి కొంతసేపట్లో చీకట్లూ ఆవరించేయ్. జగతికి తెలివి రాలేదు-ఈశ్వరావుకూ యింటికిరాగల తెలివి కలిసిరాలేదు-

ఈశ్వరావు మధ్యాహ్నం రెండుగంటల వేళప్పుడు మెలకువ తెచ్చుకున్నాడు తనుటర్నరు సత్రములో వున్నట్టు - కడుపంతా కాళీగా వున్నట్టు. లేస్తే ముఖం జుమాలుమంది. మెల్లిగా చేరువలోవున్న కొళాయి కుద్దవెళ్లి ముఖం కడుక్కొని కడుపునిండా నీళ్లుత్రాగేడు. సత్రపు గేటు దాటి మెయిన్ రోడ్డెక్కేడు - సైకిల్ రిక్షాలు, లాగుడు రిక్షాలు, వాహకులు, వాహనాలు అంతా తన కేదో ప్రబోధిస్తున్నట్టు భావించేడు— వెళ్లి వెళ్లి ఏడెనిమిది రిక్షాలున్న ఒక యింటి ముంగిలిలో ఆగేడు. 'ఏయ్! ఏం కావాలి? సైకిల్ రిక్షానా? మామూలుదా? "యీ మాటల్తో తనకు చైతన్యం కల్గింది. ఎందుకో సంకోచించేడు. అయినా క్షణంలో చిన్నతనపురోజులు సైకిల్ ఫీట్లు, పోటీల అనుభవాలు తలలో మెదిలి "సైకిల్ రిక్షాయే" అన్నాడు. "అద్దె రోజుకు రెండున్నర తెలుసా?" అన్నాడు యజమాని.

ఈశ్వరావు తన ఎడ్రసుచెప్పి, తగిన హామీయిచ్చి సంతకంచేసి రిక్షా పుచ్చుకున్నాడు. కొంచం తొక్కడం నలిగిం తర్వాత రిక్షా సైకి లెక్కి రోడ్డుమీద పడ్డాడు.

తనలో తను నవ్వుకున్నాడు. (ఏడవ

పెంచాలి. ఈరకంకథలో వాస్తవికత లోపించరాదు. కథతాలూకు పాత్రలూ, సన్నివేశాలూ, సంభాషణలూ, మనస్తత్వాలూ వాస్తవికంగా ఉండాలి. వాస్తవ జీవితంలో ప్రచ్ఛన్నంగాఉండే సాంఘికాభ్యుదయశక్తులు సినిమాకళా వాస్తవికత ద్వారా ప్రత్యక్షం చేయబడాలి.

సినిమాకథలో ఈ ధర్మం లోపించకుండా ఉంటే ప్రేక్షకులు చిత్రాన్ని ఆరాధిస్తారు.

ఈ సందర్భంలో గమనించదగిన విషయమేమంటే, ప్రేక్షకుడు సినిమాకథలో కోరే అంశాలన్నీ కథాపరిణామానికి చెందినవేగాని మూలకథకు సంబంధించినవి కావు. సినిమాకథ జీవితానికి విలక్షణంగా ఉంటుందా, ప్రతిబింబంగా ఉంటుందా అన్న విషయంమటుకే "అండ" దశలో నిర్ధారణ అవుతుంది. ఎట్లాఉన్నా ప్రేక్షకుడికి ఒకటే. కాని ఇతర పరిణామాలు మటుకు ఈ రెండుపద్ధతులలో దేనికి తగినట్టు దాని కుండాలి.

ఇక్కడే సరిఅయిన సినిమాకథకుడి ప్రాముఖ్యం బయటపడేది. ప్రేక్షకులు జానపదచిత్రాలు కోరుతారా సాంఘిక చిత్రాలు కోరుతారా అన్న తత్వ విచారంలో పడ్డవాడు సినాప్సిస్ దశలోనే సినిమాకథయొక్క "గీత" చెలిపోతుందనే భ్రమలో కూడా పడతాడు. అటువంటి భ్రమే సినిమారంగంలో సరిఅయిన సినిమా కథకులు లేకుండా చేస్తున్నది. అనేక చిత్రాలు, మంచి నటులూ, ఇతర హంగులూ ఉండికూడా, దెబ్బతినడానికి సాయపడుతున్నది కూడా ఈ భ్రమే. ★

లేక). ఆకలి ఎన్ని తక్కువపనులైనా చేయిస్తుంది. బ్రతికి చెడ్డవాళ్ళయినా నిజంగా తెలివిగా యిప్పటికైనా యీ విధానంలోకి దిగేను. నేనేమీ పతన మవలేదు. ఈ సమయంలో యిలా జరగవలసిందే. అసహజమేమీ కాదు. కోటాన కోట్లతోటి ప్రజ ఈపాటి ఆదరువు, జీవనమార్గం లేక ఎన్ని తికమకలోపడి మలమలమాడుతున్నారు... అనుకున్నాడు.

రాత్రి పదవుతుంది. ఈశ్వర్రావెరుగును. కలతనిద్దరతో జగతి పాపను ప్రక్కలో పరుండబెట్టుకొని దిగులుగా కంటనీరు పెడ్తూ, తనకోసం ఎదురుచూస్తూ వుంటుందని.

తలుపు తట్టేడు. జగతి గబగబావచ్చి తలుపుతీసింది. ఆమె అమాంతం ఈశ్వర్రావును కౌగిలించుకుంది. "యీ పండుగన మీకు భోజనమయిన పెట్టనోచుకోలేదు. యింతవరకూ ఎక్కడున్నారు?" ఆత్రుతగా ప్రశ్నించింది.

ఈశ్వర్రావు నెమ్మదిగా అన్నాడు. 'చెప్తారా మన ఆశలు ఫలించేదార్లు వెతుక్కుంటూ వుండిపోయేను. పాప పడుకున్నాడా' అంటూ పెరట్లోకి వెళ్లి కాళ్లూ, చేతులూ కడుక్కొని బట్టలన్నీ విప్పి లుంగా కట్టుకుని కూర్చున్నాడు. జగతి దగ్గరగా వచ్చింది. 'అదుగో ఆ నాబట్టలు అందుకో' జగతి అందించి ఈశ్వర్రావు కళ్లల్లోకి పరిశీలనగా చూస్తోంది.

"అయ్యో! ఎంత చిక్కిపోయేరు. చాలా బడలికగా వున్నట్టుంది. ఏమైనా తిన్నారా?" అని అడిగింది. యింతలో ఈశ్వర్రావు జేబులోంచి గుప్పెటితో చిల్లరతీసి లెక్కపెట్టసాగేడు. జగతి నేత్రాలు విప్పారేయి. మనసు వుప్పొంగింది. "ఎక్కడివి?"

'చెప్తా' పేంటుజేబులో అరటిపళ్లూ, బిస్కత్తులు తీసేడు. "ఇవిగో యివి మొదట తిందాం పంచదార రెండణాల పొట్లాలు తెచ్చేను. నీళ్లలో కలుపుకొని తాగుదాం. యీ పండుగనాటి విందింతే-"

లభ్యమయినదాన్ని అనుభవించే సుద్దేశంతో జగతి మారుప్రశ్న వెయ్యలేదు. పాపను లేపుదామనుకున్నాడు ఈశ్వర్రావు. పాప తిని పడుకున్నాడని నచ్చచెప్పింది. పొట్లాలు సముదాయింపుకువచ్చిన తరువాత యీశ్వర్రావు చెప్పేడు.

'నాకో కొత్తనౌఖరి దొరికింది. రోజువారీ డబ్బు యిచ్చేస్తూవుంటారు. రూపాయికి తగ్గక మూడు రూపాయలవరకూ కిట్టూంటుంది పనిబట్టి.'

'నిజంగా! వుద్యోగమయిందా అదృష్టం! మన ఆశలు అడియాశలు అవలేదు. మనం జీవిద్దాం. మీ ఉద్యోగం జాగ్రత్తగా కాపాడుకోండి. మన ఆశలన్నీ అదివుంటేనే' ఉంటుంది.

'నీకా భయం అక్కరలేదింక. రేపటినుంచీ పాపకూ, మనకూ తిండికి లోపం రాదు కాని నేను పూర వుదయాన వెళ్లి సాయంకాలం రావాలి. ఒకప్పుడు రాత్రులే పనిచెయ్యాలి. మరొకప్పుడు రాత్రీ పగలూ పని చెయ్యాల్సి వుంటుంది.'

'అఁ. మీ రింతలా కష్టపడిపోతే ఆరోగ్యం చెడిపోదూ?' కష్టంగా అంది.

'ఏం చెడిపోదు. చెడినా పర్వాలేదు. బ్రతకటానికి డబ్బు కావాలి. డబ్బుకోసం పని చెయ్యాలి. పనికోసం యావచ్ఛక్తీ ధారపొయ్యాలి. ఆశక్తి వున్నన్నాళ్లు మనం తిండీ గుడ్డా కలిగి బ్రతకగలం కదా. శక్తి అయిపోతుంది. అప్పుడెలాగా సంపాదించనక్కర్లేదు' వ్యంగంగా తనలోని బాధను ప్రస్ఫుటించేట్లు అన్నాడు.

జగతి ఆ మాట లర్థంచేసుకోలేదు. 'ఏం చేస్తాం! ఏదోలా మొదట బ్రతకటానికి కావలసింది ఆర్జించండి' అంది గత్యంతరం లేక.

జగతి బొంత పరచింది. ఈశ్వర్రావు మౌనంగా పక్కమీద వాలి రేపటి నౌఖరీ గురించి ఆలోచిస్తున్నాడు. చాలా విచిత్ర జీవనం! బ్రతకడం లోకంలో ఎంత కష్టం! అనుకున్నాడు తనలో. అయినా అతని ఆశలు, ఆలోచనలు కొంచం స్థాయికి వచ్చేయి.

జగతి మనసంతా తీయని కోరికలతో, వూహల్లో పడింది. జీవనోపాధి లభించింది. తన పాపకు కొత్త చొక్కాలు కుట్టించవచ్చు. తన పెనిమిటి, తను మంచిబట్టలు కట్టుకోవచ్చు. ముఖ్యంగా కడుపునిండా తిండి తినవచ్చు అంటూ వేడుక పడసాగింది. రేపటినుండీ జీవితం బాగుంటుందని మైమరిచేరిద్దరూ. ఒకరి కొకరు చేరువకు వచ్చి కౌగిలించుకున్నారు. జగతి ఈశ్వర్రావును ముద్దాడింది. ఈశ్వర్రావు జగతి గుండెల్లో ముఖముంచి ఆమె బాహువుల్లో యిమిడిపోయేడు.

ఈశ్వర్రావు అలాగే నిద్రపొయేడు. చాలా రాత్రయింతర్వాత పాప మంచినీళ్లకు ఏడ్చేడు. జగతి లేచి నీళ్లిచ్చి నిద్రపుచ్చింది. తన గుండంతా చెమ్మగావుంది. చెయ్యితో తడిమిచూసింది. చీర తడిసివుంది. ఆమె చీర ఆ భాగంలో తడిసివుండటానికిగల కారణం క్షణంలో గ్రహించగలిగింది. కానీ యీ నాటిమహద్భాగ్య లాభోత్సవసందర్భాన తన ప్రియుడు యింతలా ఎందుకు కన్నీరు కార్చాడో వూహించనైనా లేకపోయింది.

ఉదయం పెందరాడే ప్రయాణమయేడు వీధిలోకి. జగతి చేతిలో రెండు రూపాయలుంచేడు. 'మీరు హోటల్లో కాఫీ తాగుతారుకదూ. అన్నట్టు మరిచేను ఏం వుద్యోగమన్నారు' గభాల్న ప్రశ్నించింది. ఈశ్వర్రావు కళ్లల్లో నీళ్లు తిరిగేయి. ప్రక్కతిరిగి తన బాధను,కన్నీటిని ఆపుకొని 'వుద్యోగం ఏదైతేనేం?......ఒక కంపెనిలో......' అంటూ తిరిగిచూడక గుమ్మం దిగేడు.

'అఁహాఁ' అంటూ సంతృప్తిపడింది ఏదో భావించుకొని—

రేపైనా బాగుండవచ్చనే ఆశలతో కుటుంబస్థులు జీవిస్తారు. ఇవాళ భారత ప్రజాసామాన్యమంతా యిలాగే జీవించాలి. మరి వేరే గత్యంతరం లేదు. అంతే. జీవనమార్గం ఎట్లాంటిదైతేనేం?? ★

"ఏ సమస్యనైనా అనుకూలం గానూ, ప్రతికూలంగానూ చర్చించడానికి వీలుంది."

"అవును. ఏదైనా నీ కొకటే అయినప్పుడు."

కథానిక:

వానవెలిసింది

★

శ్రీ ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

విపరీతమైన వర్షాలు. అందరూ ఖాళీ వాన వస్తుందేమో అని భయపడ్డారు. ఏరుల్లాగ పారుతున్నాయి వూళ్లో వాగులు. కొంచెం పొలిమేర దాటితే యెటు చూసినా సముద్రంలాగ కనిపిస్తోంది. కొట్టుకుపోయిన పశువులు అంతేలేదు. ఇక గ్రాసము సంగతి చెప్పేదేముంది. తిండికి గింజలు అట్టే పెట్టుకుంటే అవి కాస్త గంగ పాలయినాయి. ప్రతీవాళ్లు ఒకటే గోల. ఏ కొంప చూసినా నీటిమయం. చెదురు వాటుగా నాలుగు మేడలుమాత్రం వున్నాయి ఆ వూళ్ళో. ఆ మేడల్లో కూడ వర్షపు ధారే. ఇక మంచువా కొంపలమాట చెప్పేదేముంది. అందులో వీరాస్వామిది మంచువా యిల్లే. పెద్ద రైతు అవటంవలన, వీరాస్వామికి ఎనిమిది జతల యెడ్లు, నాలుగు దున్నలు, యింకా ఆవులు, గేదెలు వున్నాయి. అన్నిటిని ఆ పెద్ద చావిడిలో నే కట్టేశాడు. ఆ చావిడి కాస్త కూలుతుందేమొ యీ వాన సామాన్యంకనకనా, అన్యాయంగా పశువులప్రాణం మనం తీసిన వాళ్లం అవుతాము అని పశువులనన్నిటిని విప్ప తీశాడు యీ వాన రావటంతోటే. ఆ వాన్లోనే పశువులన్నీ తిరిగినాయి. ఓ మూడి గేదెమాత్రం యీ వాన భరించలేక ఆ చావిడిలోనే కూలబడింది. వీరాస్వామి అనుకున్నట్లుగానే ఆ చావిడి కాస్త కూలింది. పాపం ఆ గేదె అరుపు వింటుంటే చుట్టుప్రక్కలవాళ్ల గుండెలు తరుక్కుపోయినాయి. బిడ్డ, గొడ్డు అన్నారు. పాపం అనేవాళ్లేగాని ఒక్కళ్లు బైటకు సాహసంగా వచ్చినవాళ్లు లేరు. ఎవరి ప్రాణం వాళ్లకు తీపి. వీరాస్వామి వెళుతుంటే, 'నీ వక్కడివల్ల యే మవుతుందిరా ఆ చావిడి యెత్తగలవా యేమిటి. దానికి ఋణం తీరిపోయింది. వెళ్లద్దు బాబూ' అని వాళ్ల నాయనమ్మ మందలించింది.

వీరాస్వామికి మొదటినుంచి బంధుప్రేమ యెక్కువ. 'బ్రతికున్నంతవరకే బంధుత్వము. తర్వాత నువ్వెవరో నేనెవరో. కావలసినంత పాడిపంట వుంది కదా. చేతి క్రింద పాలేళ్లు 'ఊ' అంటే పలుకుతారు. రుక్కమ్మనూ తీసుకువస్తాను పురిటికి పంపించు అత్తా అని బలవంతంచేస్తే 'సరే' అంది రామసుబ్బమ్మ మేనల్లుని మాటలు కాదనలేక. అన్ని హంగామాలతో నాలుగో పురుడైనా గంగమ్మను తీసుకు వచ్చాడు. చెల్లెలినే తీసుకువచ్చినవాడు కూతురి విషయంలో చెప్పేదేముంది. అందులో తొల్చూరేను. రుక్కమ్మనూ తీసుకు వచ్చాడు. అన్ని హంగామాలతో ఎవరు తీసుకొస్తారమ్మ ఆ వీరాస్వామి కాబట్టి నాలుగో పురుడైనా గంగమ్మను తీసుకు వచ్చాడట. ఆయన ప్రేమయెక్కడ; ఆయన యెక్కడ. 'మన రంగమ్మ అవుతేనా' అని ప్రక్క యింటావిడ అంటే 'ఆ, రంగమ్మ బ్రతుకు నా బ్రతుకు చెప్పాల్సిందే' అని ముఖం చిట్లించింది తోడుకోడలు.

వీరాస్వామికి తండ్రి లేడు. తల్లి జబ్బు మనిషి. నాయనమ్మ మంచంలో వుంది యెప్పుడు పిలుపు వస్తుందా అన్నట్టు. ఈ వర్షం ముందు 'అవతల యింట్లో ఓ అబ్బాయి పోతే ఆ చావు నాకు రారాదు. పండంటివాణ్ణి యెత్తుకుపోయినావు, అని యేడ్చింది. ఎంత పల్లెటూరు అయినా వీళ్ళందర్ని పోషించాలంటే యీ రోజుల్లో తల ప్రాణం తోకకు వస్తుంది. ఈ మధ్యనే రత్తమ్మ మొగుడు యింట్లో పోట్లాడి, చెప్పకుండా లేచిపోతే, ఆ చెల్లెల్ని కూడ తీసుకు వచ్చి యింట్లో పెట్టుకున్నాడు. తప్పుతుందా తల్లి తోడు అన్న తర్వాత. అదీగాక తాకిడి యెక్కువ. వచ్చే చుట్టాలూ; పోయే చుట్టాలూ మోహం అంటూ యేదైనా వుంటేనే. వాళ్ల అన్నయ్యకు యేముంది యీ జంఝాటన. పంచుకున్నాడు, వెళ్ళి బస్తీలో కాపరం పెట్టాడు. వీరాస్వామి వీరాస్వామి అంటూ అందరూ యీయన యింటికే వస్తారు. బస్తీ చుట్టాలు కనకనా, ఓ పూట వచ్చి రెండో పూట హోటల్లో భోజనం చెయ్యటానికి. పౌర్ణమి ముందు వచ్చారంటే అమావాస్య వెళ్ళేదాకా వుండాల్సిందే. ఈ మధ్యనే వాళ్ల పినతల్లి వినాయకచవితికి వచ్చి, నాగుల చవితికి యింటికి వెళ్లింది. నిండుకుండలు యెట్లా చెంబెడు నీళ్లుపోసి పంపిస్తావో వీరాస్వామి తండ్రి వెయ్యిదేవుళ్లకు మొక్కుకుంటున్నా అంటూ ఆ మంచంలోవున్న ముసలమ్మ ఒకటే గోల రోజు. వీరాస్వామికి అంత దిగులువుండేదికాదు యింత పెద్దవర్షము అత్తాత్తుగా రాకపోతే. ఇప్పుడేమి చేస్తాడు ఇంటినిండ గంపెడుజనం. బైట చూద్దామా పశువులు అల్లాడిపోతున్నాయి. ఏడాది గ్రాసం యేటిపాలయింది. రుక్కమ్మకు తొమ్మిదోనెల ప్రవేశించింది. గంగమ్మకు యివ్వాళో రేపో పురుడు వస్తుందనుకుంటున్నారు. పిలిస్తే పలికే దిక్కు లేదు. ఎవరి గొడవ వాళ్లది. మా కోళ్లన్నీ చచ్చినాయని. మా కొంప కూలిందని, మా ఆవు కనిపించటంలేదు, అంటే, మా గేదె కనిపించటం లేదని యీ వరసగావుంది. 'పోన్లే అమ్మ ఘటాలు తిన్నగావుంటే అదే పదివేలు. లేకపోతే యింత అడుక్కు తింటారు. దేశంమీద యెంతమంది లేరు. పోన్లే దొరికారుకదా యిప్పుడు కాకపోతే యింకాశేపటికి వస్తారు' అని ఓ తల్లికి ఓదారుస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యెవరి సహాయం యెవరికుంటుంది! వీరాస్వామి మొదటినుంచి దూరాలోచన కలవాడు కాబట్టి సన్నాలు రెండుపుట్లు పురి కట్టి మంచి బందోబస్తయిన కొట్లో పోశాడు. నలుగురం గలవాళ్ళం. ఇంట్లో పెద్దది ముసలమ్మ వుండే యెట్లా పోయి యెట్లా వస్తుందోఅని. ఆ వూళ్లో అందరికి వీరాస్వామి అంటె ఓవిధమైన గురి. పాపం ఆ వీరాస్వామి గడ్డివాములన్నీ కొట్టుకొని పోయినాయి, లేకపోతే మనకు గడ్డికి కరువా. ఆయన పోటితో లేదని యెరుగడుకదా పుణ్యాత్ముడు. ఇక భగవంతుడు రక్షించాలి. పాపం పురిటికి తీసుకువచ్చారు యిద్దర్ని అని జాలిపడ్డారు. వీరాస్వామి పెళ్లాంకూడ వీరాస్వామికి తగిందే. మగాడు యెంతమంచివాడైతే ఆడది యిట్టే మాతి విరిచిందంటే కొంప లంటుకున్నాయే. అందుకనేగా, యీమధ్య వీరాస్వామి, వాళ్ళ అన్నయ్య యింటికి వెళ్ళితే, రాక రాక తమ్ముడు వచ్చాడుగదా పల్లెటూరు నుంచి అని అవిచెయ్యి, యివి చెయ్యి అని యింట్లోచెప్పి, యిట్టే బజారు చూపించటానికి వెళ్లితే, యింటికి వచ్చేటప్పటికి యెక్కడ గిన్నెలు అక్కడ వున్నాయి. చచ్చినట్టు వంట ప్రారంభించారట, వచ్చినతర్వాత కాశీ కెళ్లినా ఖర్మం తప్పలేదన్నట్టు. ఇట్లా చేస్తావు అనుకోలేదు వదినా అని వీరాస్వామిఅంటే, అవును తలకాయ నొప్పితో చస్తున్నా నీ పెళ్లాంచేత చేయిస్తావుగామాలు, నాకా ఓర్పు లేదు

నాయనా అంటూ తోడుకోడల పగంతా అక్కడే వెళ్లబుచ్చిందిట. ఒక్కరెక్కన ఆ సుంకరమ్మ కోడి కూసింది మొదలు దీపాలు పెట్టేవరకు ఒకటే చాకిరి, నలుగురున్న కొంపేను, అంతా భూదేవి అన్నారు. పాపం అత్తగారు సుస్తీ మనిషేను. అయినా నేను పొయ్యిదగ్గర కూలబడితా, నాకు చేతయింది యింత వుడకేసి పడేస్తానమ్మ, నువ్వు పొయ్యిదగ్గరకురాక సుంకరమ్మ తల్లి నీ చాకిరి చూడలేకుండా వున్నా నువ్వెక్కడ మంచాన పడతావో అని నాకు భయంగా వుండే. రత్తమ్మను కదల్చి గెలవలేంకదా అంటూ వుండేది. అత్తయ్యా అంత బాధపడుతూ మీరు పొయ్యిదగ్గరకు రాకపోతే నేను చెయ్యలే నేమిటి. ఇదిగో అయిపోయిందిగా ఇంకేముంది. ఆ బట్టలు వుతికి, ఆ నాలుగు బిందెల నీళ్లు తెచ్చి యింట్లో పడేశానంటే, యిక పొయ్యిదగ్గరకు పోవటమే. కొంచెం ఆలస్యం అయితేయే బుడ్డాళ్ళకు అన్నంపెట్టాలేదా అని సుంకరమ్మ సమాధానం చెప్పేది.

నువ్వొక్కత్తివి యింత చాకిరి చేస్తున్నావుకదా, రత్తమ్మకేమొచ్చింది కూయగోగను. రెండుపూట్ల రెండింతలు తింటుంది; ఓ శక్తిలాగ కూర్చుంటుంది. ఇంత చేదోడు వాదోడుగా వుంటే యెంత సంతోషంగా వుంటుంది నా ప్రాణం అని విసుక్కునేది వీరాస్వామి తల్లి. అట్లా అనకండి అత్తయ్యా పాపం వదిన కాపరం వదిన చేసుకునేదేనా యింతకీ యిక్కడ పడి వుండాల్సిన గతి పట్టింది. వదిననుచూస్తే నాకు జాలేస్తోంది. ఆవిడనుమాత్రం యేమీ అనకండి అని రత్తమ్మమీద యీగ వాలనిచ్చేదికాదు సుంకరమ్మ. మీకేమివచ్చింది పిలుస్తే పలకేరేమిరా అని మంచంలో ముసలమ్మ గోలపెడుతుంటే ఆ ఆలకింపుకు సుంకరమ్మ రావాల్సిందె, ఎప్పుడైనా, యేమిటే అమ్మాయి వక్కపనికిరావు అంటె, అవును నేను చాకిరీకి పుట్టాను. అక్కడ వున్న నాలుగురోజులు సుఖం యెరగనూ బండచాకిరీ చేశాను. ఇక్కడకొస్తే మీరు సాధింపు. నా జీవితము అంతా యింతే. ఇంతకంటె చస్తే మేలు. ఆడదాని జీవితం మగవాడు లేకపోయిన తర్వాత యేమిటి అని బావురుమనేది రత్తమ్మ. కన్నకడుపేను. తల్లిమనస్సు కరిగేది. ఏది కాదనగలదు!

వీరాస్వామి మంత్రసానిని తీసుకు వచ్చాడు. గంగమ్మకు పురుడు వచ్చింది. మండువాప్రక్కనే దుప్పట్లుకట్టి ఓగదిలాగ యేర్పాటు చేశారు. దాంట్లోనే పురుడు. దానికి యెడంచేతివైపు రెండు మూడు గజాల దూరంలో ముసలమ్మ మంచం. ఆ మంచానికి యెదురుగుండా మూలుగుతూ వీరాస్వామితల్లి. దానిప్రక్కన పురికట్టిన గది వుంది కదా, మిగతా రెండుగదులు వర్షపుధారేను. ఈపిల్లలు ఒకచోట కూర్చుంటూరా, పెట్టితేరా అటురాను, యిటురాను. రత్తమ్మ వంటింట్లోంచి కదలదు. రుక్కమ్మకు కూడ పురుడువచ్చేరోజులే. ఎట్లాగా యెక్కడ యేర్పాటుచేద్దామా అని వీరాస్వామి బుర్ర తిరిగిపోతోంది. వంటిల్లు చూద్దామా అంటే, నాలుగు తడవలుగాని యింట్లోవున్నవాళ్లు అన్నం తింటానికి వీల్లేదు యీవర్షం మూలాన. గొడ్లసావిడి కంటె కనాకష్టంగా వుంది. మగాడు కాబట్టి వీరాస్వామి యింట్లో వుండేవాడు కాదు అట్టే, ఆ భోజనం వేళకు వచ్చేవాడు. ఈ వర్షంవలన వీరాస్వామికూడ చాలావరకు యింట్లోనే వుంటూవచ్చాడు. సరే ఆడవాళ్లు అస్తమానం కొంపలో పడి వుండాల్సిందేగా పొయ్యికి వాళ్లకి లంకేను. ఏం నాయనమ్మా నీ మంచం వాయిట్లో పెట్టమా అక్కడ ఓ దడిఅంటిది ఏర్పాటు చేస్తాను. రెండు కంబళ్లుకూడ యిస్తాను. అని వీరాస్వామి అంటే, అవును పెట్టండి పెట్టండి. ఈ పాటికే పెట్టాల్సింది నన్ను. మిమ్మల్ని మిమ్మల్ని బాధపెట్టటానికి బ్రతికాను. ఎందుకొచ్చినబ్రతుకు ఎవరు సంతోషించను అంది ముసలమ్మ. వీరాస్వామి మనస్సు చివుక్కుమంది. గత్యంతరము లేదు వూళ్లో రంగయ్యగారింటికి వెళ్లి అడిగాడు, 'ఎక్కడ పెట్టతావు నాయన చూస్తున్నావుగదా కొంప. రుక్కమ్మ పురుడుపోసుకుంటేనాకు బరువా. స్నేహితులు స్నేహితులు యెవరికిలేని స్నేహితులు యీయనకు వచ్చారు గామాలు. చస్తున్నాంకూర్చుంటే నుంచోటానికి లేదు, నుంచుంటే కూర్చోటానికి లేదు అంది రంగయ్యగారి భార్య. చచ్చినచావుగా వుంది వీరాస్వామికి. ఎన్నడు 'దేహి' అని యెరుగడు. ఈసారి అడిగినట్టుగానే లేదన్నారు. బాలింతరాల్ని నీళ్లల్లో త్రిప్పకూడదంటారు యేంచెయ్యను పరమాత్మ అని ఓ అయిదునిమిషాలు ముఖం మోకాళ్లమీదపెట్టి రెండు చేతులతో మోకాళ్లను కౌగలించుకొని పిచ్చివాడులాగ కూర్చున్నాడు. 'వీరాస్వామిగారు, రుక్కమ్మ నొప్పులుపడుతోందిట అమ్మగారు నిన్ను తొందరగా తీసుకు రమ్మన్నారు, అని ఒక వార్తాహరుడు వచ్చాడు. వీరాస్వామికాళ్లు తడబడతూ గబగబ యింటికి వచ్చాడు. అమ్మాయి రుక్కూ! నిన్ను పురిటికి తీసుకువచ్చాను. సుఖంగా ఆ నీళ్లుపోసి యెట్లా పంపిస్తానో మీ యింటికి. నీ అత్తారింట్లోవున్నా, బస్తీయేను సుఖంగా పురుడుపోసుకొనే దానివి. ఎటూకాకుండా యిట్లా తెచ్చిపెట్టానే అమ్మాయి అని యీసారి కొంచెం విచారంగా మాట్లాడాడు. అదేమిటినాన్న అట్లా అంటావు. ఎంత బస్తీఅయినా అమ్మ నాన్న దగ్గర వున్నట్లు వుంటుందా అంది రుక్కమ్మ. సుంకరమ్మ రెండు కన్నీటిబిందువులు ముసలమ్మ కాళ్లమీద పడ్డాయి. ముసలమ్మ వులిక్కిపడింది వీరాస్వామి మాత్రం చూశాడు ఆవిడ కళ్లల్లోకి. ఇద్దరూ అట్లాగే నిలబడ్డారు. ఇంతలో అమ్మ అనే శబ్దం వినిపించింది. ఎవరమ్మ అంటూ వీరాస్వామి వాయిట్లోకి వెళ్లాడు. ఇందాక మీరు సూరమ్మత్తని గది అడిగారట. లేదని చెప్పటానికి చెడ్డ సిగ్గేసిందని చెప్పింది. మా యిల్లు ఖాళీగానే వుంది. ఈ వానకుముందే మావారు, వెంకయ్యమామ పట్నానికి వెళ్లారు. మా యింట్లో నేను, మా అత్తయ్యాను. మా అత్తయ్య మిమ్మల్ని తీసుకు రమ్మంది అని చెప్పింది. నిజంగా దేవుడు నిన్ను పంపాడమ్మ మమ్మల్ని కాపాడటానికి. ఇప్పుడే వస్తున్నాము అని సుంకరమ్మ బయలుదేరిపోతోంది కూతురిమీద వుండే ప్రేమలో. వీరాస్వామి యేమి మాటా

డలా. తల్లి మాత్రం 'ఏరా అబ్బాయి ఆ పార్వతమ్మ యింటికి యే ముఖం పెట్టుకు వెళ్తాం. వాళ్ల కుటుంబం సంగతి నీకు తెలీదు!' అంది చాటుగా. అవును అన్నట్టు తలవూపాడు వీరాస్వామి. ఏమిటత్తయ్యా అవన్నీ పెట్టుకుంటే ఎట్లా కుదురుతుంది. ఇప్పుడు పురుడువస్తే చేసేప నేమిటి. తొందరగా వెళ్లటం మంచిది అని సుంకరమ్మ తొందర పెట్టింది. కూతురిమీద వుండే ప్రేమ వీరాస్వామికి 'ఊ' అనిపించింది. గబగబ పార్వతమ్మ యింటికి వెళ్లారు. పార్వతమ్మ యింటికి వీరాస్వామి కూతుర్ని పురిటికి తీసుకువెళ్లారు అనే వార్త నిమిషంలోకి ప్రాకిపోయింది వూరంతా. వీరాస్వామి యిట్టే గొడ్లసావిడిదగ్గరకు వెళ్తే ఒకావిడ వీరాస్వామిఅన్నా, కాకిచేత కబురు పంపిస్తే మా యిల్లు యివ్వకపోయినాన. చూస్తూ చూస్తూ ఆ పాడు పార్వతమ్మ యింటికి తీసుకుపోయినావే. నిండు ప్రాణాన్ని నూతిలోత్రోసి, అదే పడిందని కోర్టులో చెప్పలా. ఒకటిచేసి ఒకటి చెయ్యకుండా వుందా. వూళ్లో యేమనుకుంటున్నారో తెలుసా అంది. ఏమనుకుంటే యేం నేను చేసింది తప్పా వాళ్లు రమ్మని పిలిచారు అవసరానికి వెళ్లాం. పథ్యం పెట్టంగానే తీసుకువస్తాను యింటికి, వేరే రెండు నిట్టాడుల చోపా వేయిస్తున్నాను అక్కడ వుంటాము అన్నాడు.

రుక్కమ్మకుకూడ పురుడు వచ్చింది. గంగమ్మ పెద్దకూతురు అక్కడేవుంది. పురుడొచ్చిన సంగతి తెలియగానే యింటికి వెళ్ళి అమ్మో అమ్మో రుక్కమ్మ వదినకు కూడ ఆడపిల్లే నే అంది. ఆడపిల్లయినా అందరూ సంతోషించారు. ఇంకేం మన రామన్నకు పెళ్లాం పుట్టిందన్నమాట అని అప్పుడే మంచాన ముసలమ్మ మూడుముళ్లు వేసింది. రత్తమ్మ ముఖం చిటచిట లాడింది. వీరాస్వామి తల్లి, గంగమ్మ ముసిముసినవ్వులు నవ్వుకున్నారు.

పురిటి నాలుగోరోజునే, యింటిదగ్గర పాక తయారవటంవలన, రుక్కమ్మను యిక్కడకు తీసుకువచ్చాడు. వర్షాలు వెనకబడ్డాయి. సూర్యరశ్మి అప్పుడప్పుడే వస్తోంది. తూనీగలు అంతూ, బొంతూ లేవు. ఊళ్లో పిల్లలంతా, వీరాస్వామి దొడ్లో బాదంచెట్టు పడిపోవటంవలన యిక్కడికే చేరారు. ఎంత పెద్దవాన ఎంత పెద్దవాన అంటూ, వూళ్లో వాళ్లు వానలనుగురించిన కథలనువిపరీతంగా చెప్పుకోవటం ప్రారంభించారు. అప్పుడు వానను గురించిన విషయాలు యెవరెక్కువ చెపితే వాళ్లు గొప్ప అన్నమాట. వీరాస్వామి కొన్ని పశువులను అమ్మేశాడు గ్రాసం లేదుకదా ముందేడు కొనచ్చులే దేవుడు తిన్నగాచూస్తే అని. పాడికి కావలసిన రెండు గేదెలు, ఒక ఆవు మాత్రం వుంచాడు. పొదుపుగా దాచిన జనపకట్టె వేస్తున్నాడు వాటికి. ధైర్యం చేసి తెచ్చినందుకు మాట దక్కింది అని అందరూ సంతోషించారు.

గంగమ్మ చిన్నకొడుకు పుట్టినరోజు. అందరూ అన్నాలు తిని మధ్యాహ్నం సావిట్లో కూర్చున్నారు. రుక్కమ్మ పిల్లని తొట్లో పడుకోపెట్టింది. గంగమ్మ వళ్లో పడుకోపెట్టుకుంది. ముసలమ్మ యివ్వాళ లేచి కూర్చుంది ఆరునెలలకు. సుంకరమ్మ సావిట్లో ముగ్గులు పెట్టుతోంది. రత్తమ్మ వంటింటి గడపలో కూర్చుంది. వీరాస్వామి తల్లి మూలుగుతూ కొడుకుతో, అన్నీ బాగానే వున్నాయి. ఆ సీతయ్యకూడ వస్తే బాగుండును. ఇంట్లో పోట్లాడి వెళ్ళటం యెందుకు, అంతగా అక్కడ వుండటం యిష్టంలేకపోతే మన యింట్లోనే వుండేవాడు. పండంటి కాపరం చెడగొట్టుకోవటం యెందుకు. రత్తమ్మనుకూడ తీసుకు వెళ్ళినా బాగుండేది. ఏరా నాయనా కష్టయ్యను పంపానన్నావు వానలు వెనకపడ్డాయి కదా యింకా రాలేదే అంది. నిన్ననే పాలేరును కూడ పంపాను వాళ్ల సంగతి కనుక్కోటానికి అన్నాడు వీరాస్వామి. తొందరడితే వస్తాడులే, వెళ్లటం అవుతే నిమిషాలమీద వెళ్లాడుగాని అని ముసలమ్మ అందుకుంది. రత్తమ్మ వంచినతల యెత్తలా.

"అమ్మా కిష్టప్ప వచ్చాడే"

ఏం కిష్టప్ప. మా సీతయ్య జాడ యేమన్నా తెలిసిందా. రత్తమ్మ కాపరం కూలపడిపోయింది గదా, నవ్వొస్తా వని వేయికళ్లతో యెదురుచూస్తున్నాం అంది వీరాస్వామి తల్లి.

'వచ్చేవాణ్ణే నమ్మా ఎంత వాన ఎంత వాన మురుగెత్తిపోతే.'

'అసలు విషయం చెప్పవయ్యా ఏమన్నా కనిపించాడా ఎక్కడున్నాడు, ఎప్పుడొస్తానన్నాడు?'

'ఏం చెప్పనమ్మా. వూళ్లన్నీ తిరిగి తిరిగి గాలించా యెక్కడా కనిపించలా. అసలు జాడ తెలియందేనా.'

'ఇదేమిటి కిష్టప్ప, నువ్వేదో శుభవార్త తెస్తావని నోళ్లు తెరుచుకు కూర్చున్నాం. దేవుడి చేసేవి కొన్ని, మనం తెచ్చిపెట్టుకొనేవి కొన్నా. నిక్షేపంలాంటి కాపరాన్ని చెడగొట్టుకొని యెందుకు వెళ్లినట్టు'


ఇంతలో వీరాస్వామి అనే హీనస్వరం వినిపించింది. గబగబ వీరాస్వామి ముసలమ్మ దగ్గరకు వెళ్లాడు. అప్పుడు ముసలమ్మ 'వీరా! నీ ధైర్యము, నీ భక్తే నిన్ను కాపాడుతూ వుంటుంది. నేను మంచం యెక్కి నాలుగేళ్లయినా యీ సుంకరమ్మ, సుంకరమ్మా ఓసారి యిటురా అమ్మ, నువ్వు చేసిన చాకిరేనా నన్ను పువ్వుల్లో పెట్టి చూశావే సుంకరీ! నీ కడుపు చల్లగా నీకు మగపిల్లాడు కలిగి, మీ వంశం వృద్ధిపొంది మీరు సుఖంగా వుండాలే అదే నా చివరి కోరిక. మీ యిద్దరు నాదగ్గరకు రండి. ఒకసారి యిద్దరు నవ్వండి' అని యిద్దరిమీద తలో చెయ్యి వేసి, ఆ నవ్వులో తన ప్రాణాన్ని కలిపి యీ అనంతమైన ప్రపంచాన్ని ఆవరించిన ఆ గాలిలో లీనమైపోయింది. ఒక్కసారి కొంప ఘొల్లుమంది.

గబగబ ఏమయింది ఏమయింది అంటూ వాకిట్లోనుంచి ఓ వ్యక్తి ఆదుర్దాగా వచ్చాడు యింట్లోకి. ఆయనే సీతయ్య.

★

ఒక ప్రసిద్ధరచయితదగ్గిరికి ఒకడు వచ్చి తనకి కూడా కథలు రాయాలనుందనీ, రాయవలసిన విధానం చెప్పమనీ కోరాడు.

"ఎడమనుంచి కుడివేపుకి రాయడమే మంచిపద్ధతి," అని సలహా వచ్చింది.



కోతి బుద్ధి

శ్రీ గణపతి రాధాకృష్ణమూర్తి

దిగులుతో కుములుతు
సీతను వెతుకుతు
చింతాక్రాంతులు
రామ లక్ష్మణులు
కోతులరాజ్యం చేరారు.

ఆంజనేయుడూ,
జాంబవంతుడూ,
సుగ్రీవాదులు
తిమ్మన ప్రముఖులు
రామలక్ష్మణుల
కాదర పూర్వక
స్వాగత మిచ్చిరి.

మాటల మధ్యన
సీతను మించిన
సుందరి లేదని
కోతులముకతో
రాముడు చెప్పెను.
కపిసైన్యాలతో
రామ లక్ష్మణులు
లంకను చేరీ
రావణాసురుని కూల్చారు.

శ్రీరాముని సతి
ఎంత సుందరో
చూతమురండని
కోతులందరూ
జానకివద్దకు వచ్చారు.
"ఝూ క్కులాయిలే
తోకే లేదిక
ఎక్కడందం" మని
ప్రక్కకు వెళ్లీ
గ్రక్కున ఫక్కున నవ్వారు.



దాదాపు 5 గంటలవేళ మహారాజు హెన్రీ నిద్రలేచాడు. నిద్రవలన అతడేమీ తేరుకోకపోగా మరింత కలత చెందినట్టు తోచాడు. తనలో తను ఇలా గొణుక్కున్నాడు: "దుస్వప్నాలు—దుస్వప్నాలు— నా ఆఖరిగడియ సమీపించినట్టుంది. ఈ పీడకలలకదే అర్థం; నాడి కూడా అంతకంతకు బలహీనమైపోతున్నది." ఇంతలో ఆయన కళ్లలో క్రౌర్యం మెరసింది. "కాని 'అతడు' చనిపోకముందు మాత్రం నేను కళ్లు మూయను," అనుకున్నాడు.

సేవకులు మహారాజు మేల్కొంచివుండటం కనిపెట్టి, బయట ఖజానాశాఖమంత్రి వేచివున్నాడని తెలిపారు.

"లోపలికి రమ్మనండి," అని రాజు ఆదుర్దాగా ఆజ్ఞాపించాడు.

ఖజానామంత్రి ప్రవేశించి మహారాజు శయ్యపక్కన మోకరించాడు.

"మహారాజు ఆజ్ఞప్రకారం రాజ్యంలోని ప్రభువులందరూ యథోచితవేషాలలో శాసనసభలో సమావేశమయ్యారు. నార్ఫోక్ ప్రభువుకు మరణశిక్ష విధించారు. ఇక మీ ఆజ్ఞకోసం ఎదురు చూస్తున్నారు."

రాజుముఖంలో వికృత సంతోషం ప్రతిఫలించింది.

"నన్ను లేవనెత్తండి. నేను స్వయంగా పార్లమెంటుకు వస్తున్నాను. నా చేతుల్తో స్వయంగా ఆజ్ఞాపత్రంపై ముద్రవేస్తాను..."

రాజు ఇక మాట్లాడలేక ఆపేశాడు. సంతోషంతో ఎర్రపడిన అతని ముఖం మళ్ళీ పాలిపోయింది. సేవకులు ఆయన్ను శయ్యమీద పడుకోబెట్టారు. ఆయన విచారం సూచించే కంఠంతో అన్నాడు:

"ఈ మధురక్షణంకోసం ఎన్నాళ్లనుంచీ ఎదురు చూస్తున్నాను! చివరికది రానే వచ్చింది; కాని దానిని కళ్లారా చూస్తే అదృష్టం లేదు నాకు.

అనువాదం:
శ్రీ
నండూరి రామమోహనరావు

త్వరగా వెళ్లాలి నువ్వు, త్వరగా. రాజముద్ర నీ అధీనంలో వుంచుతున్నాను. ఆజ్ఞాపత్రం నమ్మకస్థులైన వాళ్ల చేత తయారు చేయించి రాజముద్ర వేయించు. సూర్యాస్తమయం కాకముందే నార్ఫోక్ ప్రభువు శిరస్సు నాకు చూపించాలి. త్వరగా," అని రాజు ఖజానామంత్రికి ఆజ్ఞాపించాడు.

"మహారాజు ఆజ్ఞ శిరసా వహింపబడుతుంది. రాజముద్రను తమరు నాకు అప్పగింపిస్తే నేను కార్యము నెరవేర్చగలను."

"రాజముద్రా! అది నీదగ్గరే వుందిగదా?"

"మహారాజు క్షమించాలి. నార్ఫోక్ ప్రభువు మరణ శిక్షాపత్రంమీద దానిని ముద్రించే వరకూ ఇంక ఏ పనికీ దాని నుపయోగించమని తమరే రెండురోజుల్రకితం నాదగ్గరనుండి తీసుకున్నారు."

"ఆ, అవును. జ్ఞాపకం వచ్చింది. తీసుకున్నాను...అయితే ఏమి చేశాను...ఎక్కడ పెట్టాను? నాకు మరిచిపోతోంది...జ్ఞాపకం రావటం లేదు... తమాషాగా వుందే..." అంటూ లోపల్లోపల రాజు ఏదో అనుకోసాగాడు.

చివరికి హెర్ట్‌ఫర్డ్ ప్రభువు మోకరించి ఇలా విన్నవించాడు.

"మహారాజు క్షమిస్తే నాకు జ్ఞాపకమున్నంతవరకూ చెప్పగలను. ఆ రోజున వేల్సు యువరాజుగారికి తమరు రాజముద్రను ఇచ్చారు దాచమని—"

"నిజం. గుర్తువచ్చింది త్వరగా తీసుకురా. ఆట్టే వ్యవధి లేదు."

హెర్ట్‌ఫర్డ్ ప్రభువు టామ్‌వద్దకు పరుగు పరుగున వెళ్లాడు. కాని వెంటనే తిరిగివచ్చాడు, వట్టి చేతుల్తో.

"చెడ్డ వార్తను వినిపించవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను ప్రభూ! యువరాజుగారికి మతిచాంచల్యం ఇంకా తగ్గలేదు. రాజముద్రను పుచ్చుకున్నట్టే ఆయనకు జ్ఞాపకం లేదు. అందుచేత యువరాజుగారి విశాలమైన గదులు, మందిరాలు వెతుకుతూ కూర్చుంటే కాలయాపన కాగలదని—"

మహారాజు "హూ" అని మూలగడంతో హెర్ట్‌ఫర్డ్ ప్రభువు మాట మధ్యలో ఆగిపోయాడు. గద్గద కంఠంతో రాజు ఇలా అన్నాడు:

"పాపం, యువరాజును శ్రమపెట్టకండి. ఆయనను భగవంతుడింకా కరుణించ లేదు; ఇంకా అలాగే వున్నందుకు నా విచారం ఆపుకోలేకుండా వున్నాను—"

అంటూనే మహారాజు కళ్లుమూసి ఏదో గొణుక్కోసాగాడు. తరవాత గొణుగుడుకూడా మానేసి నిశ్శబ్దంగా పడుకున్నాడు. మళ్ళీ కాసేపటికి కళ్లు తెరిచి చుట్టూ శూన్యంగా కలయజూశాడు. శయ్యపక్కన మోకరించివున్న ఖజానామంత్రి కనబడ్డాడు. వెంటనే కోపంతో కంపిస్తూ,

"ఇంకా ఇక్కడే వున్నావా? ఆ రాజద్రోహి గతే నీకూ పట్టాలని కోరుతున్నావా? వెంటనే నాఆజ్ఞ నెరవేర్చకపోతే రేపు నీతల ఎగిరిపోతుంది," అని గర్జించాడు.

ఖజానామంత్రి భయంతో కొయ్యబారిపోయాడు. రాజముద్ర కోసం మాత్రమే ఆగానని చెప్పాడు.

"నీకేం మతిపోయిందా? నేను విదేశాలకు వెళ్లేటప్పుడు వెంట తీసుకుపోయే చిన్న ముద్ర లేదూ? పెద్ద రాజముద్ర పోయినప్పుడు చిన్నది ఉపయోగించాలని తెలి



యువరాజును హింసిస్తున్న తాగుబోతు జాన్ కాంటీ

ఉదూ? ఊ, వెంటనే పో. రాజద్రోహి శిరస్సు తీసుకురాకుండా ఇక నాకంట పడకు పో.”

అపాయకరమైన రాజు సన్నిధి నుండి ఖజానామంత్రి కన్ను మూసి తెరిచేలోగా నిష్క్రమించాడు. నామమాత్రంగా ప్రజల ప్రతినిధియైన పార్లమెంటు అదివరకే నార్ఫోక్ ప్రభువుకు మరణశిక్ష విధించివుంది. శిక్షాపత్రంమీద రాజముద్రకూడా త్వరగా వెయ్యబడింది. దురదృష్టవంతుడైన నార్ఫోక్ ప్రభువుకు శిరచ్ఛేదానికి ముహూర్త నిర్ణయించారు.

9

రాత్రి 9 గంటలకల్లా రాచనగరును ఆనుకునివున్న థేమ్సునది రేవు యావత్తూ దేదీప్యమానంగా ప్రకాశించింది. నదీతీరాన దీపాల తోరణాలు ఆ ప్రాంతాన్ని పట్టపగటిలా చేసేశాయి. నదిలో పొడుగునా కనిపించే మేరవరకూ వినోదనౌకలు సోమరిగా ఊగుతూ, తూగుతూ తేలి యాడుతున్నాయి. ప్రతి నౌకలోనూ జనం కిక్కిరిసివున్నారు; ప్రతినౌకలోనూ రంగురంగుల దీపాలు శోభాయమానంగా వెలుగుతున్నాయి. వసంత వాయువుల్లో మెల్లిగా ఉయ్యాల లూగే పువ్వుల తోటలాగుంది ఆదృశ్యం.

రేవుకు విశాలమైన మెట్లునాయి. అక్కడి దృశ్యంచూసి తీరవలసిందే. తళ తళ మెరిసే ఉక్కుకవచాలు, ఖడ్గాలు, శిరస్త్రాణాలు ధరించి బారులుతీర్చి నిలబడ్డారు సైనికులు. రాజ సేవకులు ఉత్సవప్రయత్నాలు పూర్తిచేస్తూ హడావుడిగా తిరుగుతున్నారు.

ఇంతలో అక్కడచేరిన మామూలు జనాన్ని రాజసైనికులు చెల్లాచెదరుగా తరిమేశారు. అంతా దేనికోసమో ఎదురు చూస్తున్నారు. నౌకల్లోని జనం నిలబడి, రాచనగరుకేసి మెడలు నిక్కించి చూస్తున్నారు. దాదాపు నలభై, యాభై రాజనౌకలు మెట్ల దగ్గిరికివచ్చి వరసనఆగాయి. వాటి అందం చెప్పతరంగాదు. బంగారపు పూత పూయబడి, జెండాలతో, తోరణాలతో ధగధగలాడు తున్నాయి. జెండా కర్రలకి వెండి మువ్వలు కట్టబడివున్నాయి. గాలి వీచినప్పుడల్లా అవి కదిలి కిణకిణ సంగీతం ధ్వనిస్తున్నాయి. వీటిలో కొన్ని మరీ ముఖ్యమైన నౌక లున్నాయి. అవి వేల్సు యువరాజుకు సన్నిహితులైన ప్రభువులవి. అవి మరీ డాబుగావుండి కళ్లుచెదర గొడుతున్నాయి. కొన్ని నౌకల్లో ఖడ్గాలు, డాలులు ధరించిన సైనికు లున్నారు. వీరు గాక బోలెడుమంది భజంత్రీలుకూడా వున్నారు.

ఈ లోగా కోట గేటు దగ్గర అంతా ఎదురు చూస్తున్న ఊరేగింపు తాలూకు ముందరి జనం కనిపించారు. వీరు సైనికులు. గేటు దాటి ఇవతలకు రాగానే వారంతా రెండు వరసలుగా చీలిపోయి గేటు దగ్గరనుండి మెట్లుదాటి నీటి అంచు వరకూ రెండు బారులుగా నిలబడ్డారు. తరవాత సేవకులు వచ్చారు. మృదువైన తివాసీని గేటునుండి నీటిదాకా పరిచారు వాళ్లు. వెంటనే కోటలోనుండి బాకాలు మోగాయి. నౌకల్లోని భజంత్రీలు వెంటనే అందుకుని ఉత్సవ సంగీతం మొదలుపెట్టారు.

తరవాత గేటులోనుండి లండన్ నగరంలోని ఉద్యోగులు ఎవళ్ల దుస్తుల్లో వాళ్లు ఒకళ్ల తరవాత ఒకళ్లుగా వచ్చారు. జడ్జీలు, మంత్రులు, సైన్యాధికారులు వచ్చారు. తరవాత ఫ్రెంచి రాయబార కార్యాలయపు ఉద్యోగస్థులు, వాళ్ల వెనక స్పెయిన్ రాయబార ఉద్యోగస్థులూ వచ్చారు. ఇంకా వెనక మరీ గొప్ప గొప్ప ఇంగ్లీషు సామంతులు, వాళ్ల సేవకులు వచ్చారు.

కోటలో మళ్లీ బాకాలు మారుమోగాయి, యువరాజు మేనమామ, కాబోయే సోమర్సెట్, రాష్ట్రాధిపతి అయిన హెర్ట్‌ఫర్డ్ ప్రభువు వచ్చాడు. ఆయన కోటకేసి తిరిగి వంగి వంగి సలాములు చేస్తూ వెనక్కి నడవటం మొదలెట్టాడు.

“వేల్సుయువరాజు ఎడ్వర్డ్ప్రభువుకు దారి ఇవ్వండి,” అనే నినాదాలు మిన్నుముట్టాయి. కోట బురుజులమీద బోలెడన్ని ఫిరంగు లొక్కసారి భూ నభోంతరాళాలు దద్దరిల్లేట్టు మోగాయి. నదిమీద నౌకల్లోని జనం యువరాజుకు స్వాగత నినాదాలు చేశారు. ఈ మహోత్సవాని కంతటికీ కారణపురుషుడైన మన బిచ్చగాడు టామ్ కాంటీ గేటు వద్ద ప్రత్యక్షమయ్యాడు. ఓ. అతని సౌందర్యం వర్ణించ తరంకాదు. తెల్లటి ‘శాటిన్’ వస్త్రాలు, నడుముకు ఎర్రటి జరీబెల్టు ధరించాడు. బుజాల మీదినుంచి వెనక్కి జరీ

వస్త్రం ఒకటి నేలవరకూ జీరాడుతున్నది. రొమ్ముమీద, మోచేతుల వద్దా, మణికట్లవద్ద వేల్సుయువరాజులకు ఆచార ప్రకారంగా అలంకరించబడే రత్న పతకాలున్నాయి. అతనిమీద కాంతి పడినచోట నల్లా ధగద్ధగాయమానంగా మెరిసిపోతున్నది. ఓ' టామ్‌కాంటీ! ఏంపుణ్యం చేసుకుని పుట్టావు? నువ్వు పుట్టిన ఆ మురికి గుంటకీ, ధరించిన చిరుగుడ్డలకీ, అనుభవించిన బాధలకీ,ఇప్పుడు నువ్వు అనుభవించే ఈ వైభవాలకీ, ఎక్కడన్నా పోలిక వుందా? ఏమదృష్టం నీది!

10

అసలుయువరాజును జాన్‌కాంటీ ఆఫల్ కోర్టుకు లాక్కుపోవటం, వారి వెనక బిచ్చగాళ్లగుంపు ఇకిలిస్తూ, నకిలిస్తూ అనుసరించటం మనం చూశాం.

యువరాజు పక్షాన మాట్లాడిన వ్యక్తి ఒక్కడే. కాని, అతని మాటను జాన్‌కాంటీ లెక్కచెయ్యక పోగా, మిగతా జనం అంతా వేళాకోళం చేశారు. యువరాజు స్వేచ్ఛకోసం పెనగులాడటం మానలేదు. తనకు జరుగుతున్న అవమానాన్ని ప్రతిఘటించటంకూడా మానలేదు. చివరికి జాన్‌కాంటీ ఇక సహించలేక చేతులోబడితె ఎత్తాడు యువరాజును మొత్తటానికి. యువరాజు పక్షాన ఇందాక మాట్లాడిన ఆ వృద్ధవ్యక్తి ఒక్క ఉదుటున అడ్డపడ్డాడు జాన్‌కాంటీకి. యువరాజు తలమీద పడవలసిన బడితె ఆ వృద్ధుడి మణికట్టుమీద పడింది. కాంటీ గర్జించాడు!

"అడ్డం వస్తావంట్రా, ముసలికుక్కా. ఇదిగో నీకు బహుమతి," అంటూ కర్రతో వృద్ధుడి తలమీద బలంగా కొట్టాడు. ఒక పెద్ద మూలుగు వినబడింది; వృద్ధుడి బడుగుదేహం జనుల కాళ్లవద్ద వాలిపోయింది; మరుక్షణంలో అది చీకటి ముసుగులో దాక్కున్నది. జనం ఈ ఘోర సంఘటనకు ఏమాత్రంచలించక ముందుకు సాగిపోయింది.

మరికొద్ది సేపటిలో యువరాజు జాన్‌కాంటీ కొంపలో బంధించబడి వున్నాడు. ఇతరు లెవ్వరూ లోనికి రాకుండా కాంటీ తలుపులు బందు చేశాడు. మినుకు మినుకు మంటున్న కొవ్వొత్తి వెలుగులో యువరాజు చుట్టూ పరిశీలనగా చూశాడు. బూజు, చెత్త చెదారంతో నానా భ్రష్టుగావున్న ఆ కొంపని, అందులోని జనాభాని చూసేటప్పటికి యువరాజుకు రోతపుట్టింది. ఇద్దరు బాలికలు, ఒక మధ్యవయస్కురాలు గోడకు కరుచుకు నుంచున్నారు. యజమాని చేతుల్లో నిత్యమూ బడితె పూజకు అలవాటుపడిన పశువులు యజమానిని చూడగానే ఎలా బెదురుతూ, వణుకుతూ దొంగ చూపులు చూస్తాయో అలా చూస్తున్నారు వాళ్లు. ఓ మూలనుంచి ఒళ్లంతా ముడతలు పడి, నెరిసిన జుట్టంతా చిందరవందరగా రేగివున్న ముసలి దొకతె వచ్చింది. ఆమె కళ్లు వికృతంగా నవ్వుతున్న ట్టున్నాయి. జాన్‌కాంటీ ఆమెతో అన్నాడు!

"ఒసేయ్ ముసిల్దానా! నీ కివ్వాళ బలే తమాషా చూపిస్తాను. కాస్సేపు నువ్వు మాట్లాడకుండా నోర్మూసుకో. ఆతరవాత నీ ఓపిక, నీ చేతుల ఓపిక. అరేయ్ కుంకా ఏదీ ఇందాకటి వాగుడు మళ్లీ వాగు. నీ పేరేమిటో, నువ్వెవరివో చెప్పు."

ఈ అవమానకర వాక్యాలతో యువరాజు మొహంలోకి నెత్తురుబికి వచ్చింది. కోపంతో వూగుతూ,

"మాట్లాడమని నన్నాజ్ఞాపించటానికి నీ కధికారంలేదు. మళ్లీ చెబుతున్నాను విను! నేను వేల్సు యువరాజు ఎడ్వర్డుని."

ఈ సమాధానం విని ముసల్దానికి నోటమాట రానంత పనయింది. మేకుతో దిగేసినట్టు నుంచున్నచోటనే పాతుకుపోయి, నోరుతెరుచుకుని యువరాజును చూసింది. ముసల్ది అలా తెల్లబోయి శూన్యంగా చూట్టం చూసి ఆమె కొడుకు పగలబడి నవ్వాడు.

కాని యువరాజు సమాధానం విని టామ్ తల్లి, అక్కలు నవ్వలేదు. దీని కంతటికీ పర్యవసానం ఏమిటో వాళ్లకు తెలుసు. వాళ్లు ముందుకువచ్చి యువరాజును కౌగిలించుకుని,

"అయ్యో టామ్! అయ్యో టామ్!" అని దుఃఖించసాగారు. టామ్ తల్లి యువరాజు కాళ్లకడ కూలబడి చేతులు అతని బుజాలమీదవేసి అతనికళ్లలోకి దీనంగా చూస్తూ,

"అయ్యో నా కొడకా! ఆ వెధవపుస్తకాలు చదవద్దురా అంటే విన్నావు కాదు. అవి చదివి చదివి నీకు మతి పోయింది. అయ్యో నాయనా నామాట ఎందుకు విన్నావుకావు? నా గుండెలు చీల్చె

బోకు నాయనా!" అని ఏడ్చింది.

యువరాజు ఆమె చేతులు తీసి వేసి, మెల్లిగా అన్నాడు:

"అమ్మా! నీ కొడుకు సుఖంగానే వున్నాడు; అతనికి మతీ పోలేదు, ఏం పోలేదు. నువ్వు బెంగ పడకు. నన్ను కోటకి చేర్చండి. నా తండ్రియైన మహారాజు వెంటనే మీ అబ్బాయిని మీకు పంపిస్తాడు."

"నీ తండ్రి మహారాజా? ఏమిటీ మాటలు చిట్టితండ్రీ? అలాగనకు; ఈ మాటలు ఎవరన్నా వింటే మనకొంప మునుగుతుంది; రాజభటులువచ్చి మనను కొట్లో తోస్తారు. ఇదుగో నా కేసిచూడు నాయనా! నేను గుర్తులేనూ? నేను నీ తల్లినికాదూ?

యువరాజు తల అడ్డంగా వూపాడు:

"నీ మనస్సుని కష్టపెట్టడం నాకేమీ ఇష్టంలేదు. కాని ఇది ముమ్మాటికీ నిజం. ఇంతకుముందు నీ ముఖా న్నెప్పుడూ చూసి ఎరుగను."

టామ్‌తల్లి నిట్టూర్పువిడిచి కళ్లు చేతుల్తో మూసుకుంది. గుండెలు బద్దలయ్యేట్టు రోదించసాగింది.

"ఊ, ఇంతేనా తమాషా? ఇంకా సేపు జరగనివ్వండి నాటకం," అని అరిచాడు కాంటీ "ఏం బెట్! నోరు మూసుకు నుంచున్నావ్? ఒసే నాన్! మీకు మర్యాద లేదుటే? యువరాజు ఎదురుగా నుంచుంటే మీరలా నుంచోవచ్చా. మోకాళ్ల మీదపడి నమస్కరించడి. ఊ", అని మళ్ళీ, గుర్రంలా సకిలించాడు.

బాలిక లిద్దరూ తండ్రిని బతిమాలుకోసాగారు, తమ "తమ్ముణ్ణి" విడిచిపెట్టమని నాన్ అన్నది.

"నాన్నా! తమ్ముణ్ణి పడుకోనియ్యి. నిద్ర పోతే మతి మళ్లీ వస్తుంది; పిచ్చిపోతుంది. నాన్నా! ఈమాత్రం కనికారం చూపు."

"నిజం నాన్నా! పాపం వాడు బాగా అలిసిపోయి నీరసంగా వున్నాడు. తెల్లారితే మళ్లీ మామూలు మనిషవుతాడు. మామూలుగా బిచ్చమెత్తి తెస్తాడు," అని బెట్ కూడా తండ్రిని ప్రార్థించింది.

కుమార్తె లిద్దరూ ఇలా ప్రార్థించేసరికి అంతవరకూ సకిలిస్తూనేవున్న జాన్ కాంటీ శాంతించాడు; ఇక అసలుపనికి ఉపక్రమించాడు. యువరాజుకేసి తిరిగి కోపంగా అన్నాడు.

"ఈ కొంప యజమానికి రేపు రెండు పెన్నీలు అద్దె ఇవ్వాలి. ఏయ్—రెండు పెన్నీలు, తెలిసిందా? ఆరునెలల అద్దె రెండు పెన్నీలు-కాస్తాకూస్తా అనుకున్నావేమో? రేపు గనక అది ఇవ్వకపోతే ఇక్కడినించి తరిమేస్తాడు. నువ్వు తెచ్చిందేదో చూపించు.

యువరాజు ఇల్లాజవాబిచ్చాడు:

"ని వ్యవహారాలతో నన్ను బాధపెట్టకు. మళ్లీ చెబుతున్నాను-నేను మహారాజు కుమారుణ్ణి."

చేటంత వెడల్పున్న జాన్ కాంటీ అరచెయ్యి యువరాజు తలమీద పిడుగులా పడింది. ఆ దెబ్బతో అతడు తూల్తూ పోయి టామ్ తల్లి ఒళ్లో పడ్డాడు. ఆమె అతన్ని గుండెకు ప్రేమగా అదుముకున్నది; భర్త కొట్టే దెబ్బలకు తనడ్డంవచ్చి యువరాజును రక్షించింది. బాలిక లిద్దరూ భయంతో వొణుకుతూ ఒక మూల నక్కారు. ఈ లోగా తన ఆశ్చర్యంనుంచి తెప్పరిల్లుకుంది బామ్మ. ఆమె కాలం వృథా అయిపోతోందని ఆదరాబాదరాగా ముందుకొచ్చింది కొడుక్కి సహాయపడటానికి. యువరాజు టామ్ తల్లి ఒళ్లోనుంచి విదిలించుకుని లేచి,

"అమ్మా! నువ్వు నాకోసం బాధపడకు. ఈ పందుల కడ్డంరాకు నాకోసం. నేనే వాళ్ల నెదుర్కుంటాను," అన్నాడు

ఈ మాటలతో మరింత ఉషారొచ్చిందా పందులకి. యువరాజు శరీరంమీద తీవ్రంగా మోదటం ప్రారంభించారు. అటునుంచి జాన్ కాంటీ గుద్దులు వెయ్యటం, ఇటునుంచి బామ్మ గిల్లటం, కొరకటం సాగించారు. ఈపని అయింతర్వాత ఖైదీమీద సానుభూతి చూపించినందుకు టామ్ తల్లినీ, నాన్, బెట్లనీ హింసించారు.

"ఇక పడుకోండి అంతా. ఈ నాటకం చాలు ఇవ్వాల్టికి," అని ఆజ్ఞాపించాడు కాంటీ.

దీపం ఆర్పేశారు. ఎవళ్లస్థానాల్లో వాళ్లు చేరకుని పడుకున్నారు.

కుటుంబ యజమాని, అతనితల్లి పందుల్లా గుర్రుపెడుతూ నిద్రపోయారు. వెంటనే బాలికలు లేచి యువరాజుకు చలివెయ్యకుండా గడ్డి, పాత గుడ్డలు కప్పారు. తల్లి కూడా అతనివద్దకు పాకివచ్చి జుట్టు నిమురుతూ, ఏడ్చింది. అతన్ని ఓదార్చింది. అతనికోసం దాచివుంచిన రొట్టెముక్కని చేతికిచ్చింది. కాని

నాట్య రాణులు

పూర్వం ఒక రాజుగారికి పన్నెండుమంది కుమార్తెలున్నారు. వాళ్ళ సౌందర్యంముందు ఏ దేవతా స్త్రీలూ సరిరారు. వారిని వివాహం చేసుకోటానికి ఎంతోమంది రాజకుమారులు ఎన్నో రాయబారాలు నలుపుతున్నారు. అయితే ఒక్క విచిత్రమైన సంగతి. ఆ సౌందర్యరాసులు పన్నెండుగురూ ఒకే గదిలో నిద్రపోతారు. తలుపులన్నీ మూసి, తాళం వేయబడివుంటాయి. కాని ప్రతి ఉదయం వారు ధరించే జోళ్ళు నలిగి, చిరుగులుపడి, రాత్రంతా వీళ్లు ఎక్కడో నాట్యంచేసినట్లు వుంటాయి. అన్ని తలుపులూ మూసి వుండగా అదెలా జరుగుతూంది? అయితే రాత్రంతా ఈ రాజకుమార్తెలు ఎక్కడ నాట్యంచేసివుంటారు? ఇదీ ప్రశ్న. దీని అంతు కనుక్కునే రాజకుమార్తెల్లో వారు కోరుకొన్న వారికి ఆమెనూ, తన రాజ్యాన్నీ వశంచేస్తాడు రాజు. లేకపోతే బుర్ర ఎగిరిపోతుంది. అంతే!

దీని ఫలితంగా ఎందరో రాజకుమారులు తమ తలలు అర్పించారు. రాజు యిచ్చిన మూడురోజులగడువులోనూ, రాజకుమార్తెలు నిద్రపోయే గదిని పరీక్షించి ఎక్కడా ఏ ఇతర మార్గమూ కానక, రాజకుమార్తెల మాయల్లోపడి ప్రాణాలు పోగొట్టుకున్న అమాయకుల సంఖ్యకు లెక్కే లేదు. క్రమంగా ఈ కఠినమైన పరీక్షకు వచ్చేవారిసంఖ్య సన్నగిలిపోయింది.

ఆ రాజ్యంలోనే ఒక సిపాయి వుండేవాడు. వాడికి ఇల్లు లేదు, భార్య లేదు, పిల్లలు లేరు, ఎవ్వరూ లేరు. యుద్ధం ఉన్నంతకాలం, సేనలో చేరి ప్రాణాలకు తెగించి పోరాడటం. యుద్ధం ముగిసినతర్వాత, తినటానికైనా సరిగ్గా తిండి లేక మాడి పోయేవాడు. ఇప్పటివలే యుద్ధం ఉన్నప్పుడూ, లేనప్పుడూ కూడా భత్యాలిచ్చి సిపాయిల్ని పోషించే ఆచారం ఆ రోజుల్లో లేదు. యుద్ధం ఆరంభం కాగానే ఏమాత్రం జవసత్త్వాలు కలవాడైనాసరే యుద్ధంలో చేరి తీరవల్సిందే. అలా కాకుండా, దొంగ ఎత్తులు ఎత్తి తప్పించుకోజూచేవారిని రాజభటులు యమయాతనలు పెట్టేవారు.

ఆ సిపాయి ఎన్నోయుద్ధాలు చూచాడు. వాడి అదృష్టం బాగుండి ఇంతకాలంవరకూ అన్ని గండాలూ దాటి బ్రతుకగలిగాడు. ఈ దిన దిన గండం బ్రతుకు ఆసిపాయికి చాలా వెగటనిపించింది. ఈ బ్రతుకు బ్రతికే కంటె చావటం మేలు అనుకున్నాడు. కాని చూస్తూ, చూస్తూ తన ప్రాణాలు తన చేతుల్తో తీసుకోలేడు. అందుచేత రాజుగారిదగ్గరికి వెళ్ళి రాజకుమార్తెల రహస్యం కనుక్కుంటా నని చెప్తే మూడు రోజుల్లో తాను బాధపడకుండానే కాగలకార్యం తలారివాళ్ళే చిటికెలో చేసేస్తారు. ఇంతకంటె మంచి ఉపాయం వేరే లేదుగదా! ఇలాంటి ఆలోచనలతో ఒక అడవి మార్గాన్ని నడచి వెళ్ళిపోతూన్నాడు సిపాయి. "ఎవరు బాబూ నువ్వు" అన్నమాటతో వెనక్కు తిరిగి చూచాడు. ముసలి మంత్రకత్తె ఒక చేతితో కర్ర పట్టుకొని రెండో చేతితో వంగిపోయిన నడుము సర్దుకుంటూ సిపాయివైపు ఎగాదిగా చూస్తూంది. "నేను ఒక నిర్భాగ్యుణ్ణి. చచ్చే చోటికిపోతున్నా" అన్నాడు విసుగ్గా. పకపకా నవ్వింది ముసిలి మంత్రగత్తె. నీకు బ్రతకటం చాతకాదేం" వెటకారంగా మళ్ళీ నవ్వింది. "బ్రతుకటానికి

"తపతి"

పొద్దుటినుంచి దెబ్బలు తిని తిని వున్నాడేమో, అతనికి రొట్టెముక్క ఏమీ వూరట ఇవ్వలేక పోయింది. టామ్‌తల్లి తనను రక్షించటానికి దెబ్బలుతినటం, తనను ఓదార్చటానికి ప్రయత్నించటం చూసి అతనెంతో ఇదయ్యాడు. తన సహజ ధోరణిలో, అంటే రాజులకు తగినమాటల్లో ఆమెకు తన కృతజ్ఞత తెలిపాడు. ఇక పడుకోమని, తన బాధల్ని గూర్చి విచారించ వద్దని కోరాడు. ఆమె తనపై చూపిన ప్రేమకు తగిన ప్రతిఫలం తన తండ్రియైన మహారాజు ఇవ్వక పోడనికూడా అన్నాడు.

తన "కుమారుడు" మళ్ళీ ఇలా "పిచ్చ" ధోరణిలోకి దిగే టప్పటికి ఆమె తిరిగి నిరాశతో నిట్టూర్చటం, లోపల్లోపలే కుమిలిపోవటం ప్రారంభించింది. అతన్ని మళ్లీ మళ్లీ తన గుండెకు అదుముకున్నది. చివరికి అతనికి కునుకు పట్టిందని తోచగానే మళ్ళీ పాకుతూపోయి తన పక్కలో పడుకుంది.

(ఇంకా వుంది)

అవకాశం ఉంటేగా! దినదిన గండం ప్రతుకు ఎన్నాళ్ళు చెప్పు అవ్వా" జాలిగా మంత్రకత్తె మొహంలోనికి చూచాడు. "నాకు తెల్సు. అంతా తెల్సు. నీవు ఇప్పు డెక్కడికి వెళ్లేదీ కూడా నాకు తెల్సు. అయినా నీకు నేనిప్పుడు ఒక్క సహాయం చేస్తాను. నీవు రాజయ్యేలా చేస్తాను కాని నాకు ఒక్కమాట ఇయ్యాలి. ఈ రాజు కాలంలో ఎంత మంది ఎలా బాధపడుతున్నారో నీవు కళ్ళారా చూస్తూనే వున్నావు. రాజయినతర్వాత నీవుకూడా ఇల్లాగే చేస్తావా" అంది.

"ఛా! ఎందుకలా చేస్తాను. నేనే గాని నీధర్మాన రాజునయినట్లయితే నిన్నే మంత్రిగా చేసేస్తా" అని సిపాయి ఉత్సాహంగా అంటూంటే మంత్రగత్తె పకపకా నవ్వుతూ "చచ్చే సమయంలో నా కంత గొప్ప పదవి అక్కర్లేదు. అంతమాట అన్నావు. అదే చాలు. ఇదిగో ఉంగరం. ఇది ధరిస్తే నీ వెవ్వరి కంటా బడవు. దీని సహాయాన్ని సులభంగా రాజకుమార్తెల మర్మాలన్నీ కనుక్కోవచ్చు. నాకు ఇచ్చినమాట మర్చిపోకూడదుసుమా అంటూ ఉంగరం సిపాయిచేతిలో ఉంచింది. సిపాయి అవ్వకు నమస్కరించి వెళ్ళబోయాడు.

"అయితే, ఇంకొక్కమాట" అనగానే సిపాయి వెనక్కు తిరిగాడు.

"రాజకుమార్తెలిచ్చే ఏపానీయం గానీ నీవు ముట్టగూడదు. అది తప్పావంటే నీవు చేసిన ప్రయత్నమంతా వృథా" అని హెచ్చరించింది మంత్రగత్తె. సరేనంటూ సిపాయి తిన్నగా కోటకు వెళ్ళాడు.

"రాజకుమార్తెల రహస్యం నేను కనుక్కోగలను" అంటూంటే రాజుగారూ, ఆయన అనుచరులూ పగలబడినవ్వారు. ఆసిపాయి వేషంచూచేసరికి ఎవ్వరికీ నమ్మకం కలుగలేదు. సరేఅన్నమాట ప్రకారం సిపాయిని రాజకుమార్తెలు విశ్రమించే గదిలో పెట్టి, పారిపోకుండా రాజభటుల్ని ఆ భవనంచుట్టూ కాపుంచారు. సిపాయి ధరించటానికి మంచి రాజదుస్తులిచ్చారు. అవన్నీ ధరించి అచ్చంగా రాజకుమారుడిలా తయారయ్యాడు రాత్రిపడగానే రాజకుమార్తెలు గదిలో ప్రవేశించారు. వారు చెప్పే తియ్యటికబుర్లకీ, వారిఅసామాన్యమైన సౌందర్యానికీ సిపాయి ఉబ్బి తబ్బిబ్బయ్యాడు. ఇంతలో పెద్దరాజకుమార్తె ఒకబంగారు పాత్రతో సారాయి అందిచ్చింది. ఉత్సాహంతో త్రాగేశాడు. అంతే! కాస్సేపటికి ఆసిపాయి గాఢనిద్రలో మునిగిపోయాడు. మర్నాడు మెలుకువచ్చి చూచేసరికి మామూలుగానే జోళ్ల జతలన్నీ చిల్లులుపడివున్నాయి. "అరెరే! వీళ్ళమాయల్లో పడి ఒక రోజు వృథా చేశానే" అని విచారించాడు సిపాయి. ఇక వీళ్ళ మాటల్లో పడి మోసపోకూడ దనుకున్నాడు.

మర్నాడుకూడా రాకుమార్తెలు సిపాయిచుట్టూ మూగి ఎన్నో వినోదాలు చేసి, చివరికిసారాయినిచ్చారు. సిపాయి ఉపాయంగా ఆ సారాయిని పారబోశాడు. ఇది వాళ్ళు గమనించలేదు. కాస్సేపటిలో గాఢనిద్రలో ఉన్నవాడిలా పెద్దగా గురక తీయసాగాడు. రాకుమార్తెలందరూ సిపాయిని చూచి నవ్వుతూ "చచ్చేరోజు సమీపించేకొద్దీ ఈ మొద్దుకి నిద్ర ఎక్కువౌతూందే" అంటూ బీరువాలన్నీ తెరిచి అందమైన దుస్తులూ, నగలూ అలంకరించుకొన్నారు. సిపాయి ఇదంతా గమనిస్తూనే వున్నాడు. అలంకరించుకొని, అపరరంభల్లా తయారైన రాకుమార్తెల్ని చూచి కొద్దిగా వళ్ళు మరిచాడు. కానిత్వరలోనే స్థిమితపడి తనసంగతి బయటపడిపోకుండా ఎప్పట్లా పెద్ద గురకుతీస్తూ నిద్రపోయినట్లు నటించసాగాడు.

రాకుమార్తెలు తొందరగా తమ అలంకరణ ముగించుకొని నాట్యానికి తొందరపడుతూన్నారు.

"ఎన్నాళ్ళు యీదొంగనాటకం. ఎప్పుడో మనం బయటపడిపోతాం. ఏదో ఒక అపాయం మనకు తప్పకుండా వస్తుంది. నాకు చాల భయమేస్తోంది" అంది ఆఖరు రాకుమార్తె.

"ఓసి వెర్రిదానా; నీ కెప్పుడూ భయమే! ఇంత పిరికిదాన్ని మే మెక్కడ చూడలేదు. ఎంతోమంది రాకుమారులు మనసంగతి తెల్సుకోలేక చచ్చారు. అలాంటప్పుడు ఈ సిపాయివెధవా మనల్ని కనుక్కోగలిగేది" అంటూ ధైర్యంచెప్పి అందరూ సిపాయివద్దకువచ్చిచూచారు. కాలూ, చేయీ కదలకుండా, అచ్చంగా, గాఢ నిద్రలో ఉన్నవాడిలా పడివున్నాడు-"ఇదంతా నేనిచ్చిన సారాయి మహాత్యం. రేపు ఉదయంవరకూ వీడికి తెలివి రాదులెండి" అంది పెద్దరాకుమార్తె. అందులో ఒకామె తాను పరుండేమంచంవద్దకువెళ్లి ఏదో మీటనొక్కింది. మంచం క్రిందకు దించుకుపోయింది!

ఒక సారంగమూ, దాని గుండా మెట్లూ ఏర్పడ్డాయి. అందులో ఒక్కొక్కరూ దూకి వెళ్ళిపోయారు. సిపాయి ఒక్క ఘడియకూడా ఆలస్యం చేయకుండా ఉంగరంధరించి వాళ్లను వెంబడించాడు. అంతా చీకటిగా వుంది. అలవాటుకాబట్టి రాకుమార్తెలు నిర్భయంగా నడుస్తున్నారు. అలవాటులేనిసిపాయిచేయి చీకట్లో ఆఖరు రాకుమార్తెదుస్తులకు తగిలింది. ఆమె ఖంగారు పడుతూ "నేను చెప్పలేదూ! మన రహస్యం వెల్లడి అయిపోయేలా వుంది. ఎవరో నాదుస్తులు లాగుతున్నారు" అంది. "నీ మొహం! ఇక్కడికి రావటానికి ఎన్ని గుండెలుండాలి. ఏదో మేకు తగిలివుంటుంది! అంతే" అన్నారు మిగత రాకుమార్తెలు.

కొంతసేపటికి ఒక అందమైన తోట ప్రవేశించారు. ఆ తోటలో చెట్లన్నీ వెండివి. తళతళా మెరుస్తూ, కళ్లుజిగేలుమనిపిస్తున్నాయ్! సిపాయి ఆనందంలో మునిగిపోయాడు. అటువంటి తోట తన జన్మలో చూచి వుండలేదు. ఒక చెట్టుకొమ్మ పుటుక్కున విరిచాడు. ఆ ధ్వనికి చిన్న రాకుమార్తె అదిరిపోయింది. "విన్నారా! ఆ ధ్వని. ఈ తోటలో ఎప్పుడైనా అల్లాంటి ధ్వని వినిపించిందా. ఏదో అపాయం తప్పకుండా వచ్చితీరుతుంది." అంది భయపడుతూ. "నీ కన్నీ సందేహాలే! నీ వూరుకో" అని అదిలించారు అక్కలు. సిపాయి ఆ చెట్టుకొమ్మ జేబులో జాగ్రత్త పరిచాడు. కొంత దూరం పోయేసరికి చిన్నసరస్సు కన్పించింది. పన్రెండు చిన్నపడవలున్నాయి. ఒక్కొక్కరూ తమతమ చిన్నపడవల్ని ఎక్కి సరస్సులోనికి త్రోసుకుపోయారు. సిపాయి, చిన్న రాకుమార్తె పడవలోనికి చేరుకున్నాడు. ఉంగరం ధరించివుండటం మూలాన్ని అతడు ఆమెకుగాని, మిగతావారికిగాని కన్పించటం లేదు. కాని పడవ భారంగా పోతూంది.

"చాలా విచిత్రంగావుంది. పడవ మునుపటివలె వేగంగా పోవటం లేదు. మీతో సమానంగా రాలేక పోతున్నా"నంది చిన్న రాకుమార్తె.

"నీవు ఎక్కువ అలసిపోయినట్లున్నావు. అదీగాక నీకు తెడ్డువేయటం సరిగ్గా రాదు" అని ఊరుకోబెట్టారు అక్కయ్యలు.

సరస్సు ఆవలిగట్టున బంగారంలా మెరిసిపోతూ ఒక గొప్పకోట కన్పించింది. ఒక్కొక్క రాకుమార్తె పడవదిగి సంతోషంతో కోటలోనికి ప్రవేశించారు. సిపాయికూడా వారి ననుసరించాడు. ఆ పెద్ద భవనంలో మృదుమధురమైన గానం వినవచ్చింది. అందులో పదకొండుమంది అందమైన రాకుమారులు, ఈ రాకుమార్తెలకోసం వేచి ఉన్నారు. వీరు రాగానే వారంతా ఉత్సాహంతో ఆహ్వానించారు. రాకుమార్తెలందరూ సంతోషంతో అద్భుతంగా నాట్యంచేశారు. తెల్లవారి 4 గంటలవరకూ అలానాట్యంలోనే మునిగిపోయారు. వారి జోళ్లన్నీ నాట్యంలో నలిగిపోయి, చిరుగులు పడిపోయాయి. ఇక ఆనాటికి నాట్యం చాలించి తమ గదికి బయలుదేరారు. ఎప్పటిలా సరస్సుదాటి, రజతవృక్షాలని దాటి తమ గదికి బయల్దేరారు. సిపాయి అందరికంటె ముందుగాపోయి ఎప్పటిలాగు గురుకుతీస్తూ పడుకున్నాడు. రాకుమార్తెలందరూ గది ప్రవేశించి సిపాయి ఎప్పటివలెనే నిద్రపోతూ వుండటంచూచి చాలా సంతోషించారు. తమ విలువైన దుస్తుల్ని తీసివేసి తాము కూడా నిద్రించారు. తెల్లవారింది. కాని సిపాయి ఏవిషయమూ చెప్పలేదు. మూడవరాత్రి కూడా ఎలాంటి వింతలు జరుగుతాయో చూడాలని ఉబలాటపడ్డాడు మూడవరాత్రికూడా ఎప్పటిలాగే జరిగింది. కాని ఈమారు ఆబంగారుకోటలోని రాజపుత్రులు వాడే బంగారుకలశాన్ని గుర్తుగా తెచ్చుకున్నాడు.

మూడవరాత్రికూడా ఆ సిపాయి ఎప్పట్లా గుర్రుపెట్టి నిద్ర పోతుంటే రాకుమార్తెలు వాడి తెలివితక్కువతనానికి నవ్వుకుంటూ "అమ్మయ్య రేపీపాటికి ఇంకో మనిషి బుర్రకోట ద్వారానికి కట్టబడివుంటుంది" అనుకుంటూ నిద్రపోయారు.

తెల్లవారింది. రాజుగారు, ఇద్దరో తలారుల్తో వారి గది ప్రవేశించారు. గురకపెట్టి నిద్రబోయే సిపాయిని చెవిపట్టుకొని లేవనెత్తారు. రాజకుమార్తెలు పకపకా నవ్వుతూ "ఈ అవతారం మూడురోజులూ ఒకటే నిద్ర నాన్నా! వాడు మా రహస్యం ఎంతవరకూ తెలుసుకున్నాడో వాడి మొహమే చెప్తూంది. ఇంకా వాడిని అడగటం ఎందుకూ? తీసు

(43-వ పేజీ చూడండి)



కాము అంటే ఇంకెవరో అనుకునేరు. ఇంకెవరు? నా క్లాసు మేటు! క్లాసులోకల్లా పెద్దగొంతు, పెద్ద వయస్సు, పెద్ద రూపం, పెద్ద అఘాయిత్యాం, అన్నిట్లో పెద్దే! మరి చదువులో మటుకు చాలా చిన్నే!...అహా...చిన్నె మిటి, సున్నే! తీర్చిదిద్దిన బండిసున్నే! ఈ చెవులో దూరిన పాఠం ఆ చెవులో గుండా సునాయాసంగా జారిపోయి ఊరుకుంటుంది. మతిమరపు, అహం భావం అన్నీ కరుడుగట్టిన బుర్ర మంచి చిక్కే తీసుకొచ్చింది మన కామేశ్వరరావు పంతులకు!

క్లాసులో నాకు ఇంగ్లీషులో మొదటి మార్కు రావడం కాముకు సుతరామూ ఇష్టంలేదు. నాకన్న జానెడు పొడగరీ, గడసరీ అయిన తనకు చిన్నతనంకదూ! ఎలాగైనా హాఫ్ ఇయర్లీ పరీక్షలో తనే ప్రప్రథమంగా నెగ్గాలనే నిర్ణయాని కొచ్చాడు కాము. కనబడ్డ వాళ్లకల్లా ధీమాతో చెప్పేసున్నాడు ఢంకా బజాయించి తనకే విజయలక్ష్మి సాక్షాత్కారమని.

కొంతమంది పిచ్చివాడన్నారు. కొంతమంది హేళనచేశారు. మరి కొందరు నోళ్లు తెరుచుకొని పరీక్షల కొరకు కాచుకొని వున్నారు. నాకు మటుకు హృదయం బేజారై పోతూంది. స్వార్థపరత్వం, ఈర్ష్య అనేది లేనివాడెవరు చెప్పండి!

అనుకుంటూనే పరీక్షలు సమీపించాయి. నా 'రోల్' నెంబరు పక్కనేది 'కాము' నంబరుకూడా. అంచేత నా బల్ల వెనకాల్నే కూచున్నాడు కాము. నేను గమనించి చూచినప్పుడల్లా ఈ మోసగాడు నా ఆన్సర్లు కాపీకొట్టున్నాడు. నేనేం చెయ్యను చెప్పండి? ఎలాగో వోలాగు ఓర్చుకుని పరీక్ష పూర్తి చేసి బైటికొచ్చాను.

ఇంకేముంది? ఎక్కడబట్టినా కాము ప్రగల్భాలే! దంచిపారేశాననీ, ఫస్టుమార్కు తనకేననీ ఢంకా బజాయించి లేతసారకాయలు!

నాకు కోపమొచ్చింది కాని చేసేదేమీలేక ఊరకున్నాను.

కొన్నాళ్లు గడిచాయి. ఆ వేళ క్లాసులో అంతింతనరాని అలజడిగా వుంది. ఇంగ్లీషుమాష్టరు దిద్దిన పేపర్లు వాపసు చేస్తున్నారు.

(43-వ పేజీ చూడండి)



జీర్ణ శివలింగం

శ్రీ జయంతి వెంకటేశ్వర్లు

అనగా అనగా ఒక ఊళ్ళో ఒక బ్రాహ్మణుడుండేవాడు. అతడంతగా చదువుకున్నవాడు గాడు. అందుచేత పొట్టపోసుకోడానికి వీలైన పనేమీ చిక్కిందికాదు. ఏం చేద్దామా అని ఆలోచించాడు. యాయవారంచేసి జీవించటంకన్న మించిన ఉపాయం తోచలేదు. అందుచేత ఓ మంచిరోజు చూచి తిథివార నక్షత్రాలుచెప్పి సంపాదించిన బియ్యం పప్పు వగైరా సామాన్లుతో తన జీవితం వెళ్ళబుచ్చాలని అనుకున్నాడు. చంకనుజోలి, చేతితో పంచాంగము పుచ్చుకుని బయలుదేరాడు.

ఊరుబయట డొంకలచేత కప్పబడి మిగతా రాళ్ళతోపాటు ఇదోరాయిలాగ శివుడిలింగం పడిఉంది. ఈపేద బ్రాహ్మణుడు ప్రతిరోజూ ఊళ్ళోకి వెళ్ళేముందు ఈ డొంకల మధ్యనున్న శివలింగానికి తిథివార నక్షత్రాలు చెప్పి మరీ ఇతర చోట్లకు వెళ్ళేవాడు. ఇట్లా పదిసంవత్సరాలు గడిచి పోయింది.

ఒక రోజున పార్వతీ పరమేశ్వరులు విహారంచేస్తూ ఆ డొంకల మధ్యనున్న స్థలంలో ఇలా మాట్లాడుకుంటున్నారు. పార్వతి: "ఏమండీ! పాపం ఆ పేద బ్రాహ్మణుడు పదిసంవత్సరాలనుంచీ విడవకుండా మీకు తిథివార నక్షత్రాలు చెప్తున్నాడు కదా! మీరింతవరకు వాడి కేమైనా ఇచ్చారా?"

శివుడు:- లేదు.

పార్వతి:- జాలి లేదా.

శివుడు:- జాలి లేకేం! ఇద్దాము.

పార్వతి:- ఎప్పుడు?

ఆమె బాధపడలేక పరమేశ్వరుడు "వారం రోజులలో" అన్నాడు. పార్వతి "ఎంత" అంది మళ్ళీని. "రెండు వేలు" అన్నాడు శివుడు. పార్వతి సంతోషించింది ఆ మాటవిని.

పలుదోము పుడకకోసం వచ్చి ఊరుబయట డొంకల సమీపంలో ఉన్న కోమటి లక్ష్మయ్య చెవిని బడింది ఈ శివుడన్నమాట. చంకలు కొట్టుకున్నాడు. వెంటనే ఇంటికి పోయాడు. వెయ్యి రూపాయిలు రొఖం గలసంచీ చేత్తోపుచ్చుకుని యాయవారపు బ్రాహ్మణుడింటికి వెళ్ళాడు. బ్రాహ్మణ్ణి పిలిచి ఇలా అన్నాడు లక్ష్మయ్య: "శాస్త్రులు గారూ! పాపం మీకు చాలా అవసరంగా ఉంటుంది. ఈ రూపాయిలు మీదగ్గర ఉంచుకోండి. వారం రోజులలో దీనికి రెట్టింపుసొమ్ము [illegible] వస్తే అది నాకివ్వండి. ఒ[illegible]

వారంరోజులకి రెట్టింపు సొమ్ము రాకపోతే నా కిందులో ఒక్క రూపాయికూడా తిరిగి ఇవ్వ నక్కర లేదు. ఇది మీకు సమ్మతమేనా?" అని అడిగాడు షావుకారు. అందుకు పేదబ్రాహ్మడు యోచించాడు. "నాకేమిటి? వారం రోజులలో రెట్టింపు సొమ్ము రావడ మేమిటి? నాకు సొమ్ము వచ్చే అదృష్టమే ఉంటే ఈ యాయువారపు జోలి ఎందుకు. నాకు ధనయోగం లేదు. అనుకోకుండా వచ్చిన సొమ్మును వృథాగా పోనివ్వకూడదు."

"సిరిరా మోకాలొడ్డు వారు కలరా" అన్నారు పెద్దలు, అని అలాగే ఇస్తాను. అని ఒప్పుకున్నాడు. లక్ష్మయ్యకు ఎక్కడలేని ఆనందం కలిగింది. ఊరికే కష్టం లేకుండా రెట్టింపుసొమ్ము వచ్చి పడుతోంది. వ్యాపారంలో ఎన్ని రోజులు కష్టపడితే రూపాయికి రూపాయి లాభంవస్తుంది. ఇంతమంచి అవకాశం జీవితంలో దొరకబోదు అని చకచక నడచి ఇంటికి వెళ్ళిపోయాడు.

లక్ష్మయ్య మళ్ళీ పార్వతీ పరమేశ్వరులు చెప్పుకునే మాటల్లో ఇంకా లాభంకలిగే అవకాశాన్ని కోరుతూ డొంకలను సమీపించాడు. వెనకటిలాగే పార్వతీ పరమేశ్వరులు మళ్ళీ మాట్లాడుకుంటున్నారు. "పాపం పేద బ్రాహ్మడి కిస్తానన్న సొమ్ము ఇంకా ఎప్పుడిస్తారండీ?" అని హెచ్చరించింది శివుణ్ణి. శివుడన్నాడు "నిన్ననే కదా వెయ్యిఇచ్చాను. ఇప్పట్లో అంత తొందర లేదులే. మళ్ళీ కొంత కాలము పోయాక చూద్దాము" అని తేల్చేశాడుమాట. శాస్త్రిల్లుకి కొంత జీవనోపాధి కలిగిందిగదా అని తృప్తిపడింది పార్వతి.

కోమటిశెట్టి కామాటలు వినే టప్పటికి గుండె ఆగిపోయినట్టయింది మాట లేదు. ఆశ దురాశఅయింది. కాని మళ్ళీ ఆలోచించాడు. "నేను సొమ్ముఇస్తే తను ఇచ్చానంటాడే మిటి? ఇది సర్వ అబద్ధం" అని కళ్ళెర్రజేసి ఆ కోపం వేడిమీద ఆ శివలింగాన్ని కాలికొద్దీ తన్నాడు. అంతవరకుకఠినశిలగాఉన్న ఆలింగం లక్ష్మయ్య తన్నేసరికి వెన్నలింగం అయికాలు దూసుకుపోయింది లోపలికి. మళ్ళీ కాలు వెనుకకు తీసుకుందామనేసరికి రాయి అయి ఊరుకుంది. ఎంత తంటాలు పడ్డా కాలు రాదు. తాను చేసింది తప్పు అని గ్రహించాడు. ఆపదలు వచ్చినప్పుడే అందుబాటులో ఉంటాడు దేముడు. పాపం శివుణ్ణి ప్రార్థించాడు శెట్టి కాలు ఇవ్వమని. దయాసముద్రుడు కనుక శివుడు వెంటనే వాడి కాలుఇచ్చి అపరాధ శిక్షక్రింద మరో వెయ్యి రూపాయిలు శాస్త్రిల్లుకిచ్చి రమ్మన్నాడు. సరేనని శెట్టి ఇంటికిపోయి ఇంకో వెయ్యిరూపాయిలు శాస్త్రిల్లుకిచ్చి నమస్కరించాడు. శివుడతని కిస్తానన్న రెండువేలు ఇవేకాబోలు. వృథాగా ఆశపడ్డాను అని పశ్చాత్తాపపడ్డాడు శెట్టి. తను ఇస్తానని వాగ్దానంచేసినమాట నిలబెట్టుకున్నానని పార్వతితో చెప్పాడు శివుడు. ఏవృత్తి చేసినా భగవంతుణ్ణి తలుచుకున్న వారికి కొబ్బరికాయలో నీళ్ళలాగ ధనంవచ్చి పడుతుంది. కోమటి ఎంతో పెట్టుబడి పెట్టి చేసిన వ్యాపారంకన్న శాస్త్రిల్లుకి ఏపెట్టుబడీ లేని వ్యాపారానికే ఎక్కువ లాభంవచ్చింది. చూశారా బాలలూ! దేముడు ఎంత మంచివాడో! ★

ఇద్దరు స్నేహితులు హోటల్లో కూర్చుని కాఫీ తాగుతున్నారు. వారిలో ఒకడు పక్కనున్న పేపరు యాదాలాభంగా అందిపుచ్చుకుని శీర్షికలు చదువుతూ "రాజారామమోహనరాయ్ వర్ధంతి" అని చదివి అదిరిపడ్డాడు.

"ఏరోయ్, రాజారామ మోహనరాయ్ పోయాట్ట."

"ఛా, ఇప్పుడు పోవటమేమి ట్రా, చాల రోజులైంది," అన్నాడు రెండోవాడు.

"అలాగా. ఈమధ్య పేపరు చదవటంలేదులే."

నాట్య రాణులు

(39-వ పేజీ తరువాయి)

కొనిపోయి బుర్ర తీసేయండి" అంటూంటే సిపాయికి ముక్కు చివరవరకూ కోపంవచ్చింది. "ఒహోహో! ఏం పతివ్రతలండీ! నాకన్నూ గప్పుదామనుకున్నారేం! ఆ బంగారు కోటలో ఆ రాజకుమారుల్తో రాత్రల్లా తెయితక్కలాడిన సంగతి ఎవరికి తెలీదు. మీ మంచంక్రింద వుండే సొరంగం, అది దాటివెళ్తే అంధకారమైన ప్రదేశం, తర్వాత రజత వృక్షాలుండే దేదీప్యమానమైన తోటా, ఆ సుందరమైన సరస్సూ ఆ సరస్సుకావలి గట్టునవుండే బంగారుకోట, ఆ కోటలోవుండే మీ ప్రియులూ, ఈ సంగతంతా నాకు తెలియదనుకున్నారా? అని ధీమాగా అడుగుతూండేసరికి అందరూ తెల్లబోయారు.

"నీవు చూచానని చెప్పటానికి నిదర్శనం?" అని రాజు అడిగాడు. "ఇదిగో రజతవృక్షం యొక్క కొమ్మ. ఇది విరుస్తూంటేనే ఆశబ్దానికి మీ ఆఖరు అమ్మాయి అనుమానపడింది. కాని మీ పెద్దమ్మలికి ఆమాత్రం తెలివిడుండి ఏడుస్తేనా? ఆ బంగారుకోటలోని సువర్ణకలశం యిదిగో. కావలిస్తే వీరి నడగండి. ఆ సరస్సులో మీ చిన్నమ్మాయితోనే ప్రయాణం చేశాను. పడవ చాలా భారంగా పోతూందంటే ఏదో సమాధానం చెప్పి ఊరుకోబెట్టారు. కావలిస్తే అడగండి"

ఈవిధంగా ఆ సిపాయి తమ గుట్టంతా వెళ్ళగ్రక్కేస్తూవుంటే రాకుమార్తెలందరూ తెల్లబోయారు. చిన్న రాకుమారి భయంతో వణికి పోయింది.

రాజు వారి ముఖకవళికల్ని పరిశీలించి అంతా నిజమేనని నిర్ణయించాడు. "వీరిలో నీకు కావల్సినవారిని ఎన్నుకోవచ్చు" అన్నాడు. "నాకు కావల్సింది గుణవంతురాలు మీ అమ్మాయిల్లో ఆఖరుది నాకు నచ్చింది. మిగతావారంతా కుత్సిత బుద్ధికలవారే! అంతా నకిలీసరకు. వారిని ఆ బంగారుకోటలోని రాకుమారులకే యివ్వండి, అన్నాడు."

రాజు అతని కోరిక ప్రకారమే చివరి రాకుమార్తెనిచ్చి వైభవంగా పెళ్లిచేసి తన సమస్త రాజ్యాన్నీ అతని అధీనం చేశాడు. ఆ సిపాయి ఏమాత్రం గర్వం లేకుండా మునలి మంత్రికత్తెకు తానిచ్చిన మాట ప్రకారం రాజ్యం సుభిక్షంచేశాడు.

★

కాపీకొట్టిన కాము

(40-వ పేజీ తరువాయి)

క్లాసంతా కామువైపే చూస్తున్నారు.

మబ్బులేని పిడుగు ధబ్బునపడింది. ఇంగ్లీషు మాష్టరుగారు కామును పిలిచాడు. చేతిలో బెత్తం దర్జాతో నిలబడింది. కాము మెల్లగా బిక్కుబిక్కుమంటూ వెళ్లాడు. పేము బెత్తం కసిన్నెళ్లు కార్చింది.

"శుంఠవెధవ! ఇంకెప్పుడూ ఇలాటిపనులు చేయకు! చేసేది తప్పయినా ఇతరులకు తెలియకుండా చేసే నేర్పేలేని మొద్దుబండవు. అసూయతో ఇలా చేయడం పనికిమాలిన తనం" అని లెక్చరిచ్చారు మాష్టారు.

అసలు సంగతి మీకీపాటికే తెలిసుంటుంది. అచ్చంగా నా ఆన్సరు పేపరు కాపీచేసిన 'కాము' ఆ తొందర్లో పేపరుమీద తనపేరుకు బదులు నాపేరు కాపీచేశాడు, పిచ్చి బుర్ర!

★

కళ్లకెదురుగా ఏవో మచ్చల్లాంటివి కనిపిస్తున్నాయని అంటున్న ఒకడికి డాక్టర్ని చూడమని సలహా ఇచ్చారు మిత్రులు. డాక్టరుసలహాప్రకారం అతడు కళ్లజోడు పెట్టుకున్నాడు. ఈ సారి ఎలా వుందని మిత్రులడగ్గా, "ఫస్టుగా వుంది. మచ్చలింకా బాగా కనిపిస్తున్నా"యని అతడు జవాబిచ్చాడు.

* * *

మేష్టారు బొద్దింకలమీద పాఠం చెబుతూ, "ఒక్క బొద్దింక ఏడాదికి 43,000 పిల్లలు పెట్టగలదు," అన్నారు.

కుర్రాడొకడు లేచి, ఆ బొద్దింకే పెళ్లిచేసుకుంటే ఇక చచ్చామన్న మాటే," అన్నాడు.

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

(6-వ పేజీ తరువాయి)

ఇలా అన్నాడు: "అరె నువ్వేనా? నిజంగా? రేపటివరకూ మళ్లీ కనపడ వనుకున్నానే?"

"నయం! ఇప్పుడేనా చెప్తున్నాను విను. ఇటాలియన్ యువతుల్ని గురించి నీకు చాలా చిత్రమైన అభిప్రాయా లున్నట్లున్నాయి. నీ ప్రణయ వ్యవహారాల్లో ఇప్పటికి నీ కైన అనుభవాన్ని బట్టి అట్టే ఆశలు పెట్టుకో వనుకున్నాను."

"నిజంగానే! ఈ ఆడవాళ్లని చూస్తే దయ్యాలకికూడా గాబరాపుడుతుంది. అరె! అలా చెయ్యి అందిస్తారు. మెత్తగా చెయ్యి నొక్కుతారు. ఇంటికికూడా తీసుకువెడతారు. ఫ్రెంచి యువతు లీ మాదిరిగా ప్రవర్తిస్తే రెండురోజుల్లో నలుగురి నోళ్లలోనూ పడిపోతారు."

"ఇటాలియన్ యువతులు అంతచనువుగా ఎదుకుంటారంటే, వారి సమాజజీవనంలో దాపరికం తక్కువ. ఆమాట అలా ఉంచి, కౌంటెస్ కలవరపడినట్టు నువ్వు గమనించే వుంటావు,"

"ఏం? ఎందుకు? గ్రీక్ యువతి ప్రక్కకూర్చున్న ఆపెద్ద మనిషిని చూసినందుకా? నాటకం అఖరైన దకువాత వరండాలో అతన్ని చూశాను. అసలు మీకు అతనుదయ్యమనీ, భూతమనీ ఎందుకుతోచిందో నాకు అర్థంకాలేదు. మీరు చెప్పే ఈ దయ్యం మంచి పుష్టికలపురుషుడే. చక్కని దుస్తులు ధరించాడు. పారిస్‌లో కుట్టించి ఉంటాడు. ముఖం పాలిపోయినమాట నిజమే కాని, అది ఉత్తమవంశీకుల లక్షణమని నీకు తెలియదూ?" ఫ్రాంజ్ చిరునవ్వునవ్వాడు. ఆల్బర్ట్ ముఖం కూడా కొద్దిగా పాలిపోయినట్లుంటుంది. అది గొప్పలక్షణమని అతను చెప్పుకోడం ఫ్రాంజ్ కి జ్ఞాపకమే. అత నిలా అన్నాడు:

"అదీ మంచిదే. నేను అలాగే అనుకున్నాను. కౌంటెస్ అనవసరంగా భయపడుతుందనే అనుకున్నాను. అతను మాట్లాడుతుండగా విన్నావా?"

"విన్నాను కాని అది రోమన్ మాండలికభాషలో మాట్లాడాడు. అక్కడక్కడ గ్రీక్ పదాలుకూడా దొర్లించాడు."

"ఓ! రోమన్ మాండలిక భాష మాట్లాడాడా?" అన్నాడు ఫ్రాంజ్ మెల్లిగా, గొణుగుతున్నట్లు. "అయితే అతనే, సందేహం లేదు."

"ఏమీ టన్నావు?"

"ఏంలేదు. అది సరేకాని నేను వచ్చేటప్పటికి దేన్ని గురించి ఆలోచిస్తున్నావు?"

"ఇంక దేన్ని గురించి? బగ్గీ దొరకలేదు."

"అవును. మనం చెయ్యవలసిన యత్నమంతా చేశాం."

"అవునా, ఇప్పుడీచిక్కులో నాకు ఒక అద్భుతమైన ఉపాయం తోచింది. మనం రెండెడ్లబండి ఎందుకు తెప్పించకూడదు? అదైతే తప్పకుండా దొరుకుతుందనుకుంటాను."

"దొరకవచ్చు."

"అయితే ఎడ్లు దొరుకుతాయా అని?"

"బండి దొరికితే అవీ దొరుకవచ్చు."

"ఇంకేంకావాలి. ఒక మామూలుబండి, రెండు ఎడ్లు [illegible]ఉంటే మనపని సానుకూలపడినట్లే. బండిని చక్కగా [illegible]చవచ్చు. మనం రైతులవేషాలు వేసుకున్నామంటే [illegible]గా ఉంటుంది.. కౌంటెస్ కూడా రైతుబిడ్డవేషం వేసుకునివస్తే అక్కడికది సరిపోతుంది."

"ఈమాటు మంచి ఉపాయమే నీకు తట్టిందని ఒప్పుకుంటాను."

"మంచిఉపాయం అంటావేమిటి? మన దేశభక్తికి అనువైన ఉపాయంకూడా మనం. ఉత్సవాలుమాని తెలుసుకున్నదే. హు. రోమన్లు మనల్ని వెలివేసినట్లు వాళ్ల ఉత్సవాల్లో మనకి పాలు లేకుండా చెయ్యాలనుకున్నారు. ఈ దరిద్రపు నగరంలో బండే లేదన్నారు. కాని మన సంగతి వాళ్లకేం తెలుసును? ఒకటి మనకి లేకుండాచేస్తే మనం మరొకటి కని పెట్టగలం."

"అయితే నీ ఉపాయాన్ని ఇంకెవ్వరికైనా చెప్పావా?

"హోటల్ యజమానికి మాత్రమే చెప్పాను. అదైతే సులువుగా ఏర్పాటు చెయ్యగలనన్నాడు. ఒక్కటిమాత్రం నాకు విచారంగా ఉంది. ఎద్దుల కొమ్ములికి బంగారుపూత పూయించమంటే వ్యవధి చాలదన్నాడు."

ఇంతలో తలుపు తెరుచుకుంది. హోటల్ యజమాని పస్త్రినీ తొంగిచూశాడు. ఆల్బర్ట్ వెంటనే అడిగాడు. "ఏమయింది? బండీ, ఎద్దులూ దొరికాయా?"

పస్త్రినీ దర్జాగా లోపలికి వచ్చి "అంతకంటె మేలైనదే తెచ్చానండి. సరిగ్గా ఈ అంతస్తులోనే కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో కూడా ఉంటున్నారన్న సంగతి తమకు తెలిసేఉంటుంది. మీరు చిక్కులోపడ్డారన్న సంగతి తెలిసి వారి బగ్గీలో మీ ఇద్దరికి చోటిస్తారనీ, రాస్పోలీవద్ద హోటల్లో కిటికీలవద్దకూడా చోటిస్తారనీ చెప్పారు.

అప్రతిభులై యువకులిద్దరూ ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

"అయితే బొత్తిగా పరిచయంలేని ఒక వ్యక్తి ఇవ్వచూపితే అంగీకరించవచ్చునంటారా? మీ ఉద్దేశమేమిటి? ఈ కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో ఎలాంటి మనిషో మీకు తెలుసునా?" అని అడిగాడు ఫ్రాంజ్.

హోటల్ యజమాని చెప్పాడు: "ఆయన మాల్టాకి చెందినవాడో, సిసిలీకి చెందినవాడో తెలియదుకాని, గొప్పవాడండి. ఆయనకి అపారమైన భాగ్యం ఉంది. అద్భుతమైన వ్యక్తి."

ఆల్బర్ట్ వంక తిరిగి ఫ్రాంజ్ మెల్లిగా ఇలా అన్నాడు: "నిజంగా ఆ వ్యక్తి ఇతని పొగడ్తలకి తగినవాడైతే ఈ విధంగా అమర్యాదగా ఇతనిద్వారా మనల్ని ఆహ్వానిస్తాడని నే ననుకోను. మనకి ఉత్తరమైనా వ్రాయాలి. లేదా మరొకరు ఎవరివల్లనైనా కబురు......"

ఇంతలో ఎవరో తలుపుతట్టారు. లోపలికి రమ్మని ఫ్రాంజ్ చెప్పాడు. మహారాజు పరిచారకునివలె అలంకరించుకున్న ఒకడు లోనికి వచ్చాడు. రెండు కార్డులు పస్త్రినీకి ఇచ్చి, "వీనిని వైకౌంట్ ఆల్బర్టు మార్సెర్ఫ్ కీ, బారన్ ఫ్రాంజ్ డి ఎపినేకీ ఇవ్వవలసిందని కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో పంపారు. వీరిద్దరినీ ఎప్పుడు దర్శించడానికి వీలవుతుందో కూడా కనుక్కోమని చెప్పారు" అన్నాడు.

ఫ్రాంజ్ సమాధాన మిచ్చాడు: "మా అంతట మేమే వచ్చి ఆయన్ని దర్శిస్తామని చెప్పు" పరిచారకుడు వెళ్లిపోయాడు.

"అదీ మర్యాదఅంటే అలా ఉండాలి" అన్నాడు ఆల్బర్ట్. "పస్త్రినీ,. మీరు చెప్పింది అక్షరాలా నిజం. ఈ కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో ఉన్నత వంశస్థుడే. ప్రపంచజ్ఞానం కలవాడే."

"అయితే వారి ఆహ్వానాన్ని మీరు అంగీకరిస్తున్నారా?" అన్నాడు పస్త్రినీ.

"ఆ. తప్పకుండా" అన్నాడు ఆల్బర్ట్. అయితేం, రెండెడ్ల బండీ, రైతువేషాలూ లేనందుకు విచారిస్తున్నాను. అది ఉంటే

...ంతేది. ఆ కిటికీలదగ్గర చోటిస్తానన్నాడు కాని లేక ...నిరాకరించేవాడినే. ఏమంటావు ఫ్రాంజ్ ?"

...ను. కిటికీలమూలంగానే నేను ఒప్పుకున్నాను."

...ఏమిటంటే రాస్పోలీవద్ద కిటికీలమాట చెవిని పడగానే కలోసియమ్‌వద్ద రహస్యసంభాషణ ఫ్రాంజ్‌కి జ్ఞప్తికి ...ది. నాటకప్రదర్శనాలయంలో చూసినది ఈ వ్యక్తినే ...తే, అతనెవరో తెలుసుకోడానికి సులువవుతుంది. ఆ రాత్రి ...జ్‌కి స్వప్నాలువచ్చి నిద్ర కలతయింది. ఆ స్వప్నాలలో ... క్రిస్టో ద్వీపంలో ఆ ఘట్టం, కలోసియమ్‌వద్ద ఆ ఘట్టం మాటికీ కనపడుతూనే ఉన్నాయి. కలలనుంచి మెలకువ వప్పుడెల్ల మరునాడేమి జరుగుతుందనే ఆలోచనలు ముసిరి ...ు. ఉదయం ఎనిమిదిగంటలకు లేచి ఫ్రాంజ్ అలంకరించు ...డు. ఆల్బర్ట్ ఇంకా నిద్రనుంచి మేలుకోలేదు. ఫ్రాంజ్ ...టల్ యజమానికి కబురు పంపాడు.

"ఇవాళ ఎవరినో ఉరితీస్తారు కదూ ?" అని అడిగాడు.

"అవునండి. కాని అది చూడ్డానికి కిటికీ కావాలంటే ...డు లేదండి. అన్నీ అద్దెకిచ్చేశాం."

"అబ్బే అందుకు కాదు. నాకు చూడాలని కోరికుంటే ఎవ ఒకరిని అడుగగలను. ఇప్పటికి చూడాలనుకోడంలేదు. చూడ ...కు నేపథ్యంలో ముందుగా సమాచారం తెలుసుకోడానికి ...ప్పి అడుగుతున్నాను. అంతే, ఎంతమందికి మరణశిక్ష ...రో వాళ్ల పేర్లేమిటో, ఎటువంటి శిక్షలు విధించారో ...డి."

"ఇప్పుడే సమాచారపత్రంకూడా నాకు అందిందండి."

"అంటే?"

"అంటే ఉరితీసే ముందురోజు సాయంకాలమే వాళ్ల పేర్లు, చేసిన నేరాలు, ఎలా ఉరితీస్తారు మొదలైన సమాచారమంతా ...న కాగితాలను బల్లచెక్కలపై అంటించి, వాటిని ప్రతి వీథి ...ప్రులోనూ వేలాడతీస్తారు. మతంపట్ల విశ్వాసం కలవారం శిక్షితుల పాపవిమోచంకోసం భగవంతుని ప్రార్థించగలరనే ...ంతో ఈవిధంగా మరణశిక్షలనుగురించి ప్రచారంచేస్తారు."

ఫ్రాంజ్ నమ్మలేని ధోరణిలో "అంటే మీరుకూడా శిక్షి...సం భగవంతుని ప్రార్థించాలనే ఉద్దేశంతో ఆ సమాచార ...మీకు పంపారా?" అన్నాడు.

అబ్బే! అది కాదండి. ఎవరి విషయాల్నిగురించి కాని ...ంచే తీరిక నాకు లేదండి. నా వ్యవహారాలలోనే నాకు ...రి తిరగదండి. ఆ కాగితాన్ని అంటించేవాడు నా హోటల్లో ...కులకోసం సమాచారపత్రాన్ని తెచ్చివ్వాలని ఏర్పాటు చేశా...

...ఒక్కసారి చూడనిస్తారా?"

"అదేమంత కష్టం కాదులెండి. అదుగో అక్కడే ఒక ...తం అంటించారు చూడండి. ఆ బల్లచెక్క తెస్తానుండం"

...పరిచారకుడు కాగితం అంటించిన బల్లచెక్కని వరండాలో...చ్చి ఇచ్చాడు. ఫ్రాంజ్ అది అందుకుని ఇలా పైకి చదివాడు:

'ఇందుమూలంగా అందరికీ తెలియపరిచేదేమంటే, ఉత్స...మొదటి రోజున, అనగా ఫిబ్రవరి 23, బుధవారంనాడు ...వీథి మొగలో, ఆంద్రీ రండోలా, పెపినో అనే ఇద్దరిని న్యాయాధికారుల ఆజ్ఞ ననుసరించి ఉరితీస్తారు. వీరిలో ...వ్యక్తి తనను పెంచి పెద్దచేసిన ఫాదరీని హత్య చేశాడు. ...వ్యక్తి గజదొంగ దుండగుడు అయిన లూగీ వాంపాకు సహా...డు. మొదటి నేరస్థుని నెత్తురోడ్చి మరణశిక్షను అమలు జరుపుతారు. రెండో నేరస్థుని తల తెగవేస్తారు. నిర్భాగ్యులైన ఈ ఇద్దరు మనుష్యులకూ పశ్చాత్తాపం కలిగించవలసిందని ప్రజలందరూ భగవంతుని ప్రార్థించవలసిందని ఇందుమూలంగా విజ్ఞప్తి చెయ్యబడింది."

ఫ్రాంజ్ కలోసియమ్‌వద్ద సరిగ్గా ఈ సమాచారమే విన్నాడు. తేడా రవంతైనా లేదు శిక్షితుల పేర్లు, శిక్షావిధానం, అంతా అదే. కలోసియమ్‌వద్ద కనపడిన ఆ రెండో వ్యక్తి తప్పకుండా లూగీ వాంపా అయ్యే ఉండాలి. సందేహం లేదు. ముఖం కప్పుకున్న ఆ మొదటి వ్యక్తి సింద్‌బాద్, అంటే సింద్‌బాద్ వెళియా రేవులోనూ, ట్యునిస్‌లోనూ దొంగలపట్ల చూపిన ఔదార్యం రోమ్ నగరంలో కూడా చూపుతున్నాడన్నమాట.

పొద్దెక్కుతోంది. ఇంక ఆల్బర్ట్‌ని లేపాలని ఫ్రాంజ్ అనుకున్నాడు. అనుకున్నంతలోనే ఆల్బర్టు సిద్ధంగా వచ్చాడు. ఉత్సవాలనుగురించి అతని ఉత్సాహానికి మేర లేకుండా ఉంది.

ఫ్రాంజ్ హోటల్ యజమానితో ఇలా అన్నాడు: "మేమిద్దరం సిద్ధంగా ఉన్నాం కాబట్టి మేమింక కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టోని చూడవచ్చుకదూ ?"

"తప్పకుండా. ఆయనెప్పుడూ చీకటితోనే మేలుకుంటారు."

పరిచారకుడు యువకులిద్దరికీ దారిచూపుతూ ముందు నడిచాడు. కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో బస పక్కనే ఉంది. తట్టగానే తలుపు తెరుచుకుంది. "లోపలికి దయచేయండి" అన్నాడొక పరిచారకుడు.

ముగ్గురూ రెండుగదులు గడిచి వెళ్లారు. రెండుగదులూ విలువైన సామగ్రితో అలంకరించబడి ఉన్నాయి. మూడోగదిలో టర్కిష్ దివానీలు పరిచిఉన్నాయి. మెత్తని సోఫాలలో ముగ్గురూ కూర్చున్నారు. గోడలపైన అమూల్యమైన వర్ణచిత్రటాలు వేలాడుతున్నాయి. ద్వారాలన్నిటిలోనూ పట్టుతెరలు వేలాడుతున్నాయి. పరిచారకుడు సోఫాలు చూపి, "తమరిక్కడ విశ్రమించినట్లయితే, తమరాకనుగురించి మా యజమానికి విన్నవిస్తాను." అన్నాడు. అంటూ ఒక తెర ఒత్తిగించి లోపలికి వెళ్లిపోయాడు. తెరవెనక తలుపు తెరవగానే "ఘుజల్" సంగీతం యువకులచెవిని పడింది. వెంటనే తలుపు మూసుకున్నందువల్ల సంగీతం అంతర్ధానమైపోయింది. తలుపు తెరిచి మూసుకున్న వ్యవధిలో ఒక్క జడివానవలె సంగీతం కర్ణపాతమై ఇంతలోనే మాయమైపోయింది. చుటూ ఉన్న అలంకారాలను చూసి యువకులిద్దరూ ఆశ్చర్యంతో ఒకరి ముఖం వంక ఒకరు చూసుకున్నారు.

ఫ్రాంజ్ అన్నాడు: "ఇదంతా చూశావా? ఏమంటావ్ ?"

"మన పొరుగువ్యక్తి ఎవరో సామాన్యుడు కాదు. రహస్యంగా సంచారంచేస్తున్న మహారాజైనా అయుండాలి. లేదా, స్పానిష్ ద్రవ్యబలం కూలిపోయినప్పుడు అదృష్టం పట్టిఉండాలతనికి."

"ఇష్" అన్నాడు ఫ్రాంజ్. "ఎవరో ఏమిటో తెలుసుకుందాం ఉండు. అదుగో వస్తున్నాడు." ఫ్రాంజ్ మాటలింకా ముగియకమునుపే తలుపు తెరిచిన చప్పుడయింది. తెర ఒత్తిగిలింది. ఈ భాగ్యాలకెల్ల యజమానిఅయిన వ్యక్తి యువకులిద్దరి ముందుకి వచ్చి నిలిచాడు. ఆల్బర్టు తటాలున లేచి అతన్ని సమీపించాడు. ఫ్రాంజ్ పిడుగుదెబ్బతిన్నవానివలె కుర్చీకి అంటిపెటుకుని ఉండిపోయాడు. కలోసియమ్‌వద్ద ముఖాన ఆచ్ఛాదనంతో క... వ్యక్తి. అర్జెంటినో నాటకప్రదర్శనాలయంలో కనపడిన మాంట్ క్రిస్టో ద్వీపంలో తన కాతిథ్యమిచ్చిన వ్యక్తి ఇతనే!

అదీ - ఇదీ

(6-వ పేజీ తరువాయి)

కలుగుతాయన్న విషయం మనకు ఎంతో చిత్తసంక్షోభం కలిగిస్తుంది. ఇప్పటికీ రోడ్లు లేవు. కాంగ్రెసువారు వాగ్దానం చేసిన హైడ్రోఎలెక్ట్రిక్ స్కీముల ఆచోకీ ఇంకా లేదనీ, కర్షకుల జీవనప్రమాణం హెచ్చించడానికి నిర్దేశించబడిన సింద్రీ లోని బ్రహ్మాండమైన ఎరువుల ఫ్యాక్టరీని గురించి ఎడతెగని అపవాదులున్నాయనీ తెలిసి మనం మరింత చిత్త సంక్షోభం పొందుతాం. జరిగే ఆరోపణలు ఎంతవరకు నిజమో చెప్పలేనుగాని, ఇండియాలో ప్రస్తుతం అవినీతి అపారంగా పెరిగిపోయి ఉందని నా స్నేహితులైన భారతీయులూ, బ్రిటిషువారూ కూడా ఒప్పుకొంటున్నారు. ఈ కరవూ, దరిద్రమూ, ఇంత పెచ్చు పెరిగిన అవినీతీ కలిసి ఇండియాను హింసాయుత సిద్ధాంతాలకు గురి చెయ్యజాలి ఉన్నాయి.

— మే 19 న్యూస్టేట్స్మన్‌లో "క్రిటిక్"

పర్షియావిషమసమస్య

పర్షియాలో అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఉపయోగించేందుకు బ్రిటిష్ పారమూట్ దళ మొకటి రెడీ చేయబడుతున్నదని న్యూయార్కు పత్రికలు ప్రకటించాయి. ఈ సంగతి ఇలా బయట పడిపోవటంవల్ల, పర్షియన్ సమస్యను ఎదుర్కోవటానికి ప్రయత్నాలు చేస్తూన్న బ్రిటిష్ విదేశాంగమంత్రి పని ఏమీ సులభం కాలేదు. పర్షియన్ పెట్రోలుగనుల ప్రాంతంలోని బ్రిటిష్ పౌరులను అత్యవసర పరిస్థితి వచ్చే సందర్భంలో రక్షించటానికి ఏర్పాటు చేయక పోవటం క్షమించరాని నేరం అవుతుంది. అయితే పర్షియన్ సమస్యను మిలిటరీ బలంతో పరిష్కరించటానికి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించిందని అర్థం కాదు. మిలిటరీ పరిష్కారవిధానం పూర్తిగా నిరుపయోగం అని ప్రభుత్వం గ్రహించాలి.........ఇది 1951 వ సంవత్సరం. దక్షిణపర్షియాని బలాత్కారంగా ఆక్రమించుకుని, మనకి కావలసిన పెట్రోల్‌ను మిలిటరీ ప్రభుత్వంకింద ఉత్పత్తి చేయటం ఈ రోజుల్లో అసాధ్యం. ఇదివరకటి రోజుల్లోమాదిరిగా మిలిటరీబలం చూపించి టెహరాన్ ప్రభుత్వాన్ని బెదిరించటం కూడా సాధ్యం కాదు. ఒకవేళ మనం [illegible]టి "సామ్రాజ్యవాద" చర్యలు తీసు[illegible]యితే పర్షియన్లను మరింత కోపో[illegible]లను చెయ్యటం మాత్రమే జరుగుతుంది. ఈరోజున టెహరాన్‌లో బ్రిటిష్ ప్రాతికూల్యభావానికి ఉన్న బలం, తీవ్రత మరే భావానికీ లేదు. ఏ పర్షియన్ రాజకీయ నాయకుడైనాసరే-తక్షణ హత్యకు పాల్పడకూడదని కోరుకున్నట్లయితే - ఈ భావం ముందు దాసోహం అని తీరవలసిందే నేడు. మన మీనాడు ఎదుర్కోవలసింది మన బలానికి బెదిరిపోయి ఏ మాట చెబితే ఆ మాట వినే పర్షియన్ భూస్వాములను కాదు-జాతీయ విప్లవాన్ని. ఈ పరిస్థితిలో పర్షియన్ నాయకులు భయపడేది తమ ప్రజల కోపోద్రేకానికిగాని, బ్రిటిష్ బెదిరింపులకు కాదు. మిలిటరీని ప్రయోగిస్తామని మోరిజన్ ఎంత జడిపించినాసరే ప్రాణాలపై తీపి వున్న ఏ పర్షియన్ నాయకుడూ దానికి జంకడు. జంకకపోగా వారుకూడా మిలిటరీని మిలిటరీతో ఎదుర్కోవడానికి సిద్ధపడతారు; 1921 ఒడంబడికప్రకారం రష్యన్లను సహాయం కోరగలరు కూడాను.

(న్యూ స్టేట్స్మన్ సంపాదకీయం

— మే 19)

పెకింగ్ నుండి లేఖ:

పెకింగ్‌లోని జింగ్‌హ్వా వి[illegible]యం నుండి 7గురు చైనీయులు లం[illegible] 'న్యూస్టేట్స్మన్ ఎండ్ నేషన్' వామపక్ష వారపత్రిక)కు ఈ క్రిం[illegible] వ్రాశారు.

"ప్రొ॥ జి. డి. హెచ్. కోల్ [illegible] "సోషలిస్టు దృక్పథం" అనే వ్యాస[illegible] (ఈ వ్యాసం 28-2-51 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సంగ్రహాంగ[illegible]టితమైంది). హామిల్టన్ ఫిఫ్ వ్రాసిన మీరు ప్రకటించినందుకు మా అ[illegible]నాలు. తూర్పు ఆసియాలో శ్రేష్ఠమైన సాహస చర్యలకు ఐక్యరాజ్య[illegible] లోని తన ఉపగ్రహ రాజ్యాలనని అమెరికా సమీకరిస్తున్న ఈ క్లిష్టణంలో ప్రొ॥ కోల్, హామిల్టన్ రచనలను బట్టి బ్రిటిష్ విదేశాంగ[illegible] మీ దేశపు మేధావంతు[illegible] [illegible]ళి తులాతున్నదీ వ్యక్తమవుతున[illegible]
